


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

మంగళవారం | 23 జూలై 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 234
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - శిశిర ఋతువు, ఆషాఢమాసం బహుళ విదియ మ.12.51, ధనిష్ట రా.11.49, వర్జ్యం ఉ.6.22 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం మ.11.39 నుంచి 12.31 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



5 లో

● నేడు బడ్జెట్ నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తం ● 102 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్ ● 21 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ

## లోక్‌సభలో ఆర్థిక సర్వే



6 లో

● ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ● భారతదేశ ఆర్థిక వ్యవస్థపై వివరణాత్మక సమీక్ష ● ప్రధాన ఆర్థిక సలహాదారు మార్గదర్శకత్వం

## దేశం కోసమే పార్లమెంట్




6 లో

● రాజకీయాల కోసం కాదు : ప్రధాని మోడీ ● ప్రతిపక్షాలకు మోడీ చురకలు

పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిపక్షాలకు చురకలంటించారు. రాజకీయాలు ఆపి దేశం కోసం పని చేయాలని హితవు పలికారు. పార్లమెంటు రాజకీయాలు చేయడానికి వేదిక కాదని.. దేశం కోసం ఉందని మోడీ స్పష్టం చేశారు.

### నేడు పార్లమెంట్‌లో
# నిర్మలమ్మ పద్దు

● భవిష్యత్ ప్రాధాన్యాలతో పూర్తిస్థాయి పద్దు
● అభివృద్ధి, సంక్షేమాల మధ్య ప్రభుత్వం సమతూకం ● వికసిత్ భారత్ 2047 విజన్‌కు అనుగుణంగా మౌలికవసతుల అభివృద్ధి
● పీఎం కిసాన్ సమ్మాన్ నిధి సాయం పెంపుపై అన్నదాతల ఆశలు

*స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలని భారత్ ఆకాంక్షిస్తోంది. సాకారం చేసుకునేందుకు అవసరమైన కార్యాచరణ, ప్రణాళికను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న 2024-25 పూర్తిస్థాయి బడ్జెట్‌లో ఆవిష్కరించే అవకాశాలు కనిపిస్తున్నాయి.*





6 లో

### వరంగల్ సభకు
# ఆహ్వానం



6 లో

● ఢిల్లీలోనే సీఎం రేవంత్ రెడ్డి ● సోనియా, రాహుల్, ప్రియాంకలతో రేవంత్, భట్టి వేర్వేరుగా భేటీ ● జలశక్తి మంత్రితో సమావేశం.. పెండింగ్ ప్రాజెక్టులపై చర్చ

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### బిహార్‌కు ప్రత్యేక హోదా
# లేనట్లేనా

● ప్రత్యేక హోదాపై లోక్ సభలో ప్రశ్నించిన జేడీయూ ఎంపీ ● బీహార్ సహా వెనుకబడిన రాష్ట్రాలకు హోదా ఇస్తారా? అని ప్రశ్న ● ఎన్డీసీ నిబంధనల ప్రకారం సాధ్యం కాదన్న కేంద్రం



6 లో

*బిహార్‌కు ప్రత్యేక హోదా ఇచ్చే ప్రతిపాదన ఏదీ లేదని తాజాగా కేంద్రం వెల్లడించింది. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమిలో భాగమైన జనతాదళ్-యునైటెడ్ (జేడీయూ).. బిహార్‌కు ప్రత్యేక హోదా లేదా ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేసింది.*

### పెద్దవాగు నిర్వాసితులందరినీ
# ఆదుకుంటాం

● ఇళ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ గృహాలు కట్టిస్తాం ● ఇసుక మేట వేసిన 400 ఎకరాల రైతులకు పరిహారమిస్తాం ● నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులకు నోటీసులిచ్చాం ● ప్రాజెక్ట్ మరమ్మతులకు తక్షణ సాయం రూ.8కోట్ల కేటాయింపు ● రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



7 లో

### గోదావరి ఉగ్రరూపం
# కృష్ణమ్మ పరుగులు



7 లో

● ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి లక్ష క్యూసెక్కులకు పైగా రాక ● జూరాల 27 గేట్ల ఎత్తివేత.. శ్రీశైలానికి లక్ష క్యూసెక్కులు! ● భద్రాచలంలో 45 అడుగులకు చేరిన నీటిమట్టం పెరుగుతున్న వరద ● రాష్ట్రంలో కొనసాగుతున్న ముసురు పెరిగిన చలి తీవ్రత

## అంతా ఇంతే!




ఏపీకి ఎగ్గొడదామనే ఆలోచనుందా సార్ !

# మంచే జరుగుతుంది

● సమృద్ధిగా పంటలు పండుతాయి ● 'రంగం'లో భాగంగా ఘటం కార్యక్రమం ● ఆనందపరిచేలా స్వర్ణలత భవిష్యవాణి



7 లో

*సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలోరంగం కార్యక్రమంలో ఘనంగా జరిగింది. బోనాలు పండుగ తరువాతి రోజు జరిగే రంగం కార్యక్రమంలో మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. అమ్మవారి ఎదురుగా పచ్చి కుండపై నిలుచుని స్వర్ణలత భవిష్యవాణి పలికారు. అమ్మవారి ప్రతిరూపంలో మాతంగి స్వర్ణలత ఏ ఏ అంశాలు వ్యక్తపరుస్తుందనే ఆసక్తితో ఎదురు చూస్తున్న భక్తజనానికి అమ్మవారికి పలుకులు ఆనందాన్ని ఇచ్చాయి. ఈ ఏడాది కూడా వర్షాలు బాగా కురుస్తాయని అమ్మవారు అభయమిచ్చారు.*

## 317 జీవోపై క్యాబినెట్ సబ్ కమిటీ భేటీ



హాజరైన మంత్రులు దామోదర, శ్రీధర్ బాబు, పొన్నం

*తెలంగాణ సచివాలయంలో 317 జీవో క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు దామోదర రాజనర్సింహా, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. 317 జీవో ప్రభావిత ఉద్యోగుల అభ్యర్థనలపై కమిటీ చర్చించనున్నారు.*

వివరాలు-7లో

### వర్షాలు, వరదలపై
# సీఎస్ సమీక్ష

● వర్షాలు ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం ● ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని సూచన
● పునరావాస కేంద్రాల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలన్న సీఎస్

*వర్షాలు, వరదల ప్రభావంపై జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సమీక్ష నిర్వహించారు. మరో మూడు రోజులు వర్షాలు ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.*



వివరాలు-7లో



## సమాజంలో గురువుకు అత్యుత్తమ స్థానం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: గురువుకు సమాజంలో అత్యుత్తమ స్థానం ఇవ్వడం సంప్రదాయమని, గురువులను బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుడిగా పూజించడం ఆనవాయితీగా వస్తోందని వికాస్ పద్మారావు నగర్ చాప్టర్ చైర్మన్ బి. రామచందర్ రావు పేర్కొన్నారు. గురుపౌర్ణమి పురస్కరించుకుని (సికిందరాబాద్)పద్మారావునగర్ లోని వాస్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐకాన్ పద్మారావు నగర్ చాప్టర్ చైర్మన్ బి.రామచంద్రరావు మాట్లాడుతూ మనిషిలోని అజ్ఞానం, అంధకారాన్ని పోగొట్టి, జ్ఞానజ్యోతులు వెలిగించే వ్యక్తి గురువని వివరించారు. ఆషాఢమాసంలో వచ్చే పౌర్ణమిని గురుపౌర్ణమిగా జరుపుకోవడం ఆచారమని, ఈ రోజు వేదాలు రచించిన వ్యాసుడు జన్మించిన రోజుగా ప్రజలు భావిస్తారన్నారు. జగతిని జాగృతపరిచిన గురుదేవులను గురుపౌర్ణమి నాడు పూజించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. పద్మారావు నగర్ కాస్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇప్పటికే ఈ చాప్టర్ నుంచి హస్తరేఖ, వాస్తు, జ్యోతిష విభాగాలలో విద్యనభ్యసించిన వారు సమాజంలో ప్రముఖులుగా గుర్తింపు పొందారని గుర్తు చేశారు. అనంతరం ఐకాన్ అధ్యాపక బృందం సుబ్రమణ్యం, జయప్రకాశ్, రామారావు, ఏపీ శాస్త్రి, నరోత్తమ్, నిరుపమ, విష్ణున్ వర్ధన్, రాజశ్రీ, వంశీకృష్ణప్రతాప్లు తమ విలువైన సందేశాలకు అందించారు.


# ప్రజల నమ్మకాన్ని నిలబెడదాం

**● సిఎం చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీయే పక్షాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశం ● సమావేశానికి హాజరైన డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రులు ● అసెంబ్లీలో చర్చించే అంశాలు, ప్రజా సమస్యలు, కూటమి ప్రభుత్వ నిర్ణయాలు, ఫలితాలు, ఎమ్మెల్యేల బాధ్యత, పనితీరు వంటి అంశాల్లో దిశా నిర్దేశం చేసిన సీఎం**



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా పాలన అందించాలని, అందుకు శాసన సభ్యులంతా సహకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. సోమవారం బాబు అధ్యక్షతన కూటమి పక్షాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాన్, మంత్రులు, సభ్యులు పాల్గొన్నారు. గత ప్రభుత్వం వ్యవస్థలను పూర్తిగా నాశనం చేసిందని, ఆర్థిక శాఖ పరిస్థితి అత్యంత దారుణంగా ఉందన్నారు. ఏ రాష్ట్రంలోనూ ఈ పరిస్థితి ఉండి ఉండదన్నారు. కనీసం అత్యవసర పనులకు కూడా నిధులు ఖర్చు చేయలేని పరిస్థితికి ఖజానాను తీసుకువెళ్లారని, ఏ శాఖలోనూ నిధులను మిగల్చలేదన్నారు. దీని కారణంగా ఇప్పుడు ప్రజలకు అవసరమైన చిన్న చిన్న పనులకు కూడా నిధులు కేటాయించలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ అసమర్థ, విధ్వంస నాయకత్వం కింద అధికారులు గాడి తప్పారని, వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం ముందు అనేక సవాళ్లు, సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించుకుంటూ సంక్షేమం, అభివృద్ధిని అందించాలన్నారు. నాడు ప్రజాస్వామ్యం అనేది లేకుండా పాలన చేశారని, పవన్ కళ్యాన్ విశాఖ వెళితే అక్కడ అడ్డుకున్నారని, అక్రమంగా నన్ను జైల్లోపెట్టిన సందర్భంలో పరామర్శకు వస్తుంటే కూడా పవన్ ను అడ్డుకున్నారని తెలిపారు. ప్రతిపక్ష నేతగా నాడు ఎక్కడికి వెళితే అక్కడ ఆటంకాలు సృష్టించారని, నేను ఎక్కడికి వెళితే అక్కడ ఆపారని, 5 ఏళ్లు జగన్ ప్రభుత్వం చేయని అరాచకం అంటూ లేదని విమర్శించారు. అయినా నాడు జగన్ చేసినట్లు మనం చేయకూడదు. వాళ్లు రాష్ట్రాన్ని దోచుకోవడానికి వచ్చారు. దోచుకున్నారు. వెళ్లిపోయారు. మనం రాష్ట్రాన్ని నిలబెట్టడానికి, ప్రజలకు మంచి చేయడానికి వచ్చామని చెప్పారు.నాడు అత్యంత పాశవికంగా వివేకా హత్య జరిగిందని, దానిని టీడీపీ వాళ్లపై తోసేశారని చెప్పారు.వివేకా హత్యపై జగన్, ఆ పార్టీ నేతలు ఎన్ని డ్రామాలు ఆడారో ప్రజలు, మనం చూశామని చెప్పారు. తప్పులు చేసి తప్పించుకోవడంలో వాళ్లు అరితేరారని, తాజాగా మదనపల్లె సబ్ కలెక్టర్ ఆఫీస్ లో ఫైళ్ల దగ్ధం ఘటన అందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. మదనపల్లి సబ్ కలెక్టర్ ఆఫీసులో అసైన్డ్ భూములు, 22 ఎ భూముల వివరాలు ఉన్న ఫైల్స్ తగలబడ్డాయి. ఇది అగ్నిప్రమాదం అని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. కానీ అనేక అనుమానాలు ఉన్నాయని చెప్పారు.ఈ ఘటనకు సంబంధించిన సమాచారం ఉదయం విషయం తెలిసిన వెంటనే డీజీపీని అక్కడికి పంపానని చెప్పారు. విచారణ వేగవంతం చేయాలని ఆదేశించినట్టు చెప్పారు. మదనపల్లి ఘటన చూశాక...అడ్మినిస్ట్రేషన్ ఎలా ఉంది..ఎంత పతనం అయ్యిందనేది స్పష్టం అవుతుందన్నారు. వ్యవస్థలు, అధికారుల్లో ఒక నిర్లిప్తత వచ్చిందని, అందుకే అధికారులకు గట్టి ఆదేశాలు ఇచ్చి ఉరుకులు పెట్టించానని చెప్పారు. వైసీపీ ఫేక్ ప్రచారం ఎలా చేస్తుంది అనడానికి వినుకొండ హత్యను మరో ఉదాహరణగా చెప్పారు. వినుకొండలో వ్యక్తిగత కక్షలతో జరిగిన హత్యపై జగన్ ఏకంగా రాష్ట్రపతి పాలన పెట్టాలి అంటున్నాడన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విషయంలో చాలా గట్టిగా ఉందామని. ఇందులో ఎవరికీ ఎటువంటి అనుమానం లేదన్నారు. ఏ పార్టీ వాళ్లు అయినా సరే లా అండ్ ఆర్డర్ తమ చేతుల్లోకి తీసుకుంటే మాత్రం సహించేది లేదన్నారు. టీడీపీ శాసన సభ్యులు ఇందులో మినహాయింపు కాదన్నారు. మన వైపు నుంచి ఎవరైనా చిన్న తప్పు చేసినా ఉపేక్షించేంది లేదన్నారు. రాష్ట్రంలో వారసత్వంగా వచ్చిన హింసను తుదముట్టించాలని, జీరో క్రైం ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. నేను 53 రోజులు జైల్లో ఉన్నా...నా కెంత బాధ ఉండాలి. అయినా సరే కక్ష సాధింపు రాజకీయాలు వద్దని నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. తప్పు చేసినవారిని చట్ట ప్రకారం శిక్షిద్దాం. అంతే తప్ప రాజకీయ కక్ష సాధింపులు వద్దని హితవు పలికారు. ప్రభుత్వ ఇమేజ్ దెబ్బతినేలా ఒక్కరు కూడా వ్యవహరించవద్దని హచ్చరించారు. మూడు పార్టీల ఎమ్మెల్యేలు, నేతలు ఈ విషయంలో స్పష్టంగా ఉండాలన్నారు. నెల రోజుల పాలనలోనే సంక్షేమ పథకాలు ప్రారంభించాం...చేసిన పనులు ప్రజలకు వివరించాలని. భవిష్యత్ లో ఏం చేస్తామో వారికి చెప్పి నమ్మకం కల్పించాలన్నారు. ప్రతి నెలా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు పింఛన్ల పంపిణీలో పాల్గొనాలి.పవన్ కళ్యాన్ కోరినట్లుగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రోడ్లు దారుణంగా ఉన్నాయని, పెద్ద ఎత్తున మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముందు పాత్ హోల్స్ పూడ్చే పని చేపట్టాల్సిన అవసరం ఉందని,. దీనికి 250 నుంచి రూ.300 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. కాస్త వర్షాలు తగ్గిన వెంటనే దీనిపై దృష్టిపెడదామని చెప్పారు. ఢిల్లీ పర్యటనలో రాష్ట్ర పరిస్థితులు కేంద్రానికి వివరించాం. రాష్ట్రానికి సాయం చేసే విషయంలో వాళ్లు సానుకూలంగా ఉన్నారని చెప్పారు. మూడు పార్టీల నేతలు కలిసి పనిచేయాలి. ఎవరి సెంటిమెంట్ దెబ్బతినకుండా చూడాలన్నారు. ఉచిత ఇసుక ఇచ్చాం....దాన్ని సక్రమంగా అమలు అయ్యేలా చూడాలని శాసన సభ్యులను కోరారు. ఇసుక విషయంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలపై చిన్న విమర్శ రాకుండా ఉండాలన్నారు. మనది ప్రజా ప్రభుత్వమని, డాబు దర్పం అహంకారం వద్దన హితవు పలికారు. సింపుల్ గా ఉందాం...ప్రజలతో కలిసి పనిచేద్దాం. నా కోసం ట్రాఫిక్ నిలపవద్దు అని అధికారులకు చెప్పాను. ఈ విషయంలో ట్రాఫిక్ చూసుకుని ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నాను. మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా అది పాటించాలి. సైరన్లు, భారీ కాన్వాయ్ లు, హడావుడితో ప్రజలకు అసౌకర్యం కలగకూడదు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలిగించకూడదు. అసెంబ్లీలో క్వశ్చన్ అవర్ ను ఎమ్మెల్యేలు అంతా సద్వినియోగం చేసుకోవాలి. ఉదయం 9 నుంచి 10 వరకు ప్రశ్నోత్తరాలు జరిగేలా చూద్దామని చెప్పారు. ఎమ్మెల్యేల నుంచి ప్రభుత్వానికి సూచనలు రావాలి...క్షేత్రస్థాయి పరిస్థితులు మా దృష్టికి తీసుకురండని కోరారు. 2029 ఎన్నికల్లో గెలవాలి అనే లక్ష్యంతో నేటి నుంచే మీరు అంతా పనిచేయాలని, వికసిత్ భారత్ విజన్ 2047 అని ప్రధాని అన్నారు. మనం విజన్ వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ అని విజన్ సిద్ధం చేస్తున్నామని స్పష్టం చేశారు. మీ నియోజకవర్గ అభివృద్ధికి కూడా ఒక ప్లాన్ సిద్ధం చేసుకోండి. ప్రణాళికతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని హితవు పలకారు.

## ఏపీ సీఎంను కలిసిన బేబీ నాయన



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రెండు రాష్ట్రాలను, రెండు జిల్లాలను అనుసంధానం చేసే వేగావతి నది మీద పారాది బ్రిడ్జి త్వర తగిన పూర్తి చేయాడానికి నిధులు విడుదల చేయాలని కోరుతూ బొబ్బిలి శాసన సభ్యులు ఆర్.వి.ఎస్.కే.కే. రంగారావు ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అమరావతి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని సోమవారం కలిసి ఒక నివేదిక అందజేశారు. అదే విధంగా బొబ్బిలి- తెర్లాం రోడ్డు , పినపెంకి-ఆకులకట్ట రోడ్డు మరమ్మతులకు నిధులు విడుదల చేయాలని కూడా ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పించడం జరిగిందని శాసన సభ్యులు తెలిపారు

### పోలవరంపై కేంద్ర మంత్రితో

## మంత్రి నిమ్మల చర్చలు



కర్నూలు: కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు కలిశారు. ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. పని విభజనలో భాగంగా సీఎం చంద్రబాబు ఎం.పి నాగరాజుకు కార్మిక సంక్షేమం, ఉపాధి కల్పన, ఇరిగేషన్ శాఖలను కేటాయించిన విషయం తెలిసిందే. దీంతో ఇరిగేషన్‌కి సంబంధించి ఢిల్లీకి వచ్చిన రాష్ట్ర మంత్రి రామానాయుడుతో కలిసి నాగరాజు కేంద్ర మంత్రి పాటిల్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేంద్రం నుంచి పోలవరంతో పాటు వివిధ ప్రాజెక్టులకు నిధులు కేటాయింపుల పై చర్చించారు. మంత్రి నిమ్మల మాట్లాడుతూ..పోలవరం ప్రాజెక్ట్ సందర్శనకు రావాలని కేంద్రమంత్రిని ఆహ్వానించినట్లు చెప్పారు. త్వరితగతిన ఆర్ అండ్ ఆర్ ప్రాజెక్ట్ నిధులు ఇవ్వాలని కోరామన్నారు. పోలవరాన్ని చంద్రబాబు హయాంలోనే పూర్తి చేసేందుకు తాము సహకరిస్తామని కేంద్రమంత్రి పాటిల్ చెప్పారని నిమ్మల తెలిపారు. ఇందులో భాగంగా ఎం.పి నాగరాజు జిల్లాలో వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టు ల నిర్మాణం పై కేంద్ర మంత్రితో చర్చించారు. అనంతరం సి.డబ్ల్యు.సి చైర్మన్ దీబాశ్రీ ముఖర్జీని కలిసి రాష్ట్రంలోని నీటి ప్రాజెక్టులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస్ వర్మ లతో పాటు ఎంపీలు అప్పలనాయుడు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# అసెంబ్లీకి ఎగ్గొట్టడానికే ఢిల్లీ యాత్ర

**● అధికారంలో ఉన్నన్ని రోజులూ గుర్తు రాలేదా? ● బాబాయ్ హత్యపై ఢిల్లీలో ఎందుకు ధర్నా చేయలేదు ● వివేకా హత్య కేసులో నిందితుల్ని పట్టుకునేందుకు ధర్నా చేస్తావా ? ● హెూదా తెచ్చే బాధ్యత చంద్రబాబు తీసుకోవాలి! ● ఏపీ కాంగ్రెస్ అధినేత్రి వైఎస్ షర్మిల సూటి ప్రశ్నలు**



విజయవాడ ప్రధన ప్రతినిధి : ఇద్దరు వైసీపీ నేతలు కొట్టుకుని చంపుకున్న కేసులో ఢిల్లీలో ధర్నా చేసేందుకు వెళ్తున్న జగన్.. వైఎస్ వివేకా హత్య కేసులో ఎందుకు ధర్నా చేయలేదని ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల సూటిగా ప్రశ్నించారు. విజయవాడలోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్ హత్యా రాజకీయాలు చేస్తున్నారని సొంత చెల్లెళ్లకు ఆయన వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. వివేకా హంతకులతో జగన్ మోహన్ రెడ్డి తిరుగుతున్నారని ఆరోపించారు. బాబాయి హత్యపై ఢిల్లీలో ధర్నా ఎందుకు చేయలేదని.. అసెంబ్లీలో ఉండకుండా ఏం చేస్తారని ప్రశ్నించారు. వినుకొండ హత్య.. వ్యక్తిగతంగా జరిగిందన్నారు. అది రాజకీయ హత్య కాదని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నన్ని రోజులు జగన్ ప్రత్యేక హోదా గురించి మాట్లాడలేదన్నారు. పోలవరం ప్రాజెక్టును, కడప, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీల గురించి పట్టించుకోలేదని మండిపడ్డారు. అదే సమయలో మూడు రాజధానుల పేరుతో ప్రజలను గందరగోళానికి గురిచేశారని.. వీటన్నిటిపై ఏనాడూ ధర్నా చేయలేదు ఎందుకని ప్రశ్నించారు. మీ పార్టీ కార్యకర్త చనిపోతే ఢిల్లీకి వెళ్లి ధర్నా చేస్తారాయ.. అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకుండా తప్పించుకునేందుకే ఈ ఎత్తు వేశారని ఆరోపించారు. మీ పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నదే 11 మంది, ఉన్న ఆ కొద్దిమందైనా అసెంబ్లీలో చర్చలో పాల్గొనరా .. ప్రజావ్యతిరేక బిల్లులపై పాలకపక్షంతో కొట్లాడే అవసరం మీకు లేదనుకుంటున్నారా అని జగన్ ను సూటిగా నిలదీశారు. ఓవైపు రాష్ట్రంలో భారీ వర్షాలకు చాలా మంది జనం వరదల్లో చిక్కుకున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఇల్లూ వాకిలీ నీట మునగడంతో దిక్కుతోచక రోదిస్తున్నారని షర్మిల గుర్తు చేశారు. వారిని పరామర్శించి ధైర్యం చెప్పాలని ఎందుకు అనిపించడం లేదన్నారు. అధికారంలో ఉన్న ఐదేళ్లు ప్రజల కోసం పనిచేయలేదు కానీ ఇప్పుడు ఢిల్లీకి వెళ్లి ధర్నా చేస్తారంట.. సిగ్గుండాలి కదా అంటూ జగన్ పై షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా తెచ్చే బాధ్యత చంద్రబాబు తీసుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు. వర్షాలు ఏపీలో బీభత్సం సృష్టిస్తున్నాయని, లక్షల ఎకరాల పంట నష్టం జరిగిందని ... చితికిపోయిన రైతుల మీద పిడుగు పడ్డట్టయిందని అన్నారు. గత ఐదేళ్లు జగన్ నిర్లక్ష్యంతో రైతులు చితికిపోయారన్నారు. రాజశేఖరరెడ్డి మొదలెట్టిన జలయజ్ఞాన్ని జగన్ విస్మరించారన్నారు. ప్రాజెక్టుల మెయింటెనెన్స్ లేక గేట్లు ఊడి నదుల్లో తేలడం చూశామని షర్మిల తెలిపారు. రైతులు దారుణంగా నష్టపోయారని, రుణమాఫీ చేసి ఆదుకోవాలని ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం అందించాలని షర్మిల ఏపీ ప్రభుత్వాన్ని కోరారు.

### ఫైల్స్ తగలబెట్టి భూకబ్జాదారుల్ని

## కాపాడే ప్రయత్నం జరిగింది

**మదనపల్లె ప్రమాదంపై సీపీఐ నారాయణ**



అమరావతి: అన్నమయ్య జిల్లా మదనపల్లెలో సబ్‌కలెక్టర్ కార్యాలయంలోని ఫైల్స్ తగలబెట్టి భూకబ్జాదారుల్ని కాపాడే ప్రయత్నం జరిగిందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఆరోపించారు. అది షార్ట్‌సర్క్యూట్ కాదని, ఫైల్స్ తప్ప ఆఫీసు దగ్ధం కాలేదన్నారు. సీపీఐ నాయకుడు మురళి గత నాలుగైదు నెలలుగా అనేక భూకబ్జాలను వెలికితీశారని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని తెలిసి పర్యాటక శాఖ కార్యాలయాన్ని తగలబెట్టారని చెప్పారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు వెంటనే జోక్యం చేసుకొని భూకబ్జాదారులను బయటపెట్టాలని నారాయణ డిమాండ్ చేశారు.

## జనసేన డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా మనోహర్

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ శాసనసభలో పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా తెనాలి ఎమ్మెల్యే, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నియమితులయ్యారు. ఈ మేరకు శాసన సభాపతికి పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమాచారం అందించారు. ఇక అసెంబ్లీలో పార్టీ చీఫ్ విప్ గా నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవికి అవకాశం దక్కింది. కోశాధికారిగా భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, కార్యదర్శులుగా విశాఖ సౌత్ ఎమ్మెల్యే చెన్నుబోయిన వంశీకృష్ణ శ్రీనివాస్, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ నియమితులయ్యారు.

# డీజీపీ గారూ! చట్టాల్లో మార్పులొచ్చాయా?

**టీడీపీ నేత వర్ల రామయ్య అసంతృప్తి**



అమరావతి : డిజిపి గారూ! గత ప్రభుత్వ హయాంకి, ఇప్పటికి చట్టాలలో ఏమైనా మార్పులొచ్చినవా? అని టీడీపీ నేత వర్ల రామయ్య డీజీపీ ద్వారకా తిరుమలరావును ప్రశ్నిచారు. ఇప్పుడు నాగార్జున యాదవ్ చేసిన తప్పులు గతంలో మా పార్టీ వారు చేస్తే విరగ్గొట్టి అరెస్ట్ చేసేవాళ్లన్నారు. మరి, అంతకంటే ఘోరంగా వ్యవహరించిన వైసిపి నేను పోలీసులు విచారణ చేసి వదిలేశారని..ఒక సారి కనుక్కోవాలన్నారు. టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును చంపుతామని మీడియా చర్చలో బహిరంగంగా హెచ్చరించాని వైసీపీకి చెందిన నాగార్జున యదవ్ పై కేసు నమోదు అయింది. కుప్పంలో టీడీపీ నేతలు పెట్టిన ఈ కేసు కారణంగా నాగార్జున యాదవ్ కొద్ది రోజులుగా ఎవరికీ కనిపించడం లేదు. తాజాగా ఆయన బెంగళూరులో ఉన్నారని తెలుసుకున్న కుప్పం పోలీసులు అర్థరాత్రి అదువులోకి తీసుకున్నారు. అనంతరం వివిధ అంశాలపై ఆయనను విచారించారు. నాగార్జునకు 41ఏ నోటీసులు జారీ చేసి వదిలి పెట్టారు. గతంలో టీడీపీ కార్యకర్తలపై పోలీసులు సోషల్ మీడియా కేసులు పెట్టి అర్థరాత్రిళ్లు అరెస్టు చేసేవారు. వారి ఫోన్లు ఇతర వస్తువులను సీజ్ చేసేవారు. చాల మందిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించేవారన్న ఆరోపణలు ఉన్నాయి. చాలా సందర్భాల్లో వర్గాల మధ్య గొడవలు పెట్టే ప్రయత్నం చేశారని ఆరోపిస్తూ.. కఠినమైన సెక్షన్లు పెట్టేవారు. చివరికి కోర్టుల్లో కొన్ని కేసుల్లో రిమాండ్.. మరికొన్ని కేసుల్లో స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపిచేవారు. ఇప్పుడు ప్రభుత్వం మారినప్పటికీ.. ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూండటంతో పోలీసులు ఇంకా వైసీపీ నేతల కోసమే పనిచేస్తున్నారన్న ఆరోపణలను టీడీపీ నేతలు చేస్తున్నారు. ఈ క్రమంలో వర్ల రామయ్య కూడా తమ కార్యకర్తలకు ఇచ్చిన ట్రీట్‌మెంటే.. వైసీపీ నేతలకూ ఇవ్వాలని కోరుకుంటున్నట్లుగా కనిపిస్తోంది. రెండు రోజుల కిందట టీడీపీ కార్యాలయంలో వర్ల రామయ్యతో సమావేశం అయిన పోలీసు అధికారుల సంఘం నేతలు.. గతంలో తాము మీసాలు మెలేశామని, తొడలు కొట్టామని.. చంద్రబాబుపై అనుచిత భాషలో విమర్శలు చేశామని.. అవన్నీ పై అధికారుల ఒత్తిడి వల్లే చేయాల్సి వచ్చిందని .. అందుకు క్షమాపణలు చెబుతున్నామని చెప్పుకొచ్చారు

## శ్రీ వైష్ణవ సేవా సంఘం సేవలు అద్భుతం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి శ్రీ వైష్ణవ సేవా సంఘం అద్భుతమని శ్రీ శ్రీ త్రిదండి రామానుజ చిన జీయర్ స్వామి అన్నారు. సోమవారం తెలంగాణ శ్రీ వైష్ణవ సేవా సంఘం 25వ వార్షికోత్సవాలు హైదరాబాద్ మన్నెగూడ లోని కన్వెన్షన్ సెంటర్ లో సభాధ్యక్షులు శ్రీమాన్ శృ ఎంగార తిరువెంగళాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ రజతోత్సవాలకు ముఖ్య అతిదులుగా హాజరైన త్రిదండి శ్రీ శ్రీ శ్రీ రామానుజ చిన జీయర్ స్వామి, ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రిటైర్డ్ ఐఏఎస్ కె.వి.రమణాచారి, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలాచార్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని ఉండవల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

# పోలవరంపై ముందడుగు

**ఏపీకి కేంద్రం శుభవార్త**



ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం విషయంలో కీలక ముందడుగు పడింది. పోలవరం ప్రాజెక్ట్ మొదటి దశ నిర్మాణానికి రూ.12 వేల కోట్ల ప్రతిపాదనలకు కేంద్రం అంగీకారం తెలిపింది. కేంద్ర కేబినెట్ ఆమోదంతో ప్రతిపాదనలకు కార్యరూపం దాల్చింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు ఓ ప్రకటనలో తెలిపింది. ఈ పరిణామంతో శరవేగంగా పనులు జరగనున్నాయి. కూటమి సర్కార్‌కు ఇదొక తియ్యటి కబురే అని చెప్పుకోవచ్చు. ఈ ప్రకటన తర్వాత.. ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని మోదీ సహకారంతో పోలవరం సవాళ్ళను అధిగమిస్తూ ముందుకు వెళతామన్నారు. పోలవరానికి రావాల్సిన రూ. 12,157 వేల కోట్లు త్వరగా ఇవ్వాలని కోరినట్లు వెల్లడించారు. ఇందులో 8 వేల కోట్ల రూపాయిలు పునరావసానికి ఖర్చు చేయాల్సి ఉందని చెప్పారు.

## కాంగ్రెస్‌తోనే ఓబీసీలకు న్యాయం

**తెలంగాణ ఓబీసీ సెల్ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్**



న్యూఢిల్లీ, బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీతోనే దేశంలో ఓబీసీ వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలంగాణ ప్రదేశ్ ఓబీసీ సెల్ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్ అన్నారు. సోమవారం ఢిల్లీలో ఏఐసీసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తెచ్చిన కాంగ్రెస్ పార్టీ దేశంలో అసమానతలు రూపమాపడానికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిందన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీకి ఎంతగానో గుర్తింపు ఉందని, అందులో భాగంగానే ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. అదేవిధంగా సార్ ఆల్ ఇండియన్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అలేఖ్య లాంబ, తెలంగాణ స్టేట్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు ఆధ్వర్యంలో జరిగిన ఎగ్జిక్యూటివ్ సభ్యుల మీటింగ్ లో అక్కడే ఉన్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఓబిసి వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కూకట్ పల్లి జయ నగర్ కాలనీ వాస్తవ్యులైన, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రమాదేవి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మహిళా సభ్యులు శ్రీదేవి, సుజాత, వసంత తదితరులు ఉన్నారు.

# హారిక భౌతికకాయం తరలింపులో ఇబ్బందులు

● స్పందించిన నారా లోకేశ్



అమరావతి: అమెరికాలో రోడ్డుప్రమాదంలో తెనాలికి చెందిన పశువైద్యురాలు హారిక మృ్యాతి పట్ల ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హారిక భౌతికకాయాన్ని స్వస్థలానికి తీసుకొచ్చేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సాయం చేయాలని తెదేపా సామాజిక మాధ్యమం కార్యకర్త స్వాతిరెడ్డి ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ను కోరారు. ఆ పోస్టుకు స్పందించిన మంత్రి.. హారిక కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆమె భౌతికకాయం త్వరగా స్వస్థలానికి తెప్పించేలా ఎన్నారై తెదేపా విభాగం కృషి చేస్తోందని వెల్లడించారు. గుంటూరు జిల్లా తెనాలి పట్టణం ఐతానగర్లో ఉంటున్న దేవాదాయశాఖ ఉద్యోగి జెట్టి శ్రీనివాసరావు, నాగమణి దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తె హారిక (24) గతేడాది పశువైద్యురాలిగా పట్టా అందుకున్నారు. అనంతరం అమెరికాలో పశువైద్య విభాగంలో ఎంఎస్ చేసి ఇక్కడి పాడి రైతులకు మెరుగైన సేవలు అందించాలన్న ఆలోచనతో గత ఆగస్టులో అక్కడకు వెళ్లారు. రోజు మాదిరిగానే భారత కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం ఆమె తన విధులు ముగించుకుని తోటివారితో కలిసి కారులో ఇంటికి బయల్దేరారు. వీరి వాహనం వెళుతున్న ప్రధాన దారిలో ద్విచక్ర వాహనదారు ఒక్క సారిగా కిందపడటంతో కారును వెంటనే నిలిపేశారు. దాంతో వెనుక నుంచి ఒకదాని వెంట మరొకటి మొత్తం మూడు వాహనాలు హారిక కారును ఢీకొన్నాయి. ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మిగిలిన వారికి గాయాలయ్యాయి.



# భయం గుప్పిటలో కూటమి ప్రభుత్వం

● ప్రజల్లో ప్రారంభమైన వ్యతిరేకతతో ముందుకు సాగలేని కూటమి ప్రభుత్వం ● అందుకే ఏ నిర్ణయాన్ని, పథకాలను అమలు చేయలేకపోతోంది ● బాబు పాపాలు పండేరోజు దగ్గరలోనే ఉంది ● మీడియాతో జగన్

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: కూటమి ప్రభుత్వం భయం గుప్పిటలో పాలన సాగిస్తోందని వైసీపీ నేత వైఎస్ జగన్ అన్నారు. అధికారంలోకి వచ్చిన 50 రోజుల్లోనే ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తం కావడంతో ఏ నిర్ణయం తీసుకోలేక భయం..భయంగా పాలన సాగిస్తోందన్నారు. కనీసం 12 నెలల కాలానికి పూర్తిస్థాయి బడ్జెట్ను ప్రవేశపెట్టలేక పోతుందని ఆరోపించారు. అసెంబ్లీ సమావేశం నుంచి వాకౌట్ చేసిన తరువాత జగన్ మీడియాతో మాట్లాడారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో జాప్యం చేస్తోందన్నారు. ఈ ఏడాది, అంటే 12 నెలల కాలానికి పూర్తిస్థాయి బడ్జెట్ కూడా ప్రవేశపెట్టలేక పోతోందని ఎద్దేవా చేశారు. దేశంలోనే తొలిసారిగా ఒక రాష్ట్రం ఒక ఏడాదిలో 7 నెలలు ఓట్ ఆన్ ఎక్కౌంట్ మీదే నడుస్తోంది అంటే ప్రభుత్వానికి ఎంత భయం ఉందన్న విషయం అర్థమవుతుందని అన్నారు.

ఎన్నికల ముందు ప్రజలను మోసం చేస్తూ, మభ్య పెడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయలేని స్థితి స్పష్టంగా కనిపిస్తోందని జగన్ చెప్పారు. అందుకే చంద్రబాబు ఎంతగా భయపడుతున్నారంటే పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడితే, ఆ హామీలు అమలు చేయలేమన్న గుట్టు బయట పడుతుందన్న భయం, ఎన్నికల్లో చేసిన మోసపూరిత హామీలు, అమలు చేయని పరిస్థితిలో ప్రజలు ఎక్కడ ప్రశ్నిస్తారో అన్న భయం అని అన్నారు. అందుకే ప్రజల దృష్టిని మళ్లించేందుకు రాష్ట్రంలో అరాచకాలను ప్రోత్సహించడం ద్వారా భయానక పరిస్థితి తీసుకొస్తున్నారని దుయ్యబట్టారు. హత్యలు, దాడులు, దౌర్జన్యాలు, ఆస్తుల విధ్వంసం.. వీటన్నింటి ద్వారా ఎవరూ ప్రశ్నించే సాహసం చేయకూడదు అన్న పరిస్థితి సృష్టిస్తున్నారని విమర్శించారు.

ప్రస్తుత అసెంబ్లీలో రెండే పక్షాలు ఉన్నాయని ఒకటి అధికార పక్షం, మరొకటి ప్రతిపక్షమని చెప్పారు. ప్రతిపక్షంగా కూడా ఒకే పార్టీ ఉందని, ఆ పార్టీనే ప్రతిపక్షంగా గుర్తించాలని చెప్పారు. ఆ పార్టీ నాయకుడినే, ప్రతిపక్ష నాయకుడిగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కానీ, ఆ పని చేస్తే.. అసెంబ్లీలో కూడా ప్రశ్నిస్తారన్న భయమని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష పార్టీని, ప్రతిపక్ష నేతను గుర్తిస్తే ప్రజా సమస్యలు ప్రస్తావించడానికి అసెంబ్లీలో ఒక హక్కుగా మైక్ ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. అసెంబ్లీలో హక్కుగా మైక్ ఇస్తే, ప్రజల తరవున సభలో చంద్రబాబు ప్రభుత్వాన్ని విపక్షనేత ఎండగడతారని, ఆ విధంగా వారి నిజస్వరూపం ప్రజలకు తెలుస్తుందన్న భయంతో.. ఈ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీని, ప్రతిపక్ష నాయకుడిని గుర్తించడం లేదని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి 50 రోజులు గడుస్తున్నా, చంద్రబాబు ఇన్ని భయాలతో పరిపాలన చేస్తున్నారని అన్నారు. అచ్చం శిశుపాలుడి పాపాల మాదిరిగా, చంద్రబాబునాయుడి పాపాలు కూడా పండే రోజు దగ్గర్లోనే ఉందని చెప్పారు. తనతో పాటు తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనాయకులు ఢిల్లీకి వెళ్తున్నామని తెలిపారు.



రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన, హత్యా రాజకీయాలు, దౌర్జన్యాలు, దోపిడీని.. 24వ తేదీన, అక్కడ ఫోటో గ్యాలరీ, నిరసన కార్య క్రమం ద్వారా దేశం దృష్టికి, వివిధ పార్టీ నాయకుల దృష్టికి తీసుకువెళ్లి, ఆంధ్ర రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టవలసిన అవసరాన్ని, పరిస్థితులను చెప్ప బోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంతో, మాతో కలిసి వచ్చే పార్టీలన్నింటినీ కలువుకుని పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.



# బాబాయి హత్యపై ఢిల్లీలో ధర్నా ఎందుకు చేయలేదు

● జగన్‌వి హత్యా రాజకీయాలు ● సొంత చెల్లెళ్లకు వెన్నుపోటు పొడిచారు
● వ్యక్తిగత కక్షలతోనే వినుకొండ హత్య ● అది రాజకీయ కక్షలతో జరగలేదు: షర్మిల

అమరావతి: వైకాపా అధ్యక్షుడు జగన్ హత్యా రాజకీయాలు చేశారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. సొంత చెల్లెళ్లకు ఆయన వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. వివేకా హంతకులతో జగన్ తిరుగుతున్నారు. బాబాయి హత్యపై ఢిల్లీలో ధర్నా ఎందుకు చేయలేదు? అసెంబ్లీలో ఉండకుండా ఏం చేస్తారు?వినుకొండ హత్య.. వ్యక్తిగతంగా జరిగింది. అది రాజకీయ హత్య కాదు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకొచ్చే బాధ్యతను సీఎం చంద్రబాబు తీసుకోవాలి. వర్షాలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించాలి అని షర్మిల కోరారు. వర్షాలు ఏపీలో బీభత్సం సృష్టిస్తున్నాయని.. లక్షల ఎకరాల పంట నష్టం జరిగిందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల పేర్కొన్నారు. చితికిపోయిన రైతుల మీద పిడుగు పడినట్టు అయ్యిందన్నారు.వర్షాలు ఏపీలో బీభత్సం సృష్టిస్తున్నాయని.. లక్షల ఎకరాల పంట నష్టం జరిగిందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల పేర్కొన్నారు. చితికిపోయిన రైతుల మీద పిడుగు పడినట్టు అయ్యిందన్నారు. గత ఐదేళ్ళు జగన్ నిర్లక్ష్యంతో చితికిపోయారని రైతులు పేర్కొన్నారు. రాజశేఖరరెడ్డి మొదలెట్టిన జలయజ్ఞాన్ని జగన్ విస్మరించారన్నారు. ప్రాజెక్టుల మెయింటెనెన్స్ లేక గేట్లు ఊడి నదుల్లో తేలడం చూశామన్నారు. రైతులను వరదలు ఏపీలో ఘోరంగా ముంచేశాయన్నారు. రైతులు ఎలా బతకాలి.. వర్షాలు, వరదలు పిడుగులా పడ్డాయని కూటమి సర్కార్ రైతులను ఆదుకోకపోతే రైతు అనేవాడు మిగలడని షర్మిల అన్నారు. రైతుల గురించి వారి పరిస్థితుల గురించి ఆలోచించి ఆదుకోవాలన్నారు.

**కేంద్ర బడ్జెట్ షరామామూలే..**

ఎన్డీఆర్ఎఫ్ బలగాలు ఎంతమంది వచ్చారు..? గుజరాత్లో అయితే ఎంతమంది వస్తారని షర్మిల ప్రశ్నించారు. బీజేపీతో జతకట్టిన సీఎం చంద్రబాబు దీనిని మామూలు వర్షంగా చూడకుండా రాష్ట్ర విపత్తుగా ప్రకటించాలన్నారు. పక్క రాష్ట్రం తెలంగాణాలో రైతు రుణమాఫీ చేస్తామని రాహుల్ హామీ ఇస్తే రేవంత్ నిలబెట్టారని పేర్కొన్నారు. ఏపీలో అప్పు లేని రైతు లేడని.. ఒకొక్క రైతుకు సగటున 2.5 లక్షల అప్పుందన్నారు. ఏపీ ఎంపీలు అందరూ బీజేపీకే మద్దతు తెలిపారన్నారు. కానీ పదేళ్ళలో ఒక్క మేలు కూడా ఏపీకి బీజేపీ చేయలేదని షర్మిల అన్నారు. ఏపీ రైతులకు కూడా రుణమాఫీ చేసేలా కేంద్రాన్ని చంద్రబాబు ఒప్పించే ప్రయత్నం చేయాలన్నారు. బీజేపీ కేంద్ర బడ్జెట్ ఎప్పుడూ షరామామూలేనని.. ఈ సంవత్సరం ఏమైనా మార్పుంటుందేమో.. చంద్రబాబు చెప్పాలని అన్నారు.

**ఢిల్లీలో ధర్నా చేస్తారా? :**

రాజధాని కట్టుకోవడానికి లక్ష కోట్ల రూపాయలు అవుతుంది.. రాజధాని మాటేంటి? విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ లేదు అని నిన్న ఒక మంత్రి అన్నారు.. మరి కేప్టింగ్ మైన్స్ మాటేంటి? విశాఖ ఉక్కు ఉద్యోగుల జీతాలు ఇవ్వాలన్నా భూములు అమ్ముకుంటున్నారు. రైల్వే జోన్ కు భూముల విషయంలో బీజేపీ, వైసీపీ టెన్నిస్ ఆడుకున్నాయి. ఉత్తరాంధ్ర, రాయలసీమలకు స్పెషల్ ఎకనామిక్ ప్యాకేజీల మాటేంటి? కడప స్టీలు ఎడారిలా తయారైంది.. చెట్టెక్కిన భేతాళుడిలాగా ప్రత్యేక హోదా మారిపోయింది.

ప్రత్యేక హోదా లేక పట్టుమని పది పరిశ్రమలు కూడా ఏపీకి రాలేదు. మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెచ్చే బాధ్యత చంద్రబాబుకు ఉంది. జగన్ హత్యా రాజకీయాలు చేశారు. ఏదీ పట్టించుకోని జగన్... ఇప్పుడు మీ కార్యకర్తలను చంపేస్తే ఢిల్లీలో ధర్నా చేస్తారా? అసెంబ్లీలో ఉండకుండా ఏం చేస్తారు మీరు? వినుకొండ మర్డర్ వ్యక్తిగత మర్డర్... పొలిటికల్ మర్డర్ కాదు. పోలీసులు ఇలాంటి హత్యలు జరుగుతుంటే ఏం చేస్తున్నారు? అని షర్మిల ప్రశ్నించారు.

# మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్ల దగ్ధంపై ప్రాథమిక సమాచారం : మంత్రి అనగాని

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్ల దగ్ధంపై ప్రాథమిక సమాచారం వచ్చిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. వారం కిందట మాజీ మంత్రి పెద్దిరెడ్డి భార్య స్వర్ణలత పేరుపై ల్యాండ్ కన్వర్షన్ కు దరఖాస్తు చేశారని, 986 ఎకరాల అసైన్డ్ భూములను పెద్దిరెడ్డి బినామీలకు ఇచ్చారని తెలిపారు.

వీటిని ప్రభుత్వం త్వరలో రద్దు చేయబోతున్నదని తెలుసుకుని, ఫైళ్లను దగ్ధం చేశారని చెప్పారు. కీలక ఫైళ్లలో 90 శాతం కంప్యూటర్ లోనే ఉన్నాయని, దగ్ధమైన ఫైళ్లను రిట్రీవ్ చేస్తామని చెప్పారు. ఏఏ ఫైళ్లు దగ్ధమయ్యాయనే అంశంపై ఆరా తీస్తున్నామని, లా విభాగంలోనూ కొన్ని ఫైళ్లు పోయాయంటున్నారని చెప్పారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఉద్యోగి గౌతం, మరో ఉద్యోగి ఎందుకు ఉన్నారనే అంశంపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. డాక్యుమెంట్లను మీడియాకు మంత్రి సత్యప్రసాద్ చూపించారు. పెద్దిరెడ్డి సతీమణి పేరిట ల్యాండ్ కన్వర్షన్ కు దరఖాస్తు చేసిన డాక్యుమెంట్లను కూడా మంత్రి చూపించారు. ఘటన ఉద్దేశపూర్వకంగానే చేసిందేనని అనిపిస్తోందని, ఘటన వెనుక ఎవరెవరు ఉన్నారనే అంశంపై దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. దీని వెనుక ఎవరున్నా వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చాలా సీరియస్‌గా ఉన్నారని చెప్పారు.



# మదనపల్లె ఘటన అనుమానాస్పదంగా ఉంది

● యాక్సిడెంట్‌లా కనిపించడం లేదు
● కుట్ర కోణం ఉన్నట్లు అనుమానాలు కలుగుతున్నాయి: డీజీపీ



మదనపల్లె: అన్నమయ్య జిల్లా మదనపల్లె ఆర్డీవో కార్యాలయంలో జరిగిన ఘటన ప్రమాదంలా కనిపించడం లేదని.. ఇన్సిడెంట్లా అనిపిస్తోందని ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఆయన ఆర్డీవో కార్యాలయానికి చేరుకొని, ఘటనపై ఆరా తీశారు. అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. గత రాత్రి సుమారు 11.30 గంటలకు మదనపల్లె ఆర్డీవో కార్యాలయంలో అగ్నిప్రమాదం జరిగింది. 3 గంటల పాటు పరిశీలించిన తర్వాత అది యాక్సిడెంట్ కాదు.. ఇన్సిడెంట్గా భావిస్తున్నాం. 22ఏ భూముల రికార్డులున్న గదిలో ఫైర్ ఇన్సిడెంట్ జరిగింది. కీలక దస్త్రాలున్న విభాగంలో ఈ ఘటన చోటుచేసుకోవడం అనుమానాలకు తావిస్తోంది. ఘటన సమాచారం ఆర్డీవోకు తెలిసింది కానీ, కలెక్టర్కు సమాచారం ఇవ్వలేదు. ఘటన విషయం తెలుసుకున్న సీఐ కూడా ఎస్పీ, డీఎస్పీలకు సమాచారం ఇవ్వకపోవడం అనుమానాలకు తావిస్తోంది. రెవెన్యూ, పోలీసు ఉన్నతాధికారుల అలసత్వం కనిపిస్తోంది. కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్ జరిగేందుకు అవకాశమే లేదని విచారణలో తేలింది. ఇక్కడ వోల్టేజ్ తేడాలు లేవని అధికారులు చెబుతున్నారు. ఇదే విషయాన్ని ఫోరెన్సిక్ వాళ్లు కూడా చెప్పారు. ఆర్డీవో కార్యాలయం కిటికీ బయట అగ్గివుల్లలు కనిపించాయి. కార్యాలయం బయట కూడా కొన్ని ఫైళ్లు కాలిపోయాయి. ఇవన్నీ అనుమానాలను మరింత పెంచుతున్నాయి. ఇటీవల సాక్ష్యాలను నాశనం చేసే ఘటనలు కొన్ని జరిగాయి. ఈ నేపథ్యంలో ఆ దిశగానూ దర్యాప్తు ప్రారంభించాం. కేసు దర్యాప్తునకు 10 బృందాలను ఏర్పాటు చేశాం. కేసు సీఐడీకి బదిలీ చేసే అంశంపై మంగళవారం లేదా బుధవారం నిర్ణయం తీసుకుంటాం. యాక్సిడెంట్ కాదు.. కుట్రో కాదో విచారణలో తేలుస్తాం అని తెలిపారు. దీనిపై ప్రభుత్వం చాలా సీరియస్గా ఉందన్న ఆయన.. పోలీసు శాఖ కూడా దీనిని తీవ్రంగా పరిగణిస్తోందని చెప్పారు. ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు అందించాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు.

# లోక్‌సభలో టీడీపీ నేతల స్టార్ ప్రశ్నలివే



ఢిల్లీ: పార్లమెంటు ఉభయ సభల సమావేశాల్లో ఏపీ నేతలపై ప్రత్యేక ఫోకస్ జరుగుతోంది. లోక్సభ ప్రశ్నోత్తరాల సమయంలో అడిగేందుకు తెలుగు ఎంపీలు స్టార్ ప్రశ్నలు ముందుగానే సిద్ధం చేసుకున్నారు. కేంద్ర పథకాల ద్వారా ఏపీకి అందిన నిధుల వివరాలు తెలపాలని టీడీపీ ఎంపీలు దగ్గమళ్ల ప్రసాద రావు, కేశినేని శివనాథ్ (చిన్ని) కోరారు.

కేంద్ర నిధులకు రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ నిధులు ఇచ్చిందా అని మరో ప్రశ్న అడిగారు. అలాగే ఆ నిధుల ఖర్చుపై రాష్ట్రప్రభుత్వం యుటిలైజేషన్ సర్టిఫికెట్లు (యూసీ) ఇచ్చిందా? అని.. అంటూ మరో ప్రశ్న సంధించారు.

యువతకు శిక్షణ కోర్సులపై టీడీపీ ఎంపీలు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, వుట్టా మహేశ్ కుమార్ ప్రశ్నలు అడిగారు. ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం కింద ఏపీకి ఇచ్చిన నిధుల వివరాలు కొందరు ఎంపీలు కోరారు. జిల్లాల వారీగా ఆ నిధుల వినియోగం వివరాలు తెలపాలని ఎంపీలు కోరారు.

కాగా.. రేపు ఉదయం 11 గంటలకు కేంద్ర బడ్జెట్ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించనున్నారు. గత లోక్సభ ఎన్నికలకు ముందు కూడా నిర్మలానే మధ్యంతర కేంద్ర బడ్జెట్ను ప్రవేశ పెట్టారు. ఈ బడ్జెట్ ఫిబ్రవరి 1న లోక్సభ ఎన్నికలకు ముందు సమర్పించడం జరిగింది. ఆర్థిక సర్వే నివేదికను ఇవాళ సమర్పించనున్నారు. ఆర్థిక వ్యవస్థ వృద్ధిపై ఆ నివేదికలో పేర్కొననున్నారు.

ఈ సర్వేలో వివిధ ఆర్థిక రంగాల పనితీరు, ఉపాధి, జీడీపీ వృద్ధి, ద్రవ్యోల్బణం, బడ్జెట్ లోటు వంటి వివరాలు ఉంటాయి. ఇక ఈ సమావేశంలో వివాదాస్పద అంశాలపై వాడీవేడి చర్చ జరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే ఏపీ సహా కొన్ని రాష్ట్రాలు ప్రత్యేక హోదా కోరే అవకాశం ఉంది. వీటన్నింటి నేపథ్యంలో పార్లమెంటు సమావేశాలు హాట్ హాట్గా జరగనున్నాయి.

# విద్యుత్ సంస్థల్లో పదోన్నతులను సమీక్షించాలి

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: విద్యుత్ సంస్థల్లో పదోన్నతులను సమీక్షించాలని ట్రాన్స్ కో, జెన్ కో మరియు తెలంగాణ విద్యుత్ బీసీ, ఓసి ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి డిమాండ్ చేసింది. సోమవారం విద్యుత్ సౌతలో జరిగిన సమావేశంలో తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. విద్యుత్ సంస్థల్లో గత రెండు సంవత్సరాలుగా ఉద్యోగులకు పదోన్నతులు ఇవ్వకుండా జాప్యం జరుగుతోందన్నారు. అందులో భాగంగా 2 జూన్ 2014 తర్వాత ఇచ్చిన అన్ని పదోన్నతులను ఎక్కడైతే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ పర్యవాసనంగా వచ్చే సీనియారిటీచే పదోన్నతులు కల్పించారో అట్టిపదోన్నతులను సమీక్షించి నష్టపోయిన బీసీ, ఓసి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో సాధారణ పరిపాలన శాఖ ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ పోలీస్ డిపార్ట్మెంట్ ఇతర శాఖల్లో ప్రభుత్వ ఆదేశానుసారం గతంలోనే పదోన్నతులను సమీక్షించి నష్టపోయిన బీసీఓసి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించారు కానీ విద్యుత్ సంస్థల్లో గతంలో ఉద్యోగుల విభజనకు సంబంధించి సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ కేసు ఉన్నందువల్ల చేయలేదు డిసెంబర్ 2022లో సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ కేసు మూసివేసినందున విద్యుత్ సంస్థలలో వెంటనే పదోన్నతులను సమీక్షించవలసి ఉంది. వివిధ క్యాడర్లలో సీనియార్టీలను నిర్ధారించని కారణంగా ఒక్క జూనియర్ లైన్మెన్ క్యాడర్లోనే సుమారుగా 3600 మంది ఉద్యోగులకు పదోన్నతి రావాల్సి ఉంది. సమావేశంలో ఐక్య కార్యాచరణ సమితి సీఎండి రోనాల్డ్ రోస్ ను త్వరగా రెండు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అందుకు స్పందిస్తూ సీఎండీ రోనాల్డ్ రోస్ ప్రభుత్వం నుంచి రెండు సమస్యలపై వివరణ రావాల్సి ఉందన్నారు.. ప్రభుత్వం నుండి వివరణలు వచ్చిన తర్వాత రెండు అంశాలను పరిష్కరించి వెంటనే పదోన్నతులు కల్పిస్తామని, ఉద్యోగులకు ఎవరికీ అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఐక్య కార్యాచరణ సమితి తరవున చైర్మన్ కోడెపాక కుమారస్వామి, కన్వీనర్ ముత్యమ వెంకన్న గౌడ్, కో చైర్మన్ ఆర్. సుధాకర్ రెడ్డి కో కన్వీనర్ సి.భాను ప్రకాష్, సంపత్ రెడ్డి, హక్ సాబ్, జీ.బ్రహ్మేంద్రరావు, మారం శ్రీనివాస్, ఎన్ .రాజేందర్, ఏన్ .సదానందం, ఎం.అశోక్ కుమార్, ఏం. విజయకుమార్, పి.యాదగిరి, డాక్టర్ చంద్రుడు, సామల శివాజీ, తదితర నాయకులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన చెవ్వూరి హరికిరణ్



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: వైద్య ఆరోగ్య శాఖ సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేందుకు కృషి చేస్తానని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ చెవ్వూరి హరికిరణ్ తెలిపారు. మంగళగిరి ఎపిఐఐసి టవర్స్ ఐదో ఫ్లోర్ లోని తన ఛాంబర్లో సోమవారం బాధ్యతల స్వీకరించారు. నేషనల్ హెల్త్ మిషన్ పథకాలు మరింత పగడ్బందీగా అమలయ్యేలా కృషి చేస్తానని, క్షేత్ర స్థాయిలో అధికారులు, సిబ్బంది పనితీరు పట్ల నిరంతర పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు. విధుల పట్ల అశ్రద్ధ వహించే వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## ఎస్‌కే యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా బట్టువానిపల్లి వాసి రమేష్ బాబు

● హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: అనంతపురం ఎస్ కే యునివార్సిటీ రిజిష్ట్రార్ గా కళ్యాణదుర్గం మండలం బట్టువానిపల్లి గ్రామానికి చెందిన ఈరమాసి రమేష్ బాబు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం వైస్ ఛాన్సలర్ చేతులు మీదుగా బాధ్యతలు స్వీకరించారు. మారుమూల ప్రాంతంలో జన్మించి ఈ స్థాయికి ఎదగడం చాలా గొప్ప విషయం. కళ్యాణదుర్గం నియోజకవర్గం కె గర్వించదగ్గ విషయం.

## కౌన్సిల్ చైర్మన్ కార్యాలయంలో నూతన ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీలుగా ఇటీవల ఎన్నికైన ఇద్దరు అభ్యర్థులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. సి. రామచంద్రయ్య, పిడుగు హరి ప్రసాద్ లతో శాసన పరిషత్తు చైర్మన్ కొయ్యే మోషేను రాజు తన కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వారికి అభినందనలు తెలువుతూ, శాసన పరిషత్తు నియమ నిబంధనల పుస్తకాలను నూతన ఎమ్మెల్సీలకు చైర్మన్ అందజేశారు. సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర కార్యక్రమం నిర్వహించగా మండలి సభ్యులు పంచుమర్తి అనురాధ, జాయింట్ సెక్రటరీ ఎం. విజయ రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఆసక్తికర ఘటనలకు కేరాఫ్ అసెంబ్లీ

● జగన్‌తో రఘురామ స్నేహ పూర్వక సంభాషణ ● అసెంబ్లీ సమావేశాలకు ప్రతీ రోజూ రావాలని జగన్‌ను కోరిన రఘురామ రాజు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: అసెంబ్లీ సమావేశాలు జరిగే సమయంలో అనేక ఆసక్తికర ఘటనలు చోటు చేసుకుంటాయి. ఇవి ఇక్కడా అక్కడా అని కాకుండా అసెంబ్లీ ప్రాంగణం, పార్టీ కార్యాలయాలు, మీడియా సెంటర్ వద్ద జరుగుతూ ఉంటాయి. ఎన్నికల సమయంలో బద్ద శత్రువుల్లా కొట్లాడుకున్న నేతలు, ఒకరిపై మరొకరు వ్యక్తిగత ధూషణలకు పాల్పడిన వారే వాటన్నింటినీ విస్మరించి స్నేహపూర్వకంగా మాట్లాడుకుంటారు. కుటుంబ సభ్యుల యోగ క్షేమాలు తెలుసుకుంటారు. ఈ తరహా ఘటన సోమవారం అసెంబ్లీ హాలులో చోటుచేసుకుంది. అసెంబ్లీ హాల్‌లో వైసీపీ అధినేత జగన్ భుజంపై చెయ్యి వేసి మరీ రఘురామ కృష్ణరాజు మాట్లాడటం అక్కడున్న వారందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఇద్దరూ అసెంబ్లీలోనే ఉన్నారు కాబట్టి.. మరోసారి వారిద్దరూ ఒకరికొకరు తారస పడ్డారు. తర్వాత కలిసినప్పుడు రోజూ అసెంబ్లీకి రా జగన్ అని రఘురామ కోరారు. రెగ్యులర్ వస్తాను...మీరే చూస్తారుగా అని జగన్ వినమ్రంగా చెప్పారు.

ప్రతిపక్షం లేకపోతే ఎలా అని రఘురామ పేర్కొన్నారు. ఒకరకంగా ప్రతిపక్షం అసెంబ్లీలో ఉంటేనే సమావేశాలు మజాగా ఉంటాయన్నట్టుగా మాట్లాడారు. జగన్ చేతిలో చేయు వేసి మరీ రఘురామ మాట్లాడటం ఆసక్తిని రేకెత్తించింది. అంతటితో రఘురామ ఆగితే బాగానే ఉంటుంది. అసెంబ్లీకి ప్రతిరోజూ వస్తే బాగుంటుందని మరోసారి జగన్‌కు సూచించారు. పైగా అటుగా వెళుతున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను తనకు జగన్ పక్కనే సీటు వేయించాలని రఘురామ కోరారు. తప్పని సరిగా అంటూ లాబీల్లో నవ్వుకుంటూ కేశవ్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. వైసీపీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు అందరూ కూడా రఘురామకు విష్ చేసి వెళ్లడం ఆసక్తికరంగా అనిపించింది.

## ఈ సమావేశాల్లో ఓట్ అన్ అకౌంట్ బడ్జెట్ ఉండదు

● రెండు బిల్లులు, కొన్ని శ్వేత పత్రాల విడుదల
● కొత్త శాసన సభ్యులకు శిక్షణ

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఓట్ అన్ అకౌంట్ బడ్జెన్ ను టీడీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టే అవకాశాలు కనపడటం లేదు. రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ తన ప్రసంగంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరోక్షంగా ప్రస్తావించారు. దీనికి అనుగుణంగానే ఓట్ అన్ అకౌంట్ బడ్జెట్ ను ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశ పెట్టకూడదని టీడీపీ ప్రభుత్వం భావించింది. అయితే నిధుల విడుదల, వ్యయానికి సంబంధించి అర్డినెన్స్ తీసుకువచ్చే దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. మొత్తం ఐదు రోజులపాటు జరగనున్న ఈ అసెంబ్లీ సమావేశాల్లో రెండు బిల్లులను మాత్రమే ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, ఆరోగ్య వర్సిటీ పేరు మార్పు బిల్లు వీటిలో ఉంటాయి.

మరికొన్ని శ్వేత ప్రతాలను సమావేశాల్లో ప్రవేశపెట్టనుంది. అలాగే నలుగురు ప్యానల్ స్పీకర్లను పెట్టుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. వచ్చే సమావేశాల్లోవు కొత్త ఎమ్మెల్యేలకు శిక్షణ ఇస్తామని, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల భవనాలు 80 శాతం పూర్తయ్యాయని, 9 నెలల్లో అవి అందుబాటులోకి వస్తాయని స్పీకర్ తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం,
మిషన్ భగీరథ సర్కిల్, ఖమ్మం
టెండరు ప్రకటన
నిట్ నెం. 5/2024-25, తేదీ: 20-07-2024
గుండాల (M)లోని కాంచనపల్లి G.P., AGHS కాంచనపల్లి మరియు AHS శంబూనిగూడెంకు బల్క్ వాటర్ సరఫరాను మెరుగుపరచడానికి జగ్గు తండా వద్ద 90 KL సంప్ కమ్ పంప్ హౌస్ నిర్మాణంలో వివిధ పనుల కోసం అర్హులైన సివిల్ కాంట్రాక్టర్ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారమ్‌లో బిడ్‌లను ఆహ్వానించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అంచనా వ్యయం: రూ.28.00 లక్షలు https://tender.telangana.gov.in వెబ్‌సైట్‌లో షెడ్యూల్‌లు 26.07.2024 నుండి 09.08.2024 మ॥ 3:00 గంటల వరకు అందుబాటులో ఉంటాయి. వేలంపాటలు 14.08.2024 సా॥ 4.00 గంటలకు తెరవబడతాయి.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, మిషన్ భగీరథ సర్కిల్, ఖమ్మం
DIPR.RO.No.351-DP/CL/Advt/1/2024-25, Dt : 22-07-2024

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
GHMC
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, హయత్ నగర్ సర్కిల్-3
కొటేషన్ నోటీస్
కొటేషన్ నోటీసు నెం.EE/HYTNT/LBNZ/6/2024-25/128, తేదీ: 22-07-2024
**పని పేరు:** ప్రఖ్యాత సంస్థల నుండి సీల్డ్ కొటేషన్లు ఆహ్వానించబడ్డాయి, వీటిని 24-07-2024న లేదా అంతకు ముందు సంతకం చేసిన వారికి అందజేయాలి. కొటేషన్ 24-07-2024 మధ్యాహ్నం 3.00 గంటల వరకు లేదా అంతకు ముందు స్వీకరించబడుతుంది. మరియు అదే మధ్యాహ్నం 3.30 గంటలకు తెరవబడుతుంది. ఇతర వివరాలను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నుండి కార్యాలయ పనివేళల్లో పొందవచ్చు. క్రమ సంఖ్య 1. ఇంజనీర్-ఇన్-ఛార్జ్ సూచనల మేరకు రోడ్ అలైన్‌మెంట్, రేఖాంశ మరియు ట్రాన్స్‌వర్స్ స్థాయిల సర్వే మరియు సమర్పణ. **షరతులు:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, సర్కిల్-3, హయత్‌నగర్, GHMC నందు కొటేషన్లు 24-07-2024 3.00 గంటల వరకు లేదా అంతకు ముందు అందుకోవాలి. మరియు అదే మధ్యాహ్నం 3.30 గంటలకు తెరవబడుతుంది. 2. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హయత్‌నగర్ వారికి ఎటువంటి కారణం చూపకుండా కొటేషన్‌లను రద్దు చేసే హక్కు ఉంది. **అధికారి పేరు మరియు చిరునామా:** శ్రీ రమేష్ బాబు .కె, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హయత్ నగర్ సర్కిల్ - 3, GHMC, హైదరాబాద్.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హయత్‌నగర్ సర్కిల్ - 3, GHMC
DIPR.RO.No.1985-PP/CL/Advt/1/2024-25 , Dt: 22-07-2024

సూర్య
హైదరాబాద్
మంగళవారం
23 జూలై 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

డెభై ఐదు సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో అణు పరీక్షలు, చంద్రయాన్,మంగళయాన్ వంటి ప్రయోగాల ఫలితాలతో శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందిన అగ్రదేశాలకు దీటుగా మనమంతా ఎదిగాం.త్వరలోనే గగనయాన్ ప్రయోగంతో నూతన చరిత్రకు శ్రీకారం చుట్టబోతున్నాం.క్రికెట్ ఆటతో, విన్నూతనమైన సినిమాలతో విశ్వ వేదికలపై మన సత్తాను చాటాం.కానీ మనమంతా ఆందోళన చెందుతూ ఆలోచించాల్సిన విషయం ఏమిటంటే 145 కోట్ల జనాభా కలిగిన అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో మనం సాధించిన నోబెల్ బహుమతులు, ఒలింపిక్ పతకాల సంఖ్య గురించి.దీనికై మేధావులు,ప్రభుత్వాలు,నేటి యువతరం లోతుగా అధ్యయనం చేస్తూ సమగ్రమైన చర్చలతో మన సమస్యలకు పరిష్కారం వెతకాల్సిందే.ఆచరణకై అడుగులు వేయాల్సిందే.జూలై 26

## విశ్వ క్రీడల్లో మనవారు సత్తా చాటాలి..!

నుంచి ఆగస్టు 11 వరకు త్వరలో పారిస్ లో జరగనున్న విశ్వ క్రీడా సంగ్రామం ఒలింపిక్స్ పోటీలకు ఈ సారి మన దేశం నుంచి 117 మంది అథ్లెట్లు మనదేశ త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించడానికి మనందరి ఆశలు, బాధ్యతను మోస్తున్నారు.టోక్యో ఒలింపిక్స్ లో ఏడు పతకాలు సాధించిన మనం ఈసారి డబుల్ డిజిట్ పతకాలపైనే ఆశలు పెట్టుకున్నాం.ఈ ఒలింపిక్స్ పతాక దారులుగా పి.వి సింధు మరియు శరత్ కమల్,చెఫ్ ది మిషన్ గా గగన్ నారంగ్ ముందు నడవనున్నారు.మన దేశ ప్రభుత్వం కూడా ఈ సారి ఈ ఒలింపిక్స్ కోసం "టార్గెట్ ఒలింపిక్ పోడియం" పేరుతో ప్రత్యేక పథకం ప్రారంభించి నైపుణ్యం ,ప్రతిభ గల యువక్రీడాకారులను ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ స్థాయిలో మన ఆటగాళ్ళకు శిక్షణ ఇప్పించారు.విశ్వసమరానికి సిద్ధం చేశారు.ఒకసారి మన ఒలింపిక్స్ పోటీలకు సంబంధించిన చరిత్రను గమనిస్తే అరకొర వసతులతో,ఆకలి బాధలతో వున్న బ్రిటిష్ వారి పరిపాలన కాలంలోనే మన జాతీయ క్రీడ హాకీ లో స్వర్ణయుగం చూశాం.ప్రముఖ దిగ్గజ ఆటగాడు ధ్యాన్ చంద్ హయాంలో వరుసగా 1928,1932,1936 ఒలింపిక్స్ లో మన హాకీ టీం మూడు స్వర్ణాలు గెలిచింది.తర్వాత రాను రాను హాకీ లో మనస్థాయి తగ్గింది. చివరి సారి మళ్ళీ టోక్యో ఒలింపిక్స్ లో హాకీలో కాంస్య పతకం సాధించాం.2008 బీజింగ్ ఒలింపిక్స్ లో షూటింగ్ విభాగంలో అభినవ్ బింద్రా స్వర్ణ పతకపు మెరుపులతో స్ఫూర్తిగా నిలిచాడు.టోక్యో ఒలింపిక్స్ లో జావెలిన్ త్రో విభాగంలో నీరజ్ చోప్రా అథ్లెటిక్స్ చరిత్రలో తొలి పసిడి పతకాన్ని సాధించి నేటి ఆధునిక భారతయువతరానికి ఆదర్శమయ్యాడు.మన తెలుగు అమ్మాయి పి.వి.సింధు బ్యాడ్మింటన్ లో రెండు పతకాలు గెలిచి నేడు స్వర్ణ పతకమే లక్ష్యంగా పారిస్ లో అడుగుపెట్టనుంది.కేవలం లక్షల సంఖ్యలో జనాభా కలిగి,సరైన వసతులు లేకున్నా,ఆకలి,నిరుద్యోగం, నిరక్షరాస్యత వంటి మహమ్మారులతో పోరాడుతున్న ప్రపంచ పటంలో చిన్న చిన్న దేశాల ఆటగాళ్ళు స్వర్ణాలు గెలుస్తున్నారు.జమైకా దేశం తరపున ఉస్సేన్ బోల్ట్ పరుగుపందెంలో పసిడి కాంతులతో చూపిన ప్రతిభ యావత్ ప్రపంచాన్నే ఆశ్చర్యపరిచింది.మన విద్యా వ్యవస్థలో ఆటలు అంతర్భాగం అయినప్పటికీ సరైన మైదానాలు,వసతులు లేక ,సరైన ప్రోత్సాహం అందక కాగితాలకే పరిమితం అయ్యాయి.యువతరం కూడా "ఆటలు మనకు అన్నం పెట్టవు కదా..!"అనే ధోరణిలో బ్రతుకాటలో ఉద్యోగవేటలో జీవితాలను నెట్టుకొస్తున్నారు.ఇక ప్రతిభ, నైపుణ్యాలను కలిగి వున్న యువతను ప్రోత్సాహించాల్సిన ప్రభుత్వాలు రాజకీయంతో ఆటలు ఆడిస్తున్నారు.రెజ్లింగ్ సంఘంలో తలెత్తిన వివాదాలు మనం చూశాం.ఏదేమైనా ఆటల్లో మనదేశం రాణించాలంటే మన ఆలోచనలు,విద్యా సంస్థల దృక్పథాలు,ప్రభుత్వాల విధానాలు ఇలాంటివి చాలా మారాల్సిందే.మనమంతా మార్చుకోవాల్సిందే. ప్రతిభా నైపుణ్యాలు కలిగిన ఆటగాళ్ళకు అవార్డులతో పాటు, ఆర్థికసాయం అందించి జీవన భరోసా కలుగజేస్తే అప్పుడే మళ్ళీ మనం ఒలింపిక్స్ లాంటి పోటీల్లో అగ్రదేశాలకు దీటుగా ఎదగగలం.ఎన్ని సమస్యలు, సవాళ్లు మన ముందు వున్న ఇప్పుడు మన దేశం నుంచి పారిస్ కు వెళ్తున్న క్రీడాకారులకు మనమంతా నైతిక మద్దతు, ప్రోత్సాహం అందిద్దాం.రెజ్లింగ్,హాకీ, షూటింగ్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, బాక్సింగ్, టేబుల్ టెన్నిస్, గుర్రపుస్వారీ,గోల్ఫ్ విభాగాల్లో ఈసారి మనం పతకాల రేసులో వున్నాం.పి.వి.సింధు, మీరాబాయి చాను,నీరజ్ చోప్రా తదితరులు మళ్ళీ మన ఆశలకు సజీవ ప్రాణం పోస్తారు.ఈ ఒలింపిక్స్ లో మన తెలుగు రాష్ట్రాల నుంచి 8 మంది క్రీడాకారులు పాల్గొననున్నారు.నిఖిత్ జరీన్,ఆకుల శ్రీజ,ఇషా సింగ్ , పి.వి సింధు,సాత్విక్,జ్యోతియర్రాజు,దండిజ్యోతికశ్రీ, బొమ్మ దేవర ధీరజ్ లు ఒత్తిడి అధిగమిస్తూ చివరివరకు పోరాడి తమ పతకాల వెలుగుతో మన త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించాలని మనమంతా ఆశిద్దాం.విఖ్యాత భారతీయ తత్వవేత్త స్వామి వివేకానంద అన్నట్లు ,"శారీరక మానసిక ధృడత్వం గల భారతాన్ని విద్యాలయాల్లో,మైదానాల్లో నిర్మించగలం"పుట్ బాల్ వంటి ఆటల్లో త్వరలోనే మనం పురోగతి సాదిద్దాం.రంగం ఏదైనా ఈ ప్రపంచానికి భారతదేశం దిక్సూచి కావాలి. క్ దే ఇండియా.ఆల్ ది బెస్ట్ .

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ : suryaeditpage@gmail.com**

**SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.**

# నీవు నేర్పిన విద్యయే నీరజాక్షా అన్నది మర్చిపోతే ఎలా సామీ?

● 50 రోజులు కాకముందే శాంతి భద్రతలు క్షీణించాయా? ● ఎవరి స్థాయిలో వాళ్లు రెడ్బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని విమర్శలు ● హింస, విధ్వంసం, అరాచకం, అన్యాయం, అక్రమం, అవినీతి లపై మాట్లాడటం ఓ వింత ● ఐదేళ్లు రాష్ట్రాన్ని రావణ కాష్టం చేసి గతాన్ని మరచి గగ్గోలు పెట్టడానికి సిగ్గు లేదా? ● నోట్లో వేలుపెట్టినా కొరకలేరు.. బుద్ధిమంతులు అంటూ నేరగాళ్లని వెనకేసుకు రావటమేంటి?

నీరుకొండ ప్రసాద్.
9849625610




రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని, ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని, లా అండ్ ఆర్డర్ అన్నది ఎక్కడా కనిపించడంలేదని, రాజ్యాంగ వ్యవస్థలు కుప్పకూలాయని, రాష్ట్రంలో అత్యంత భయానక వాతావరణం నెలకొన్నదని, ప్రజాస్వామ్య ప్రభుత్వ ఆనవాళ్లు కనిపించడం లేదని,వైయస్సార్సీపీని అణగదొక్కాలన్న కోణంలో దారుణాలకు పాల్పడుతున్నారని. ఆంధ్రప్రదేశ్ అంటే హత్యలు, అత్యాచారాలు, రాజకీయ కక్షలతో చేస్తున్న దాడులు, విధ్వంసాలకు చిరునామాగా మారిపోయిందని, ముఖ్యమంత్రి సహా బాధ్యతతో వ్యవహరించాల్సిన వ్యక్తులు రాజకీయ దురుద్దేశాలతో వెనకుండి ఇలాంటి దారుణాలను ప్రోత్సహిస్తున్నారని, ఎవరి స్థాయిలో వాళ్లు రెడ్బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ, పోలీసు సహా యంత్రాంగాలన్నింటినీ నిర్వీర్యం చేశారంటూ మాజీ సియం జగన్ రెడ్డి గగ్గోలు పెట్టడం చూసి గురివిందలు సిగ్గుపడుతున్నాయి. హింస, విధ్వంసం, అరాచకం, అన్యాయం, అక్రమం, అవినీతి గురించి జగన్ మాట్లాడుతుంటే వినడానికే రోత గా వుంది. ఎన్నికల్లో కని,విని ఎరుగని విధంగా ప్రజలు కర్రు కాల్చి వాతలు పెట్టడంతో దిక్కు తోచక దిక్కుమాలిన అబద్దపు ప్రచారాలతో రాష్ట్రంలో ఎక్కడ ఏం జరిగినా హత్యా రాజకీయాలంటూ ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారు జగన్ రెడ్డి. శవాలతో రాజకీయాలు చేసే మీ విష సంస్కృతికి ప్రజలు ఇచ్చిన తీర్పే మొన్నటి గుణపాఠం అని ఇంకా అర్థం చేసుకోలేక పోవడం అది మీకర్మకి వదిలెయ్యడం తప్ప చేసేది ఏమి లేదు. మీ ఉడత హెచ్చరికలకు భయపడే ప్రభుత్వం కాదు రాష్ట్రంలో వున్నది. ప్రజల, మాన ప్రాణాలకు,ఆస్తులకు జవాబుదారీగా ఉండే ప్రజా ప్రభుత్వం రాష్ట్రం లో వున్నది. ఐదేళ్లు రాష్ట్రాన్ని రావణ కాష్టం చేసి గతాన్ని మరచి గగ్గోలు పెట్టడానికి సిగ్గు అనిపించడం లేదా జగన్ రెడ్డి? ఈ రాష్ట్రం మా జాగీరు. మా ఇష్టం వచ్చినట్లు చేస్తాం. అడగటానికి మీరెవరు?అన్న విధంగా పరిపాలన సాగించింది మరచి పోయారా? పాపం పండినప్పుడు ఎవరైనా అనుభవించక తప్పదు. జగన్ రెడ్డి తాను చేసిన పాపాలకు పచ్చాత్తాపం చెందవలసింది పోయి ఇతరులను నిందించడం వలన ప్రయోజనం ఉండదు. నీవు నేర్పిన విద్యయే నీర జాక్ష అని,చేయాల్సిన అరాచకం,అకృత్యాలు,దాడులు వేధింపులు, అక్రమ కేసులతో ప్రతి పక్షాన్ని ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువులు నీళ్లు తాగించిన జగన్ రెడ్డి కి నేడు ధర్మా,ధర్మాల గురించి వాపోయే అర్హత ఉన్నదా?

వాస్తవానికి రాష్ట్రంలో శాంతి భద్రతలకు కలిగిన భంగం ఏమిలేదు. జగన్ రెడ్డి ప్రస్తావిస్తున్నహత్యలు, దాడులు గ్రామాల్లో నెలకొన్న వైష్యమ్యాల వల్ల జరుగుతున్నవే.అధికారం లో ఏ పార్టీ ప్రభుత్వాలు ఉన్నా స్థానిక కక్షల మూలంగా ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉంటాయి. స్థానిక గొడవలు కారణంగా జరిగిన సంఘటనలు చూపెట్టి రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం కలిగిందని జగన్ రెడ్డి ప్రధానికి లేఖ రాయడం సిగ్గుచేటు. అధికారం కోల్పోయి కన్ను పొడుచుకొన్నా కనపడని గాఢాంధకారంలో చిక్కుకొన్నజగన్ రెడ్డి దిక్కుతోచక దిక్కు మాలిన లేఖలు రాస్తున్నాడు. దెయ్యాలు వేదాలు వల్లించడం అంటే ఇదే. వైసీపీ కార్యకర్తలపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని, రాష్ట్రంలో శాంతిభద్రతలు కుప్పకూలిపోయినట్టుగా జగన్ శోకాలు పెట్టడం ఆశ్చర్యంగా ఉంది. అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ ప్రత్యర్థులను ఎలా వేధించింది అధికారం కోల్పోయిన నెల రోజులకే మరచి పోతే ఎలా జగన్ రెడ్డి ? రాజ్యం వీరభోజ్యం అన్నట్టుగా చెలరేగిపోయిన నీవు నేడు ప్రజాస్వామ్యం ఎక్కడ అంటూ రోదించడం రోతగా లేదా జగన్ రెడ్డి? శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు నీ వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడానికి కారణం నీవు కాదా జగన్ రెడ్డి? ఆయన ఆత్మహత్య చేసుకున్నాక ఆయన కేసులను అటకెక్కించింది నీవు కాదా జగన్ రెడ్డి? కరోనా సమయంలో మాస్కు సరఫరా చేయడం లేదని ప్రశ్నించినందుకు ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ సుధాకర్ను వేధించి ఆయన చావుకు కారణం నీ ప్రభుత్వం కారణం కాదా జగన్ రెడ్డి ? డాక్టర్ సుధాకర్ ను పిచ్చివాడిగా చిత్రించి నడిరోడ్డుపై పోలీసులతో కొట్టించింది నీవు కాదా జగన్ రెడ్డి ? రంగనాయకమ్మ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏదో పోస్ట్ పెట్టిందని చెప్పి పోలీసులతో వేధించడంతో తట్టుకోలేక ఆమె హైదరాబాద్కు వలస వెళ్లడానికి కారణం నీవు కాదా? ధర్మో రక్షతి రక్షితః అంటారు. నీవు ధర్మబద్ధంగా వ్యవహరిస్తే, ఇతరులు కూడా ధర్మబద్ధంగా వ్యవహరించాలని కోరవచ్చు.కానీ అడుగడుగునా అధికార దుర్వినియోగానికి పాల్పడిన నీవు నేడు అన్యాయం, అక్రమం అని శోకాలు పెట్టడమేమిటి జగన్ రెడ్డి ? జగన్ నాయకత్వాన్ని ధిక్కరించి విమర్శలు చేసిన సొంత పార్టీ ఎంపీ రఘురామకృష్ణ రాజును పోలీసులు తీసుకెళ్లి అరికాళ్లు పగిలేలా కొట్టడానికి నీవు కారణం కాదా జగన్ రెడ్డి? సీఐడీ విభాగాన్నినీ కిరాయి మూకగా మార్చి తప్పుడు కేసులు పెట్టించడాన్ని ఎలా సమర్థించుకుంటావు జగన్రెడ్డి ?ఇది నీవు నేర్పిన విద్యయే నీరజాక్షా అన్న నానుడిని మర్చిపోతే ఎలా జగన్ రెడ్డి? శాసనసభ్యులు,మంత్రులు ప్రతిపక్ష నేత చంద్రబాబు వయసుకు కూడా గౌరవం ఇవ్వకుండా బహిరంగంగా వాడూ వీడూ అంటూ ఇష్టాను సారం దూషించినప్పుడు ముఖ్యమంత్రిగా నీవు మౌనంగా ఉండిపోవడం ఏ నీతి జగన్ రెడ్డి? అధికారం కోల్పోయిన పార్టీలు ఆత్మ విమర్శ చేసుకోవడం సహజం. జగన్మోహన్రెడ్డి మాత్రం ఆత్మ విమర్శకు సిద్ధపడకపోగా పరనిందకు తెగబడుతున్నారు. రాజకీయ ప్రత్యర్థులను ఎన్ని విధాలుగా వేధించవచ్చో చేసి చూపించిన జగన్మోహన్రెడ్డిని మించిన దురాగతాలను గతంలో మరెవరూ చేయలేదు. ఆత్మస్తుతి, పరనింద వల్ల ప్రయోజనం లేదు. ఎన్నికల ఫలితాల అనంతరం జరుగుతున్న చిన్న,చిన్న సంఘటనలను భూతద్దంలో చూపినంత మాత్రానా ఏమి ప్రయోజనం ఉండదు. అయిదేళ్ల నీ పాలనలో జరిగిన దురాగతాలను ప్రజలు ఎప్పటికీ మరచిపోలేరు. ఎన్నికల్లో ఓడిపోయిన జగన్మోహన్రెడ్డికి వంచనతో కూడిన కపట రాజకీయాలు చెయ్యడం వెన్నతో పెట్టిన విద్య. పల్నాడులో పాత కక్షలతో జరిగిన హత్యను రాజకీయం చేయడం కోసం వినుకొండకు వెళ్లాడుజగన్ రెడ్డి . ఐదేళ్లు ప్రజల్లోకి రాని వ్యక్తి నేడు శవం కనిపించగానే వాలిపోవడం జగన్రెడ్డి పైశాచికత్వానికి నిదర్శనం. ఇదే పల్నాడులో బీసీ బిడ్డ తోట చంద్రయ్యను వైసీపీ నేతలు నడిరోడ్డుపై పీక కోసి చంపారు. కంచర్ల జల్లయ్యను రాళ్లతో కొట్టి చంపేశారు. వందలాది మందిని హతమార్చారు. చివరికి ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, బొండా ఉమ, హైకోర్టు లాయర్ పారా కిశోర్పై హత్యాయత్నం చేసినా. ఎమ్మెల్సీ అనంత బాబు డ్రైవర్ ను చంపేసి డోరుడెలివరీ చేసినా,కర్నూలులో ముస్లిం కుటుంబం అంతా రైలు కింద పడి ఆత్మహత్య చేసుకొన్నా నోరు మెదపని జగన్ రెడ్డి శవరాభందులా శవాలపై వాలి శవరాజకీయాలు చేస్తున్నారు. నీవు ఏమి చేసినా నిన్ను మరోసారి నమ్మడానికి సిద్దంగా లేరు ప్రజలు.నీది ముగిసిన చరిత్ర అని గుర్తు పెట్టుకో. అయిదేళ్లుగా ఆంధ్రప్రదేశ్ అశాంతి,అలజడులతో అట్టుడుకి పోయింది. విషంలో పుట్టిన పురుగుకి విషమే ఆహారం అయినట్లు అరాచకుడికి అధికారం ఇస్తే అరాచకంతోనే రాజ్యమేలారు. తమ తప్పులు ఎత్తి చూపే మీడియా ఉండకూడదు. తమను ప్రశ్నించే ప్రతిపక్షాలు ఉండ కూడదు అన్న విధంగా ఆంక్షలు విధించే పాపకార్యానికి పూనుకొన్నది మీరుకాదా? ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు పై రాళ్ళ దాడులు చెయ్యడం,తప్పుడు కేసులు పెట్టడం వంటి వికృతాలకు పాల్పడింది నీ ప్రభుత్వం కాదా జగన్ రెడ్డి? చంద్రబాబు పై వైసిపి నాయకులు,కార్యకర్తలు క్రూరంగా దాడులకు దిగుతున్నా అరాచకంగా వ్యవహరిస్తున్నానీవు ఏనాడన్నా నోరు మెదిపావా జగన్ రెడ్డి?భద్రత కల్పించాల్సిన ప్రభుత్వం చంద్రబాబు పర్యటనలను అడుగడుగునా అడ్డుకొంటు దాడులకు దిగింది వాస్తవం కాదా? జెడ్ ప్లస్ కేటగిరీ సెక్యూరిటీ ఉన్న చంద్రబాబు కాన్వాయ్ పై ఎక్కడికి వెళ్లినా వైసిపి నాయకులు,కార్యకర్తలు అనేక సార్లు రాళ్ళ దాడులు చేశారు. ఎన్ ఎస్ జి కమెండోలు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు అడ్డుపెట్టి ఆయనను రక్షించడం జరిగింది నిజం కాదా జగన్ రెడ్డి? చంద్రబాబు కాన్వాయ్ పై రాళ్లు వేసినా పోలీసులు పట్టించుకోలేదు. యర్రగొండపాలెంలో చంద్రబాబు కాన్వాయ్ పై రాళ్ల దాడి జరిగినప్పుడు ఓ వృద్ధుడు గాయపడ్డి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది,అక్కడే రాళ్లదాడిలో చంద్రబాబు భద్రతా సిబ్బంది ఎన్ ఎస్ జి కమెండో కి రాయి తగిలి తలకు గాయమైంది. నందిగామలో చంద్రబాబు రోడ్డు షో చేస్తుండగా రాళ్లదాడి జరిగింది.సి ఎస్ ఓ మధు అడ్డుగా నిలబడి చంద్రబాబును కాపాడారు.అప్పుడు తలకి రాయి తగిలి సీఎస్ఓ మధు తలకి బలమైన గాయ మైంది.తర్వాత పుంగనూరులోను,అంగళ్లలోనూ వైసిపి కార్యకర్తలు చంద్రబాబు పై రాళ్ల దాడి చేశారు.ఎన్ ఎస్ జి కమెండోలు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు అడ్డుపెట్టి చంద్రబాబును అనేక సార్లు ఎన్ ఎస్ జి కమెండోలు ఆయనను రక్షించడం జరిగింది.రాజధాని ప్రాంతం అమరావతిలో రైతుల దీక్షకు మద్దతు తెలిపెందుకు బయలుదేరిన చంద్రబాబు కాన్వాయి పై వైసిపి కార్యకర్తలు రాళ్లు,చెప్పులతో దాడి చేసారు.ఎమ్మెల్యే జోగిరమేష్ వందల మంది గుండాలతో చంద్రబాబు ఇంటి పై రాడ్డులతో,కర్రలతో దాడి చేశారు. తర్వాత సొంత నియోజక వర్గం కుప్పంలో చంద్రబాబు పర్యటన అడుగడునా అడ్డుకున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారు. తూర్పు గోదావరి జిల్లా అనపర్తి లో చంద్రబాబు పర్యటనకు పోలీసులే అనుమతి ఇచ్చి ముఖ్యమంత్రి ఆదేశాలతో రద్దు చేసారు.శాంతి భద్రతలను కాపాడాల్సిన ప్రతిపక్ష నేత పై అనేక సార్లు రాళ్లు వేయించారు.14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా పని చేసి,ప్రస్తుత ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా చంద్రబాబు రాష్ట్రంలో పర్యటించే హక్కులేదన్నట్లు వ్యవహరించారు?ఎన్ ఎస్ జి భద్రతలో,ప్రజల,పోలీసుల మధ్య వున్నప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు పైనే హత్యాయత్నం చేసిన వైసిపి నాయకులే చంద్రబాబు హత్యాయత్నం చేశారని కేసుపెట్టారు. కావునా వీటి అన్నిటికి సమాధానం చెప్పిన తర్వాత ఇప్పుడు రాష్ట్రంలో జరిగిన చిన్న సంఘటనల మీద జగన్ రెడ్డి మాట్లాడితే అర్ధవంతంగా ఉంటుంది తప్ప తాను ఏదో పవిత్రంగా పరిపాలన చేసాను,నేను నోట్లో వేలుపెట్టినా కొరకలెను. నేను బుద్ధిమంతుడును అంటూ ఎన్ని సొల్లు కబుర్లు చెప్పినా ఫలితం ఉండదు. ఇప్పటికే సియం చంద్రబాబు కక్ష సాధింపు చర్యలకు,దాడులకు దిగవద్దని నాయకులకు,కార్యకర్తలను హెచ్చరించిన విషయం జగన్ రెడ్డి తెలుసుకోవాలి. నీ లాగా చంద్రబాబు వ్యవహరించి ఉంటే ఇప్పటి కే నీవు,నీ పార్టీ ఎక్కడో ఉండేదని జగన్ గుర్తుపెట్టుకోవాలి.

# నిరుద్యోగమే... ఉద్యోగమా..?

● ప్రపంచంలోని అన్ని దేశాలలో ప్రధాన సమస్య ఇదే ● అభివృద్ధి చెందుతున్న దేశాల్లో కూడా అతి పెద్ద సమస్య ● నిరుద్యోగంతోనే కొందరు నక్సల్స్ గా, సంఘ ద్రోహులుగా మారుతున్నారన్నది వాస్తవం ● పేపర్ లీకేజీలు, పరీక్ష నిర్వహణ లోపం నిరుద్యోగుల్లో మరింత అసంతృప్తి ● ఇంత టెక్నాలజీ కాలంలో ఇంకా నిరుద్యోగం అంటు ఆందోళనలు

పట్ట.హరిప్రసాద్
హైదరాబాద్




నిరుద్యోగం... ఇది దేశంలోనే కాదు ప్రపంచంలోనే పెద్ద సమస్య. సమస్యల్లో ప్రథమ స్థానం సంపాదించుకున్నది కూడా నిరుద్యోగమే. ముందు, ప్రస్తుతం, భవిష్యత్తులో గానీ ఈ నిరుద్యోగ సమస్య వదిలే పరిస్థితి కనిపించడం లేదు. అందరినీ వేధిస్తున్న సమస్య ఇది.. పని చేసే వయసు, కోరిక, సామర్థ్యం ఉండి కూడా పని దొరకకపోవడమే నిరుద్యోగం. అలా అని సామర్థ్యం ఉండి పని చేయాలని ఆలోచన ఉండి, అంగవైకల్యంతో ఉన్నవారు నిరుద్యోగులు మాత్రం కాదు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో కూడా నిరుద్యోగం సమస్యగానే మారిపోయింది. నిరుద్యోగం అనేది సమస్యకే ఒక పెద్ద సమస్య. నిరుద్యోగం వల్ల కొందరు నక్సల్స్ గా, సంఘ ద్రోహులుగా మారుతున్నారనేది వాదన. అయితే నీళ్లు, నిధులు, నియామకాలతో ఏర్పడిన రాష్ట్రంలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నియామకాలపై పట్టించుకునే పరిస్థితి కనిపించలేదు. నీళ్లు ఇచ్చారు నిధులు కోసం పాటు పడ్డారు కానీ కొత్త ఉద్యోగాలు, నిరుద్యోగం కట్టడి ప్రయత్నాలు ఏమాత్రం చేయలేదు. ప్రతి రాజకీయ పార్టీకి నిరుద్యోగం మెయిన్ ఎజెండా అయిపోయింది. ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీలతో అధికారంలోకి వచ్చిన పార్టీలు కూడా ఉన్నాయి. నిరుద్యోగులకు ఉద్యోగ మంత్రం ప్రతి రాజకీయ పార్టీ వదులుతూనే ఉంది. అయితే బిఆర్ఎస్ పై నిరుద్యోగులకు నమ్మకం సన్నగిల్లింది. ఉద్యోగాల విషయంలో బిఆర్ఎస్ నోటిఫికేషన్ విడుదల చేసింది కానీ... పేపర్ లీకేజీలు, పరీక్ష నిర్వహణ లోపం నిరుద్యోగుల్లో మరింత అసంతృప్తిని పెంచింది. బిఆర్ఎస్ తీరుపై బీజేపీ, కాంగ్రెస్, వైయస్సార్ టిపితో పాటు అన్ని రాజకీయ, సంఘాల నేతలు విమర్శించారు. కొన్ని పార్టీలు అయితే నిరుద్యోగుల కోసం మార్చ్ లు కూడా చేశాయి. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో విఫలం, కొత్త ఉద్యోగాలు సృష్టించకుండా మోసం చేసిందని ప్రతిపక్ష పార్టీలు లేవనెత్తాయి. ఎన్నికల్లో అన్ని పార్టీలు ప్రధాన ఎజెండే నిరుద్యోగం కావడంతో ఇక నిరుద్యోగులకి పార్టీలు అండగా ఉంటాయని ధైర్యం తోడైంది. అందులో భాగంగానే కాంగ్రెస్ అగ్రనేతలు డిక్లరేషన్ ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ ప్రకటనలు చేశారు. దీంతో నిరుద్యోగులు అనుబంధ సంఘాలతో కలిసి గ్రామాలకు వెళ్లి నిరుద్యోగులను, చదువుకున్న వారికి డిక్లరేషన్ వివరించారు. బిఆర్ఎస్ నిరుద్యోగులు పట్ల వ్యవహరిస్తున్న తీరును పబ్లిక్ కి అర్థమయ్యేలా చేశారు. అయితే బీఆర్ఎస్ సర్కార్ మనకి నీళ్లు, నిధులు, పెన్షన్లు ఇస్తోంది. కానీ అది మనకు ముఖ్యం కాదు. మన ఉద్యోగాలు మనకు రావడమే ముఖ్యం అని నిరుద్యోగులు విస్తృత ప్రచారం చేశారు. ధర్నాలు నిరసనలతో విసిగిపోయాం ఇక ఉద్యోగాలు సాధనే మన లక్ష్యం అని నిర్ణయించుకున్నారు. 2 లక్షల ఉద్యోగాలు ప్రకటించిన కాంగ్రెస్ ను అధికారంలోకి తేవడంలో కీలకమయ్యారు. అయితే ఇక్కడ సీన్ మళ్లీ రిపీట్ అయింది. కాంగ్రెస్ హామీల్లో భాగంగా గ్రూప్ పోస్టులు పెంచి, డీఎస్సీ వాయిదా వేయాలని నిరుద్యోగులు కోరుతున్నారు. గత ప్రభుత్వం అలసత్వం చేసింది... ఈ ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోతే యువత నిరుద్యోగులుగా ఉండిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదు. ఏ ధర్నాలు, ఆందోళనలు చేయకూడదు అని అనుకున్నామో... మళ్లీ అవే ధర్నాలు అవే ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి రావడం బాధగా ఉందంటున్నారు. అసలు నిరుద్యోగమే ఉద్యోగంగా, ధర్నాలు- నిరసనలు చేయడమే మా పనిగా అయిపోయింది. మళ్లీ దీనిపై ప్రతిపక్షాలు మా సమస్యను తీర్చాలని మొక్కుబడిగా చెప్తున్నారు గానీ సమస్యలకు పరిష్కారం మాత్రం వచ్చేలా చూడటం లేదు. మళ్ళీ వాళ్ళ అధికారానికి మేము ఏ విధంగా ఉపయోగపడతామో అన్న ఆలోచన చేస్తున్నారు.

నిరుద్యోగులు అంటే ఈజీగా మోసం చేయొచ్చు.. అధికారంలోకి రాకముందు హామీ ఇచ్చి.. తరువాత మభ్యపెడితే సరిపోతుందిలే అన్న భావనతో రాజకీయ పార్టీలు ఉన్నాయి. ప్రముఖ విద్యావేత్తలు, ప్రొఫెసర్లు కూడా జరిగిన అంశంపై మాట్లాడుతున్నారు. చదువుకున్న వారు సులభంగా మోసపోవడం బాధాకరమని అంటున్నారు. గత ప్రభుత్వం ఉద్యోగాల ప్రకటన చేసి.. పరీక్ష నిర్వహణ లోపం రావడం ఒక ఘటన అయితే.. డిక్లరేషన్ పేరుతో ఇప్పటి ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేయడం మరోచరిత్ర అంటున్నారు. మా న్యాయమైన పోరాటాన్ని ప్రభుత్వం బురదజల్లే ప్రయత్నం చేయడం ఎంతవరకు సబబు అని నిరుద్యోగులు అడుగుతున్నారు. డిక్లరేషన్ ను నమ్మి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించినా ఎలాంటి ఫలితం రాలేదని వాపోతున్నారు. ప్రశ్నిస్తే గత ప్రభుత్వ మాదిరిగానే ఈ ప్రభుత్వము కూడా మమ్మల్ని జైల్లో పెడుతున్నారు, ఉగ్రవాదులుగా చిత్రీకరిస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదని నిరుద్యోగులు మండిపడుతున్నారు...

నిరుద్యోగుల గోసను చూసి కొందరు మేధావులు, విద్యావంతులు పలు రకాలుగా మాట్లాడుతున్నారు. ఇంత టెక్నాలజీ కాలంలో ఇంకా నిరుద్యోగం అంటూ ప్రభుత్వాలు వస్తున్నాయంటే... చదువుకున్న నిరుద్యోగులదే తప్పు అంటున్నారు మేధావులు. పార్టీలు పదవిలోకి రావడం కోసం నిరుద్యోగులను అడ్డం పెట్టుకోవడం కామన్ అయిపోయిందని అంటున్నారు విద్యావంతులు. నిరుద్యోగులు ఎందుకు పరిశీలన చేసుకోవడం లేదు. గత ప్రభుత్వంలోని తప్పులు ఇప్పటి ప్రభుత్వం లో కూడా రిపీట్ అవుతుంది. అసలు ప్రభుత్వ లక్ష్యం ఏంటి? ఆ ప్రభుత్వం తీస్తున్న ఉద్యోగాల్లో నిజమెంత? రెండు లక్షలు ఉద్యోగాలు ఉన్నాయా... ? ఉంటే చూపించాలి ? లేకపోతే ఎలా ఇస్తామనుకుంటున్నారు? అనే దానిపై నిరుద్యోగులకు స్పష్టత అవసరం ఎంతైనా ఉందని విద్యావంతులు చెబుతున్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగమే ఉద్యోగం.... ధర్నాలు, ఆందోళనలే వాళ్ళ పని అన్నట్లుగా పార్టీల వ్యవహార తీరును నిరుద్యోగులు తెలుసుకోలేకపోతున్నారని విద్యావంతులు చెబుతున్నారు. ఉద్యోగ భర్తీ విషయంలో ప్రభుత్వాలు కాలయాపన చేసి నిరుద్యోగితను పరోక్షంగా పెంచే ప్రయత్నాలు చేస్తున్నాయి. దీన్ని నిరుద్యోగులు ఎదుర్కొనే పరిస్థితి లేదు రాదని అంటున్నారు. ఇక నిరుద్యోగం పెరిగిందా? తగ్గిందా ? ఎంత శాతం ఉంది? అనేది పక్కన పెడితే... అసలు నిరుద్యోగం అంటే ఉద్యోగం లేకపోవడం మాత్రమే. అంతేగాని అంతా కోల్పోయామని కాదు. చదువుకు అనుగుణంగా మన ఉద్యోగాలను మనమే క్రియేట్ చేసుకునేలా ఈ టెక్నాలజీ కాలంలో చాలా అవకాశాలు ఉన్నాయి అలాంటి అవకాశాన్ని అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదిగిన వారు ఉన్నారు. ఇదే నిరుద్యోగితపై ఉద్యోగంలో ఉంటూ ఫైట్ చేసేవాళ్ళు చాలామంది ఉన్నారు. నిరుద్యోగులు ప్రభుత్వాలపై ఎంతకాలం ఆధారపడి పోరాటం చేసినా కాలం పోతుందే తప్ప ప్రభుత్వాల తీరులో ఏమాత్రం మార్పు ఉండదు. మనదేశంలోనే వ్యక్తులు కొందరు పక్క దేశాలకు వెళ్లి అక్కడ తమ సామర్థ్యాన్ని నిరూపించుకొని సంతోషంగానే ఉన్నారు. వాళ్ళు ఏ ప్రభుత్వ ఉద్యోగులపై ఆధారపడలేదు. ఉద్యోగుల కోసం ఎదురు చూసి సమయాన్ని వదులుకోలేదు.. ఇప్పటి పరిస్థితుల్లో మనకున్న సామర్థ్యం తో ఏదో ఒక పని చేసుకుంటూ ప్రభుత్వ ఉద్యోగాలపై సమయాన్ని కేటాయించి పోరాటం చేస్తే కచ్చితంగా ఫలితం అనేది ఉంటుందని చెప్తున్నారు విద్యావంతులు. ఇది చాలా ముఖ్యమైన విషయం ఒకపక్క ఆర్థిక పరిస్థితులు చక్కగా ఉంటాయి... మరో పక్క నిరుద్యోగితపై ఉద్యోగం చేస్తూనే పోరాటం చేసే అవకాశం ఉంటుంది . ఇలా చేస్తే కొంతకాలానికి ప్రభుత్వాలు రాజకీయ పార్టీలు నిరుద్యోగిత అంటే జాగ్రత్తగా ఉండాలనే భయము వాళ్ళల్లో కలుగుతుందని చెప్తున్నారు. నిరుద్యోగుల కోసం మోసపూరిత హామీలు, అధికారంలోకి వచ్చాక మాట మార్చడం లాంటి విధానాలు పై కొంత మేరకు ఆలోచన చేసే పరిస్థితి ప్రభుత్వాలకు రాజకీయ పార్టీలకు వస్తుందని ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం ఉద్యోగాల విషయంలో జరిగిన విధానాలు తెలిసి కూడా ఇప్పుడు ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామంటుంటే... నిజంగా 2 లక్షలు ఉద్యోగాలు ఉన్నాయా ఉంటే బయట పెట్టాలి. ఒకవేళ 2 లక్షలు ఉద్యోగాలు ఎలా భర్తీ చేస్తారో చెప్పాలని డిమాండ్ చేయాలి. పరిశీలన, స్పష్టత తర్వాతే ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ఆధారపడితే బాగుంటుంది...లేదంటే ఇలానే మోసపోవాల్సి వస్తుందనీ ప్రముఖులు విద్యావేత్తలు, మేధావులు తోపాటు ఇతర దేశాల లో ఉన్నతమైన స్థాయిలో ఉన్న వాళ్ళు కూడా చెబుతున్నారు. ఇక నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలపై ఆధారపడడం తగ్గించి వాళ్ళ నైపుణ్యాల్ని నమ్ముకుంటే మాత్రం మోసానికి గురి కాకుండా ఉండగలుగుతాం. అలాగే ప్రభుత్వాలు ఒక అడుగు వెనకేసి నిరుద్యోగిత కట్టడిపై ముందుకు వచ్చే పరిస్థితి ఉంటుందనే భావన.

# కార్పొరేట్ వైద్యానికి చికిత్స అవసరం



మనదేశంలో వైద్యున్ని దేవుడుతో సమానంగా భావిస్తాం. మంచి వైద్యుడు దేవుడే..! వారి వ్యక్తిగత జీవితాన్ని కూడా వదులుకొని వారికి ఎన్ని బాధలు ఉన్నా సరే రోగుల ప్రాణాలను కాపాడుతారు. కరోనా సమయంలో వారి ప్రాణాలను ఫణంగా పెట్టి ఎంతో మంది విలువైన ప్రాణాలను కాపాడే వైద్యులను మనం చూశాం. కొంత మంది వైద్యులు ఈ క్రతువులో అశువులు బాసారు కూడా. అందుకే వైద్యో నారాయణ హరి అని అంటారు. ఇలాంటి వైద్యులతోబాటుగా వారిని కన్న తల్లిదండ్రులకు, వారికి సంస్కారవంతమైన విద్యనందించిన గురువులకు పాదాభివందనాలు. కానీ కొంత మంది వైద్యులు మానవత్వాన్ని మరిచి ప్రవర్తిస్తున్నారు. వీరి వలన మొత్తం వైద్య వ్యవస్థే కళంకిత పాలవుతుంది.

**కార్పొరేట్ అనైతికత:** ఎప్పుడైతే వైద్యరంగం కార్పోరేట్ అయిందో అప్పటి నుండి వైద్యం ఖరీదుగా మారింది. అవసరం ఉన్నా లేకపోయినా వ్యాధి నిర్ధారణా పరీక్షల పేరిట రోగుల నుండి డబ్బులను దోచుకుంటున్నారు. ల్యాబ్ మొదలు మెడికల్ స్టోర్ వరకూ కమీషన్లకు కక్కుర్తిపడి జలగలలా రక్తాన్ని పీల్చేస్తున్నారు. అధిక కమీషన్ల కోసం వారికి నచ్చిన ల్యాబ్లలో అవసరమైన వాటి కంటే ఎక్కువ పరీక్షలను చేయిస్తున్నారు. చౌకైన, నాణ్యమైన మందులు అందుబాటులో ఉన్నప్పటికీ ఫార్మా కంపెనీలు ఇచ్చే కమీషన్లకు కక్కుర్తి పడి వాళ్ళ క్లినిక్లో మాత్రమే విక్రయించే ఖరీదైన మందులను సూచిస్తున్నారు. డిశ్చార్జ్ కావడానికి తగిన స్థితిలో ఉన్నప్పుడు కూడా ఆసుపత్రిలో అబ్జర్వేషన్ పేరిట ఇన్ పేషంట్గా ఉంచుతున్నారు. అవసరం లేనప్పటికీ అర్జంట్ ఆపరేషన్ అని భయపెట్టి శస్త్ర చికిత్సలు చేసి అధిక డబ్బులు వసూలు చేస్తున్నారు. కొన్ని గుండె జబ్బుల చికిత్సలో అవసరం లేకపోయినా కూడా అధిక ధరకు స్టెంట్ని వేస్తున్నారు. ఒక్కోసారి ఇది మరణానికి దారితీయొచ్చు కూడా. ప్రైవేట్ ఆసుపత్రులలోని కొంత మంది గైనకాలజిస్టులు గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవానికి అవకాశం ఇవ్వడం లేదు. సిజేరియన్కే ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సీట్లు రానివారు భారీగా క్యాపిటేషన్ ఫీజులు వసూలు చేసే ప్రైవేట్ మెడికల్ కాలేజీలలో వైద్యవిద్యను చదువు ' కొని ' పెట్టుబడులను తిరిగి పొందేందుకు అనేక అన్యాయ మార్గాలను ఎంచుకుంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో చాలా మంది వైద్యులు రోగులకు సేవ చేస్తున్నారు. కానీ కొంతమంది అధిక జీతం తీసుకుంటూ నాణ్యమైన సేవలు అందజేయడం లేదు. వ్యక్తిగత ఆసుపత్రులను నిర్వహిస్తున్నారు.

**కేటాయింపులు ఎక్కువే..!** డిసెంబర్ 2022 నాటికి దేశంలో డాక్టర్ జనాభా నిష్పత్తి 1:834 గా ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన నిష్పత్తి 1:1000 కంటే మెరుగ్గా ఉంది. ప్రభుత్వాలు ఆరోగ్యరంగానికి భారీగానే బడ్జెట్ కేటాయిస్తున్నారు. 2024-25 మధ్యంతర కేంద్ర బడ్జెట్లో ఆరోగ్య రంగానికి 90,171 కోట్లు కేటాయించింది. ఇది 2023-24లో కేటాయించిన 79,221 కోట్ల కంటే ఎక్కువ. అయినా ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు సరైన వైద్య సేవలు అందడం లేదు. ఇంకా మానవ అభివృద్ధి సూచిక 2023-24 నివేదిక ప్రకారం 193 దేశాలలో 134 వ స్థానంలో ఉంది. ఇది అంత మెరుగుదల కాదు.

**ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి:** ప్రభుత్వాలు వాటి పరిధిలో ఆరోగ్య సమస్యలు తగ్గించడానికి బాగానే కృషి చేస్తున్నాయి. కానీ కొంత మంది వైద్యుల తీరు మారడం లేదు. ప్రభుత్వ వైద్యులు ప్రైవేటుగా వైద్యం చేయడాన్ని నిషేధించాలి. ల్యాబ్లలో ప్రభుత్వమే ఏ పరీక్షకు ఎంత వసూలు చేయాలో నిర్ణయించాలి. అంతకంటే ఎక్కువ తీసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి. డాక్టర్లు వైద్య చీటీలపై మందు పేరును మాత్రమే వ్రాయాలని నిబంధన ఉంది. కానీ ఎవరూ పాటించడం లేదు. అలాగే ప్రైవేటు ఆసుపత్రులకు అనుబంధంగా ఉన్న మందుల దుకాణంలో కూడా జనరిక్ మందులు విక్రయించే ఏర్పాటు చేయాలి. ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి.

**జనక మోహన రావు దుంగ 8247045230**

సూర్య
హైదరాబాద్
మంగళవారం
23 జూలై 2024



# దేశం కోసమే పార్లమెంట్

● రాజకీయాల కోసం కాదు : ప్రధాని మోడీ
● ప్రతిపక్షాలకు మోడీ చురకలు




ఢిల్లీ: పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిపక్షాలకు చురకలంటించారు. రాజకీయాలు ఆపి దేశం కోసం పని చేయాలని హితవు పలికారు. పార్లమెంటు రాజకీయాలు చేయడానికి వేదిక కాదని.. దేశం కోసం ఉందని మోడీ స్పష్టం చేశారు. పార్లమెంట్ సమావేశాలకు ముందు మోడీ మాట్లాడుతూ మనం 2029 ఎన్నికల్లో మరోసారి తలపడదాం. అప్పటివరకు పార్లమెంట్ను మహిళలు, రైతులు, యువత జీవితాలను బాగు చేసేందుకు వాడదాం అని పేర్కొన్నారు. సభలో నిరంతరం గందరగోళం వల్ల కొందరు సభ్యులు తమ పాయింట్లను చెప్పలేకపోతున్నారని పేర్కొన్నారు. ప్రజలు తీర్పు ఇచ్చేశారని చెప్పిన మోడీ.. ఇక ఆ రాజకీయాల నుంచి పార్టీలు బయటకువచ్చి దేశం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ఈసారి ప్రవేశ పెట్టబోయే బడ్జెట్ అత్యంత కీలకమైందని ప్రధాని మోడీ అభివర్ణించారు. వచ్చే ఐదేళ్లకు తమకు కార్యనిర్దేశం చేసేదిగా ఈ బడ్జెట్ ఉంటుందని పేర్కొన్నారు. అంతేకాదు.. వికసిత్ భారత్కు ఇది పునాది వేస్తుందని చెప్పారు. దాదావు 60 ఏళ్ల తర్వాత మూడోసారి ఒకే ప్రభుత్వం అధికారం చేపట్టిందన్నారు.కేంద్రంలో ఎన్డీయే సర్కారు మూడోసారి కొలువుదీరిన తర్వాత తొలిసారి బడ్జెట్ను సమర్పించేందుకు పార్లమెంటు సోమవారం నుంచి సమావేశమైంది. ఈ సమావేశాలు ఆగస్టు 12 వరకు కొనసాగుతాయి. మంగళవారం పూర్తిస్థాయి బడ్జెట్ను ప్రవేశపెట్టనున్నారు. ప్రభుత్వం ఆరు బిల్లులను సభామోదం కోసం తీసుకురానుంది. కాగా, నీట్ ప్రశ్నపత్రం లీకేజీ, రైల్వే భద్రత, కావడి (కన్వర్) యాత్ర మార్గంలో హోటళ్లపై యజమానుల పేర్లు రాయాలనే నిబంధన వంటి అంశాలపై కేంద్రాన్ని ఐక్యంగా నిలదీయాలని విపక్షం భావిస్తోంది. మరోవైపు బడ్జెట్ సమావేశాల కార్యాచరణపై చర్చించేందుకు రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్ అధ్యక్షతన ప్రభుత్వం దీనిని నిర్వహించింది.

# నేడు పార్లమెంట్లో నిర్మలమ్మ బడ్జెట్

● భవిష్యత్ ప్రాధాన్యాలతో పూర్తిస్థాయి పద్దు ● అభివృద్ధి, సంక్షేమాల మధ్య ప్రభుత్వం సమతూకం ● వికసిత్ భారత్ 2047 విజన్కు అనుగుణంగా మౌలికవసతుల అభివృద్ధి ● పీఎం కిసాన్ సమ్మాన్ నిధి సాయం పెంపుపై అన్నదాతల ఆశలు



న్యూఢిల్లీ : స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలని భారత్ ఆకాంక్షిస్తోంది. దానిని సాకారం చేసుకునేందుకు అవసరమైన కార్యాచరణ, ప్రణాళికను కేంద్రప్రభుత్వం ఈ నెల 23న ప్రవేశపెట్టనున్న 2024-25 పూర్తిస్థాయి బడ్జెట్లో ఆవిష్కరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. మోదీ 3.0 సర్కారుకు ఇదే తొలి పద్దు కావడం కూడా ఈ బడ్జెట్పై అంచనాలు, ఆశలు అధికమవడానికి కారణమవుతోంది. ముచ్చటగా మూడోసారి అధికార పీఠాన్ని దక్కించుకోగలిగినప్పటికీ గతంతో పోలిస్తే లోక్సభలో బీజేపీ సంఖ్యాబలం తగ్గింది. ఈ నేపథ్యంలో ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూనే జనాకర్షక నిర్ణయాలను కుడా ప్రభుత్వం ప్రకటించొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

**నిర్మలమ్మ ఏడో బడ్జెట్**

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కేంద్రప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరిలో 2024-25కు సంబంధించి మధ్యంతర బడ్జెట్నే ప్రవేశపెట్టింది. అందులో స్థిరత్వానికి అధిక ప్రాధాన్యమిచ్చింది. భవిష్యత్ ప్రాధాన్యాలను స్పష్టంచేస్తూ పూర్తిస్థాయి పద్దును మంగళవారం ప్రవేశపెట్టనుంది. కేంద్ర ఆర్థికమంత్రిగా నిర్మలా సీతారామన్ తీసుకురానున్న ఏడో బడ్జెట్ ఇది. కొత్త పద్దులో అభివృద్ధి, సంక్షేమాల మధ్య ప్రభుత్వం సమతూకం పాటించాలని వృద్ధికి ఊతమివ్వడమే కాకుండా ద్రవ్యోల్బణం కట్టడిపై దృష్టిసారించాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

**వికసిత్ భారత్పై దృష్టి :** ప్రధాని మోదీ పదేపదే ప్రస్తావిస్తున్న వికసిత్ భారత్ 2047 విజన్కు అనుగుణంగా మౌలికవసతుల అభివృద్ధి, రక్షణ రంగంలో ఆధునికీకరణ, గ్రామీణాభివృద్ధి, ఆరోగ్యసేవలు తదితర రంగాలపై కేంద్రం ఈ పద్దులో ప్రధానంగా దృష్టిసారించే అవకాశాలున్నాయి. మధ్యంతర పద్దులో మౌలిక వసతుల కల్పనకు కేంద్రం సముచిత ప్రాధాన్యమిచ్చింది. మూలధన పెట్టుబడుల కోసం రూ.11.11 లక్షల కోట్లు కేటాయించింది. అంతకుముందు బడ్జెట్తో పోలిస్తే అది ఏకంగా 11% అధికం. పూర్తిస్థాయి బడ్జెట్లోనూ మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేయడం దాదావు ఖాయమే. ముఖ్యంగా రహదారులు, రైల్వే, గృహనిర్మాణ రంగాలకు కేటాయింపులు పెరగొచ్చు. ప్రధాన పంటలకు కనీస మద్దతు ధరలు పెరగాలని రైతులు ఆశిస్తున్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద అందించే నగదు సాయం పెంపుపైనా అన్నదాతలు ఆశలు పెట్టుకున్నారు. దేశీయంగా ఉత్పత్తి రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు కేంద్రం కీలక నిర్ణయాలు ప్రకటించొచ్చు.

**ట్యాక్స్పై ఉపశమనం దక్కేనా :** గత కొన్నేళ్లలో జీవనవ్యయం గణనీయంగా పెరిగింది. అందుకు తగ్గట్టు వేతనజీవులకు ఆదాయపు పన్ను విషయంలో ఉపశమనాలు మాత్రం దక్కలేదు. ఈసారైనా కాస్త ఊరట దక్కుతుందేమోనని ఉద్యోగులు ఆశగా ఎదురుచూస్తున్నారు. రూ.10 లక్షల లోపు ఆదాయమున్న మధ్యతరగతి పన్ను చెల్లింపుదారులకు కొత్త పద్దులో కొంత ఉపశమనం లభించే అవకాశాలున్నట్లు విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఈసారి పన్ను రేట్లను తగ్గిస్తుందని, 5 లక్షల రూపాయల వార్షికాదాయం వరకు పూర్తిగా పన్ను మినహాయింపునిచ్చే అవకాశముందని అంచనాలు వెలువడుతున్నాయి.

**మహిళల ఆర్థిక సాధికారత కోసం కొత్త పథకాలు :** ప్రజలకు మరింత చేరువయ్యేందుకు మోదీ సర్కారు సామాజిక, సంక్షేమ వ్యయాలను పెంచే అవకాశాలున్నాయి. ముఖ్యంగా గ్రామీణరంగ పథకాలపై వ్యయం పెంచొచ్చు. ఇళ్ల నిర్మాణాలకు చేయూత అందించొచ్చు. గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, ఉద్యోగాల కల్పనపై దృష్టిసారించొచ్చు. ప్రజారోగ్య బీమా కార్యక్రమాన్ని మరింత విస్తరించేందుకు ఆస్కారముంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 70 ఏళ్లు దాటిని వృద్ధులు అందరూ ఆయుష్మాన్ భారత్ కిందకు వస్తారని పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రకటించారు. ఆయుష్మాన్ భారత్ కింద బీమా కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచే అవకాశాలు ఉన్నాయి. దేశ జనాభాలో 30 శాతం మందికి ఆరోగ్య బీమా లేదని ఇటీవల ఓ నివేదిక వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఆయుష్మాన్ భారత్ పథకంలో లబ్ధిదారుల సంఖ్యను కూడా భారీగా పెంచే విధంగా ఈ బడ్జెట్లో కేంద్రం కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది.

### ఆర్థిక సర్వేలోని ముఖ్యాంశాలు

2024-25 ఆర్థిక సంవత్సరంలో దేశ ఆర్థికం 6.5 నుంచి 7 శాతం వృద్ధిని నమోదు చేయొచ్చు.
ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చిత పరిస్థితులు కొనసాగినా దేశీయ వృద్ధి చోదకాలు ఆర్థికానికి అండగా నిలిచాయి.
దేశంలో ఆర్థిక వ్యవస్థ మున్ముందు వృద్ధిలో ముందుకు దూసుకెళ్లనుంది.
అంతర్జాతీయ భౌగోళిక పరిణామాలు, వాటి ప్రభావం ఆర్బీఐ ద్రవ్య విధాన నిర్ణయాలను ప్రభావితం చేయొచ్చు.
ఈ ఏడాది సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది.
కార్పొరేట్, బ్యాంకింగ్ బ్యాలెన్స్ షీట్స్ బలంగా ఉన్నాయి. ప్రైవేటు పెట్టుబడుల వృద్ధికి ఇది దోహదం చేస్తుంది.
భారత వృద్ధిలో క్యాపిటల్ మార్కెట్లది కీలకపాత్ర. భౌగోళిక రాజకీయ, ఆర్థిక పరిణామాలను తట్టుకోలదని ఆర్థిక సర్వే అభిప్రాయం.
పెరిగిన చైనా ఎఫ్డీఐలు ప్రపంచంలో భారత సప్లయ్ చైన్లో భాగస్వామ్యాన్ని పెంచడంతో పాటు ఎగుమతులకు ఊతమివ్వడానికి సహాయపడుతుంది.
దేశంలో నిరుద్యోగిత తగ్గుముఖం పట్టింది. 2022-23 నాటికి నిరుద్యోగిత రేటు 3.2 శాతానికి తగ్గింది.
ఆటోమొబైల్ రంగంలో ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల పథకం వల్ల రూ.67,690 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయి. ఇందులో రూ.14వేల కోట్లు కార్యరూపం దాల్చాయి.

నీట్ రగడ.. విద్యాశాఖ మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు
కేంద్రంలో ఎన్డీయే సర్కారు మూడోసారి కొలువుదీరిన తర్వాత తొలిసారి బడ్జెట్ సమర్పించేందుకు సోమవారం బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా దేశవ్యాప్తంగా దుమారం సృష్టిస్తోన్న నీట్ పేపర్ లీక్ అంశం చర్చకు వచ్చింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నీట్ అంశంపై మాట్లాడుతుంటే.. విపక్షాలు నిరసన వ్యక్తంచేశాయి. ప్రతిపక్ష ఎంపీల నినాదాలతో సభలో గందరగోళ వాతావరణం నెలకొంది. మరోవైపు.. ఈ అంశంపై లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ కేంద్రంపై విమర్శలు చేశారు. భారత పరీక్షా వ్యవస్థ ఒక మోసమంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ పేపర్ లీక్లపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తనను తప్ప అందరినీ నిందిస్తున్నారన్నారు.
ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ.. గత ఏడేళ్ల కాలంలో పేపర్ లీక్ జరిగిన దాఖలాలు లేవు. ఎన్టీఏ ఇప్పటివరకు 240 పరీక్షలను విజయవంతంగా నిర్వహించింది. ప్రస్తుతం నీట్ లీకేజీ వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది అని వెల్లడించారు. ఈ ప్రభుత్వం పేపర్లీక్ల విషయంలో రికార్డు సృష్టిస్తుందని ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ప్రధాన్ విద్యాశాఖ మంత్రిగా ఉన్నంతకాలం విద్యార్థులకు న్యాయం దక్కదన్నారు. ఇదిలాఉంటే.. కావడి (కన్వర్) యాత్ర మార్గంలో హోటళ్లపై యజమానుల పేర్లు రాయాలంటూ ఉత్తర్ప్రదేశ్ ప్రభుత్వం తీసుకువచ్చిన నిబంధనను విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. దీనిపై చర్చ జరపాలంటూ రాజ్యసభలో ప్రతిపక్ష ఎంపీలు ఇచ్చిన నోటీసులను ఛైర్మన్ జగదీప్ ధన్ఖడ్ తిరస్కరించారు.

శత్రుఘ్న సిన్హా ప్రమాణం..
ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమబెంగాల్లోని అసన్సోల్ నుంచి శత్రుఘ్న సిన్హా ఎంపీగా విజయం సాధించారు. ఆయన జూన్లో జరిగిన పార్లమెంట్ సమావేశాల సమయంలో ఎంపీగా ప్రమాణ స్వీకారం చేయలేకపోయారు.
ఇప్పుడు సభ ప్రారంభం కాగానే ఆయన ప్రమాణం చేశారు.

# ఢిల్లీలోనే సీఎం రేవంత్ రెడ్డి

● సోనియా, రాహుల్, ప్రియాంకలతో రేవంత్, భట్టి వేర్వేరుగా భేటీ
● వరంగల్ సభకు రావాలని ఆహ్వానం
● జలశక్తి మంత్రితో సమావేశం.. పెండింగ్ ప్రాజెక్టులపై చర్చ



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. ఇవాళ ఉదయం కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. తెలంగాణలో తాజా రాజకీయ పరిణామాల పై సోనియా గాంధీతో చర్చించారు. రైతులకు మొదటి విడతలో చేసిన రుణమాఫీ అంశాన్ని సోనియాగాంధీ కి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వివరించారు. అనంతరం పార్టీ నేతలతో సీఎం భేటీ కానున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీకి సంబంధించి వరంగల్లో భారీ సభకు కాంగ్రెస్ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీని వరంగల్ సభకు ఆహ్వానించాలని తెలంగాణ కాంగ్రెస్ నిర్ణయించింది. ఎన్నికల సమయంలోనే వరంగల్ అసెంబ్లీలోనే రుణమాఫీ హామీని కాంగ్రెస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం ఢిల్లీ వెళ్లారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి శనివారం నాడు ఢిల్లీ వెళ్లారు. వీరంతా ఈరోజు రాహుల్ గాంధీని కలిసి వరంగల్ సభకు రావాల్సిందిగా ఆహ్వానించనున్నారు.
రాహుల్తో పాటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఇతర ఏఐసీసీ అగ్రనేతలను ఈ సమావేశానికి ఆహ్వానించే అవకాశం ఉంది. ఆగస్టు 3న సీఎం రేవంతడ్డి అమెరికాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో తదుపరి సమావేశం నిర్వహించే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ నెల 28న ఆదివారం వరంగల్ లో కృతజ్ఞత సభ నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాహుల్ గాంధీతో రేవంత్ భేటీ తర్వాత క్లారిటీ రానుంది. కాగా.. మరోవైపు ఈరోజు సాయంత్రం 4 గంటలకు కేంద్ర జల విద్యుత్ శాఖ మంత్రి సీఆర్పాటిల్తో సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి భేటీ కానున్నారు. రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులపై వీరిద్దరూ కేంద్రమంత్రితో చర్చించే అవకాశం ఉంది. మేడిగడ్డ సహా రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై నిన్న రాత్రి సుదీర్ఘ సమీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. మరికొందరు కేంద్ర మంత్రులను కూడా కలిసే అవకాశం ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టు భద్రతపై నేడు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కార్యాలయంలో ఇంజినీర్ల స్థాయిలో సమావేశం జరగనుంది.

# వైసీపీ హయాంలో ఏపీకి కేంద్ర పథకాలకు నిధులు ఎన్ని?

## టిడిపి ఎంపీల ప్రశ్నలకు కేంద్రం లిఖిత పూర్వక సమాధానం



న్యూఢిల్లీ ... 2019- 24 మధ్య కాలంలో ఏపీకి కేంద్రం ప్రాయోజిత పథకాల్లో భాగంగా ఎన్ని నిధులు వచ్చాయో చెప్పాలని టీడీపీ ఎంపీలు దగ్గుమళ్ల ప్రసాదరావు, కేశినేని శివనాథ్లు వేసిన ప్రశ్నకు కేంద్రం లఖితవూర్వక సమాధానం ఇచ్చింది. ప్రతి కేంద్ర ప్రభుత్వ పథకానికి రాష్ట్రాలు మ్యాచింగ్ గ్రాంట్లు రిలీజ్ చేయాల్సి ఉంటుదని.. కేంద్ర నిబంధనల ప్రకారం ఇలా మ్యాచింగ్ గ్రాంట్లు ఇచ్చిన పథకాలకు.. ఎప్పటికప్పుడు నిధులు వినియోగించుకున్నట్లుగా తెలిపే యుటిలిటీ సర్టిఫికెట్లు సమర్పించిన వరకూ నిధులు మంజూరు చేసినట్లుగా తెలిపింది. 2019 -20 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా ఏపీకి రూ. 11, 003 కోట్లు, 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ. 12, 928 కోట్లు, 2021-22లో 9,696 కోట్లు, 2022-23 లో 16,114 కోట్లు, 2023-24లో 13, 313 కోట్లు ఇచ్చినట్లు కేంద్రం లోక్ సభకు లిఖితపూర్వకంగా తెలిపింది.
కేంద్ర పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్లు ఇస్తేనే నిధులు వస్తాయి. ఆ ప్రకారం రాష్ట్రం ఎంత మ్యాచింగ్ గ్రాంట్ కేటాయించిందో కూడా వివరించారు. 2021-22లో రాష్ట్రం 12167 కోట్ల రూపాయల మ్యాచింగ్ గ్రాంట్ ను కేటాయించింది. అయితే ఇందులో అంతకు ముందు ఏడాదివి కూడా ఉన్నాయి. తర్వాత 2022-23 ఆర్థికి సంవత్సరంలో రూ 6582 కోట్లు, 2023-24లో 8023 కోట్ల రూపాయలు కేటాయించారు. మ్యాచింగ్ గ్రాంట్లకు తగ్గట్లుగా నిధులు రాష్ట్రానికి మంజూరయ్యాయి.
గతంలో కేంద్ర పథకాలకు సంబంధించి రాష్ట ప్రభుత్వం ఇంకా పెద్ద ఎత్తున నిధులు తెచ్చుకునే అవకాశం ఉన్నప్పటికీ మ్యాచింగ్ గ్రాంట్ నిధులు కేటాయించకపోవడం వల్లనే.. రాష్ట్రానికి రాలేదన్న విమర్శలు ఉన్నాయి.వివిధ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేదని చెబుతున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటీవల నిర్వహించిన సమీక్షల్లో జల్ జీవన్ మిషన్ కు సంబంధించి భారీగా నిధులు తెచ్చుకునే అవకాశం ఉన్నా.. రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించకపోవడం వల్ల నిధులు రాలేదని గుర్తించారు.
కేంద్ర పథకాల విషయంలో నిధులు పొందాలంటే కేంద్రం చెప్పిన షరతులు పాటించారు. ప్రతి పథకానికి ప్రత్యేకంగా బ్యాంకు ఖాతా తెరవాల్సి ఉంటుంది. రాష్ట్రం తన మ్యాచింగ్ గ్రాంటు మొత్తాన్ని అదే ఖాతాలో జమ చేసి... సంబంధిత పథకాన్ని నిక్కచ్చిగా అమలు చేయాల్సి ఉంటుంది. 130 కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలకు సంబంధించి 130 సింగిల్ నోడల్ ఏజెన్సీ బ్యాంకు ఖాతాలను గత ప్రభుత్వం తెరిచింది. అయితే చాలా పథకాలకు ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్లను రిలీజ్ చేయకపోవడంతో.. వాటికి సంబంధించిన నిధులు జమ కాలేదు. ఓ పది నుంచి ఇరవై కేంద్ర పథకాలను మాత్రమే.. వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో భాగంగా అమలు చేసి ఉంటారని మిగతా అన్నింటినీ వదిలేయడంతో వేల కోట్లు ఏపీకి రావాల్సినవి రాకండా పోయాయన్న విమర్శలు ఉన్నాయి.

# తీహార్ జైలులో కవితతో కేటీఆర్ ములాఖాత్

## ఇటీవల అనారోగ్యానికి గురయిన కవిత



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా ఇవాళ తీహార్ జైలులో ఉన్న తన సోదరి కవితను కేటీఆర్ కలవనున్నారు. కవిత ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీయనున్నారు. కాగా, ఢిల్లీ పర్యటనలో భాగంగా కేటీఆర్ ఇవాళ కవితతో భేటీ కానున్నారు. కాగా, ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్టయిన కవిత ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇటీవల కవిత అస్వస్థతకు గురయ్యారు. దీంతో కవిత ఆరోగ్య పరిస్థితిపై కేటీఆర్ ఆరా తీయనున్నారు. మరోవైపు కవితకు కొద్దిరోజుల క్రితం ఎయిమ్స్లో వైద్య పరీక్షలు నిర్వహించాలని కోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. కాగా..ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తీహార్ జైల్లో ఉంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఇటీవల అస్వస్థతకు గురయ్యారు. దీంతో జైలు అధికారులు హుటాహుటినా ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఇక తాజాగా ఆమెకు వైద్య పరీక్షలు చేయాలని జైలు అధికారులకు ట్రయల్ కోర్టు ఆదేశించింది. ఎయిమ్స్లో వైద్య పరీక్షలు నిర్వహించాలని న్యాయస్థానం సూచించింది. పరీక్షలు అనంతరం నివేదికను అందించాలని ధర్మాసనం పేర్కొంది. గతంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కవితను జైలు అధికారులు కోర్టుకు హాజరు పరిచారు. తనకు ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలు, పరీక్ష ఫలితాల్లో వ్యత్యాసాలను న్యాయమూర్తి దృష్టికి కవిత తీసుకొచ్చారు. ప్రైవేటు ఆస్పత్రిలో చెకప్ కోసం కవిత లాయర్లు వేసిన పిటిషన్ విచారణ సందర్భంగా కవిత తన మనవిని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవలే అస్వస్థత కారణంగా దీన్ దయాళ్ ఆస్పత్రిలో కవితకు పరీక్షలు నిర్వహించారు. కవిత పిటిషన్ను విచారించిన న్యాయస్థానం.. ఎయిమ్స్లో కవితకు వైద్య పరీక్షలు చేయించాలని అధికారులకు ఆదేశించింది.

# అధికారుల నిర్లక్ష్యాన్ని సహించం

● ఎన్నికల ముందు చెప్పినట్టు రైతు రుణమాఫీ ● మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రాజెక్టుకు గండి అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నిన్న మంత్రి తుమ్మల కూడా ఈ ప్రాంతాన్ని సందర్శించారని తెలిపారు. ఎన్నికల ముందు చెప్పినట్టు రైతు రుణమాఫీ ని సుమారు 31 వేల కోట్ల రూపాయలు రైతులకు అండగా ఉంటూ రైతే రాజు అన్నట్టు 18 వ తేదీ నాడు గంటలో రుణ మాఫీ చేశామన్నారు. 6000 పైన అకౌంట్స్ కి రైతు రుణమాఫీ చేసామని తెలిపారు. లక్షల రూపాయల లోపు ఉన్న ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేశామని అన్నారు. 41 మంది రైతు కూలీలు రక్షించే విషయంలో ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీతో మాట్లాడి హెలికాప్టర్ సహాయంతో కాపాడినందుకు.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వం తరవున నా కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు. 1981 లో ఒకసారి ప్రాజెక్ట్ తెగింది. ప్రాజెక్ట్ మూడు గేట్లు ఉండి 40 వేల క్యూ సెక్యులు వరద విడుదల అవుతుంది. 70 వేల క్యూ సెక్యులు వచ్చింది.అధికారుల నిర్లక్ష్యంగా ఉండడమే ఇంతటి నష్టానికి కారణం అన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో నే ప్రాజెక్ట్ కి గండి పడిందన్నారు. సరైన సమయానికి గేట్లు ఎత్తివుంటే ఇంతటి ప్రమాదం జరిగేది కాదన్నారు. పైనుండి వచ్చే వరద ని తెలుసుకోకుండా ఉండడమే అధికారుల నిర్లక్యం అన్నారు. అధికారులకు ఇప్పటికే షోకాజు నోటీస్ లు ఇచ్చాం. విచారణ తేలితే శిక్షార్హులు అవుతారన్నారు. నష్టం జరిగిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం అదుకుంటుందన్నారు. 400 ఎకరాలు ఇసుక మెట్లతో వూడికుపోయిందని తెలిపారు. ఈ 400 ఏకరాలకు 10 వేలు ఇసుక రీమోవ్కి ప్రభుత్వం ఇస్తుందన్నారు.

# లోక్సభలో ఆర్థిక సర్వే

● ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ● భారతదేశ ఆర్థిక వ్యవస్థపై వివరణాత్మక సమీక్ష ● ప్రధాన ఆర్థిక సలహాదారు మార్గదర్శకత్వం



న్యూఢిల్లీ... ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం నాడు 2023-24 ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టారు. మూడో సారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం..మొదటి పూర్తి స్థాయి కేంద్ర బడ్జెట్ను సమర్పించడానికి ఒక రోజు ముందు ఈ ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టారు. ఆర్థిక సర్వే అనేది గత ఆర్థిక సంవత్సరంలో భారతదేశ ఆర్థిక వ్యవస్థపై వివరణాత్మక సమీక్షను అందించే కీలకమైన పత్రం. ఇది భారతదేశ ప్రధాన ఆర్థిక సలహాదారు మార్గదర్శకత్వంలో ఆర్థిక వ్యవహారాల విభాగం ఆర్థిక విభాగంచే తయారు చేస్తారు.ఆర్థిక సర్వే రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సూచనను అందిస్తుంది. ఇది విధాన నిర్ణయాలకు మార్గనిర్దేశం చేయడానికి, ఆర్థిక వ్యూహాలను రూపొందించడానికి అవసరమైన సాధనంగా చేస్తుంది. ఆర్థిక వ్యవస్థ నిష్పాక్షిక అంచనాను అందించడం ద్వారా ఆర్థిక సర్వే పారదర్శకతను పెంచుతుంది. అలాగే ప్రభుత్వ ఆర్థిక విధానాలలో జవాబుదారీతనాన్ని నిర్ధారిస్తుంది.పత్రం రెండు భాగాలుగా విభజించి ఉంటుంది.పార్ట్ ఏ దేశం ఆర్థిక పరిణామాలు, సవాళ్లను సమీక్షిస్తుంది. ఆర్థిక వ్యవస్థ విస్తృత అవలోకనాన్ని అందిస్తుంది. పార్ట్ బి సామాజిక భద్రత, పేదరికం, విద్య, ఆరోగ్య సంరక్షణ, మానవాభివృద్ధి, వాతావరణ సమస్యలు వంటి నిర్దిష్ట అంశాలపై దృష్టి పెడుతుంది. పరిశ్రమ, వ్యవసాయం, ఉపాధి, ధరలు, ఎగుమతులతో సహా వివిధ రంగాలకు సంబంధించిన వివరణాత్మక గణాంక విశ్లేషణను అందించడంలో ఈ విభాగం సహాయపడుతుంది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రాధాన్యతలను నిర్ణయించడంలో ఆర్థిక సర్వే ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఏయే రంగాలకు ఎక్కువ నిధులు, విధాన మద్దతు, ప్రభుత్వ కార్యక్రమాలు అవసరమో ఇది హైలైట్ చేస్తుంది.

# బిహార్కు ప్రత్యేక హెూదా..

● ఆ ప్రతిపాదన ఏదీ లేదన్న కేంద్రం ● పార్లమెంట్ వేదికగా ప్రకటన



ఢిల్లీ: బిహార్కు ప్రత్యేక హోదా ఇచ్చే ప్రతిపాదన ఏదీ లేదని తాజాగా కేంద్రం వెల్లడించింది. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమిలో భాగమైన జనతాదళ్-యునైటెడ్ (జేడీయూ).. బిహార్కు ప్రత్యేక హోదా లేదా ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేసింది. ఈ క్రమంలోనే ప్రభుత్వం నుంచి స్పందన వచ్చింది.ఆర్థికవృద్ధి, పారిశ్రామికీకరణను ప్రోత్సహించేందుకు బిహార్తో పాటు వెనకబడిన రాష్ట్రాలకు ప్రత్యేక హోదా కల్పించే ప్రణాళిక ఏదైనా ఉందా..? అని జేడీయూ ఎంపీ రామ్ప్రీత్ మండల్ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖను ప్రశ్నించారు. దీనికి ఆ శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరీ రాతపూర్వక సమాధానం ఇచ్చారు. బిహార్కు ప్రత్యేక హోదా ఇచ్చే ప్రతిపాదన ఏదీ లేదని పార్లమెంట్ వేదికగా వెల్లడించారు.సార్వత్రిక ఎన్నికల ఫలితాల తర్వాత ఎన్డీయే కూటమిలో జేడీయూ కీలకంగా మారింది. 12 మంది సభ్యుల బలంతో కూటమిలో మూడో అతిపెద్ద పార్టీగా ఉంది. దాంతో ఇటీవల ప్రత్యేక హోదా ప్రతిపాదనను తెర పైకి తెచ్చింది. అదే తమ పార్టీ ప్రథమ ప్రాధాన్యం అని జేడీయూ ఎంపీ సంజయ్ కుమార్ ఇటీవల వెల్లడించారు. దానిని ఇవ్వడంలో కేంద్రానికి ఏదైనా సమస్య ఉంటే.. తాము ప్రత్యేక ప్యాకేజీని కోరతామని తెలిపారు. ఇక కేంద్రం నుంచి వచ్చిన స్పంద నపై విపక్ష పార్టీ ఆర్జేడీ విమర్శలు గుప్పించింది. కేంద్రంలో అధికారంలో భాగస్వామి అయిన జేడీయూ ఆ ఫలితాలను అనుభవించాలి. ప్రత్యేక హోదాపై వారి నాటకాలను కొనసాగించాలి అని ఎద్దేవా చేసింది.

# అమెరికా రాజకీయాలను పట్టించుకోం

## యుద్ధ లక్ష్యాలపైనే రష్యా ఫోకస్



మాస్కో: అమెరికా రాజకీయాలను తాము పట్టించుకోవాల్సిన అవసరం లేదని, ఉక్రెయిన్పై చేపడుతున్న ప్రత్యేక మిలటరీ ఆపరేషన్ లక్ష్యాలను చేరుకోవడానికే ప్రాధాన్యం ఇస్తామని రష్యా స్పష్టం చేసింది. అమెరికా అధ్యక్ష రేసు నుంచి వైదొలిగినట్లు ప్రస్తుత అధ్యక్షుడు బైడెన్ ప్రకటించిన తర్వాత.. రష్యా తొలిసారిగా స్పందించింది. అమెరికా రాజకీయాలు ముఖ్యం కాదని, ఉక్రెయిన్ యుద్ధ లక్ష్యాలను చేరుకోవడానికే ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేసింది. సొంత డెమోక్రాట్ పార్టీ నేతల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడంతో పార్టీ, దేశ ప్రయోజనాల దృష్ట్యా తాను పోటీ నుంచి వైదొలగుతున్నట్లు ఆదివారం బైడెన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉపాధ్యక్ష రేసులో ఉన్న కమలా హారిస్కే అధ్యక్ష అభ్యర్థిగా మద్దతిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో రష్యా అధ్యక్ష భవనం క్రెమ్లిన్ అధికార ప్రతినిధి పెస్కోవ్ అక్కడి మీడియాతో మాట్లాడుతూ.. అమెరికా ఎన్నికలకు ఇంకా నాలుగు నెలల సమయముంది. ఈ సుదీర్ఘ సమయంలో ఎన్నో మార్పులు జరుగుతుంటాయి. వాటి గురించి పెద్దగా ఆలోచించాల్సిన పని లేదు. ఏం జరుగుతుందో మనం ఓపికగా పరిశీలిస్తూ ఉండాలి. అయితే, రష్యా మాత్రం ఉక్రెయిన్పై చేస్తున్న స్పెషల్ మిలటరీ ఆపరేషన్ లక్ష్యాలను చేరుకోవడానికే ప్రాధాన్యం ఇస్తుంది అని తెలిపారు. తమ దేశంపై రష్యా దండయాత్రను ఉక్రెయిన్ యుద్ధంగా చెబుతుండగా.. రష్యా మాత్రం స్పెషల్ మిలటరీ ఆపరేషన్ అని చెప్పుకొస్తోంది.ఉక్రెయిన్పై రష్యా యుద్ధాన్ని అమెరికా తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. ఉక్రెయిన్కు పెద్ద మొత్తంలో ఆయుధాలను సమకూరుస్తోంది. ఈ క్రమంలో రష్యా, అమెరికా మధ్య విభేదాలు ముసురుకున్నాయి. మరోవైపు అధికారంలోకి వస్తే ఉక్రెయిన్కు మద్దతు ఉపసంహరిస్తానని ట్రంప్ ఇప్పటికే పలుమార్లు పరోక్షంగా చెప్పిన నేపథ్యంలో.. బైడెన్ అధ్యక్ష రేసు నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించిన గంటల వ్యవధిలోనే రష్యా స్పందించడం గమనార్హం. మరోవైపు బైడెన్ వైదొలగడంపై.. రష్యా మాజీ అధ్యక్షుడు దిమిత్రీ మెద్వదేవ్ టెలిగ్రామ్ వేదికగా స్పందించారు. ఆయన ఆరోగ్యం బాగుండాలని ఆకాంక్షించారు. రష్యా ప్రత్యేక మిలటరీ ఆపరేషన్ లక్ష్యాలు నెరవేరబోతున్నాయని వ్యాఖ్యానించారు.

# స్మితా సబర్వాల్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః దివ్యాంగులపై ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఖండించారు. సివిల్ సర్వీస్ ఉద్యోగాల్లో దివ్యాంగులకు కోటా ఎందుకు? ఇతర విభాగాల్లోని టెక్నికల్, ఆర్ అండ్ డీ, డెస్క్ జాబ్లు వారికి సరిపోతాయని ఆమె ట్వీట్ చేశారు. ఈ ట్వీట్పై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో హరీశ్ రావు స్పందిస్తూ, స్మితా సబర్వాల్ వ్యాఖ్యలు సరికాదని... ఆమె వ్యాఖ్యలను తాము సమర్థించడం లేదని పేర్కొన్నారు. ఇదిలావుంచితే ... రుణమాఫీకి రేషన్ కార్డు, పీఎం కిసాన్ నిబంధన అమలు చేస్తున్నారని, ఈ నిబంధనల వల్ల చాలామందికి రుణమాఫీ కావడం లేదని హరీశ్ రావు విమర్శించారు. కోతలు పెట్టేందుకు రేషన్ కార్డు, పీఎం కిసాన్ నిబంధనలు అంటున్నారని మండిపడ్డారు.ప్రత్యేక విభాగాల వైద్యులను జిల్లాలకు బదలీ చేశారని మండిపడ్డారు. ప్రస్తుత విభాగాలలోనే సూపర్ స్పెషాలిటీ నివుణులను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు డీఏలు ఇస్తామన్న హామీ ఇప్పటికీ నెరవేరలేదన్నారు. ప్రతిపక్షం ఇస్తున్న సూచనలను ప్రభుత్వం పాటించాలని సూచించారు.



# మంత్రి పొంగులేటిపై బిజెఎల్పి నేత మహేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మంత్రికి సంబంధించిన కంపెనీపై తీవ్ర ఆరోపణలు చేశారు.
పొంగులేటికి చెందిన రాఘవ కంపెనీకి సంబంధించి చాలా అంశాలు తన వద్ద ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఆయన కంపెనీ యూరో ఎగ్జిమ్ బ్యాంకు కుంభకోణంలో భాగస్వామి అని సంచలన ఆరోపణలు చేశారు. యూరో ఎగ్జిమ్ బ్యాంకు గ్యారెంటీ పొందిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మంత్రిగా కొనసాగే అర్హత లేదన్నారు. రాష్ట్రంలోని బ్యాంకుల జాబితాలో యూరో ఎగ్జిన్ ఉండదని గుర్తు చేశారు.
ఇది ఖండాంతరాలు దాటి ఒక దీవిలో ఉన్న ఫైనాన్స్ కంపెనీ అన్నారు. ఆర్బీఐ మార్గదర్శకాలకు వ్యతిరేకంగా దేశాన్ని, రాష్ట్రాన్ని మోసం చేశారన్నారు. యూరో ఎగ్జిమ్ బ్యాంకు ఇష్టారీతిన పలు సంస్థలకు ఫేక్ గ్యారెంటీలను ఇస్తోందంటూ ఓ ఛానల్లో కథనం వచ్చింది. వార్షిక టర్నోవర్ రూ.8 కోట్లు కూడా లేని సదరు బ్యాంకు వేల కోట్ల రూపాయల గ్యారెంటీలు ఇస్తోందని అందులో ప్రశ్నించారు. అయితే తమపై వచ్చిన కథనానికి సంబంధించి రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేస్తామని యూరో ఎగ్జిమ్ బ్యాంకు వెల్లడించింది. తమకు బేషరతుగా క్షమాపణలు చెప్పి... సదరు వీడియోలను, పోస్టులను తొలగించాలని ఆ బ్యాంకు డిమాండ్ చేస్తోంది.

# అంతా మంచే జరుగుతుంది

- సమృద్ధిగా పంటలు పండుతాయి
- రంగంలో భాగంగా ఘటం కార్యక్రమం
- ఆనందపరిచేలా స్వర్ణలత భవిష్యవాణి



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలోరంగం కార్యక్రమంలో ఘనంగా జరిగింది. బోనాలు పండుగ తరువాతి రోజు జరిగే రంగం కార్యక్రమంలో మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. అమ్మవారి ఎదురుగా పచ్చి కుండపై నిలుచుని స్వర్ణలత భవిష్యవాణి పలికారు. అమ్మవారి ప్రతిరూపంలో మాతంగి స్వర్ణలత ఏ ఏ అంశాలు వ్యక్తపరుస్తుందనే ఆసక్తితో ఎదురు చూస్తున్న భక్తజనానికి అమ్మవారికి పలుకులు ఆనందాన్ని ఇచ్చాయి.
ఈ ఏడాది కూడా వర్షాలు బాగా కురుస్తాయని అమ్మవారు అభయమిచ్చారు. అందరినీ సంతోషంగా ఆనందంగా ఉండేలా చూసుకుంటానని తెలిపారు. వర్షంలో తడిచి మరీ భక్తులు బోనాలు సమర్పించి.. దర్శించుకున్నారంటూ అమ్మవారికి పూజారులు తెలుపగా.. ఆ మాత్రం కష్టపడాలని... లేకపోతే సోమరిపోతులు అవుతారని అమ్మవారు పలికారు. ఈ ఏడాది ఐదువారాల పాటు పప్పు బెల్లాలతో సాక పెట్టాలని భక్తులను అమ్మవారు ఆజ్ఞాపించారు.
ప్రశ్నలకు అమ్మవారి సమాధానం...
ప్రశ్న : 250ఏళ్లుగా లష్కర్కు వచ్చి ప్రజలను ఆశీర్వదిస్తున్నావ్. ఈ ఏడాది 16 రోజులుగా జాతర జరిపించుకున్నావ్. నీ ఆశీర్వాదం తెలువు?
జవాబు: ఈ ఏడాది పూజలు సంతోషంగా ఆనందంగా అందుకున్నాను. ఎవరికి ఏ ఆటంకం లేకుండా చూసుకున్నాను. నన్ను కొలిచి నిండే నిలిచిన మహంకాళి నేను.
ప్ర. బోనాలు నీ పూజలో ప్రత్యేకం. బోనాలు ఎవరు, ఎలా జరిపించాలి?.
జ. ఏ బోనం అయినా, ఎవరు ఎత్తుకొచ్చినా పర్వాలేదు. సంతోషంగా అందుకునేది నేనే. వీళ్ళు, వాళ్ళు తేవాలని సందేహం పెట్టుకోకండి. ఎవరు తెచ్చినా సంతోషంగా అందుకునే బాధ్యత నాది.
ప్ర. వర్షాలు ఎలా కురుస్తాయి? పాడి పంటలు ఎలా ఆశీర్వదిస్తావు? వ్యాధులు లేకుండా ఎలా చూస్తావ్?
జ. కోరినంత వర్షాలు వుంటాయి. మంచిగా చూసుకుంటాను. ఎటువంటి లోటు లేదు మీకు. మీరు ఆనందంగా, సంతోషంగా ఉండండి. అనుమానాలు పెట్టుకోకండి. నన్ను నమ్ముకున్న వారిని కాపాడుకుంటా.
ప్ర. కోట్ల మంది ప్రజలు నీ దర్శనం చేసుకున్నారు. 48 గంటలు వర్షంలో తడిచి దర్శనం చేసుకున్నారు. నీ తృాఎప్తిని తెలియజేయి.
జ. నా దర్శనం చేసుకోవాలంటే ఆ మాత్రం కష్టపడాలి. లేదంటే సోమరి పోతులు అవుతారు. పిల్లలు, పెద్దలు, జంతువులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూసుకుంటాను.
ప్ర. ఇంకా ఏమైనా చేయాల్సి ఉందా అమ్మ . నువ్వు ఏమి కోరుకుంటున్నావ్?
జ. నా రూపం పెట్టాలి అనుకుంటున్నారు కదా .. పెట్టండి. ఎవరు ఏం చేసినా, ఎవరెంత అడ్డుపడినా నా రూపం నేను పెట్టించుకుంటాను.
ఇది నీ ఆశీర్వాదం కాదు. ఆఙ్నగా భావించి ఆ కార్యక్రమంలో ఉంటాం. నీ ఆజ్ఞ కోసమే ఎదురు చూస్తాం.
నా గ్రామ ప్రజలు అందరికీ నేను సంతోషంగా ఉండటానికి సళ్ళని సాక పెడుతున్నారు. ఈ సారి కూడా 5 వారాలు పప్పు బెల్లలతో శాఖ పెట్టండి.
ప్ర. ప్రజలు వ్యాధులు, డయాబెటిస్తో బాధపడుతున్నారు. వారికి ని చల్లని చూపుకావాలి.
జ. చదువుని ఏటికేడు ఎక్కువ చేసుకున్నారు అనుకుంటున్నారు కానీ .. పాడి పంటలు ఇదివరకు లాగా పండించడం లేదు. ఔషధాలు ఎక్కువ వాడుతున్నారు. అందుకే అనారోగ్యం. వాటిని తగ్గించుకుంటే మీకు వ్యాధులు తగ్గుతాయి.
ప్ర. బలి కార్యక్రమం నచ్చిందా అమ్మ.
జ. రక్త పాశం ఇవ్వడం లేదు. మీకు నచ్చింది ఇస్తున్నారు. దానితోనే సంతోష పడుతున్నాను.
ప్ర. భక్తులను ఆదరించి, ఆశీర్వదించి తల్లి.
జ. సంతోషంగా ఘనంగా అందుకున్నాను. పిల్లలకు, గర్భిణులకు ఏం ఇబ్బంది రానివ్వను. అందరినీ సంతోషంగా ఆనందంగా ఉండేలా చూసుకుంటాను.

# రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం

## కేంద్ర మంత్రి సహకారం కావాలని కోరిన సీఎం రేవంత్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు ప్రకటించిన తెలిసిందే. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇవ్వగా.. అధికారంలోకి రాగానే పలు గ్యారంటీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేశారు. అందులో రూ. 500కే గ్యాస్ సిలిండర్ పథకం కూడా ఒకటి. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఈ స్కీంను తెలంగాణలోని పేద ప్రజలకు అందిస్తున్నారు. ఈ పథకాన్ని పక్కాగా అమలు చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించిన సీఎం రేవంత్ రెడ్డి నేడు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరిని కలిశారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి మంత్రితో భేటీ అయ్యారు. తెలంగాణలో ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా రాయితీపై రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తున్న విషయాన్ని కేంద్ర మంత్రికి వివరించారు. ప్రభుత్వం పక్కా అమలు చేసేందుకు కేంద్రం సహకారం కోరారు. గ్యాస్ సిలిండర్ కోసం ప్రభుత్వం వినియోగదారులకు అందిస్తున్న రాయితీని ముందుగానే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ చేసిన స్పెషల్ రిక్వెస్ట్కు కేంద్రమంత్రి పూరి సానుకూలంగా స్పందించారు. ఈ విషయంపై చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు.

# గోదావరి ఉగ్రరూపం..కృష్ణమ్మ పరుగులు

- ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి లక్ష క్యూసెక్కులకు పైగా రాక
- జూరాల 27 గేట్ల ఎత్తివేత.. శ్రీశైలానికి లక్ష క్యూసెక్కులు!
- భద్రాచలంలో 45 అడుగులకు చేరిన నీటిమట్టం పెరుగుతున్న వరద
- రాష్ట్రంలో కొనసాగుతున్న ముసురు పెరిగిన చలి తీవ్రత



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తెలంగాణలో వానలు దంచికొడుతున్నాయి. ఎగువ రాష్ట్రాలలో వర్షాలు జోరుగా కురుస్తుండటంతో గోదావరి ఉగ్రరూపం దాల్చగా..కృాఎష్ణమ్మ పరుగులు తీస్తోంది. తెలంగాణలోని ఈ ప్రాజెక్టులు జల కళ సంతరించుకుంటున్నాయి. మరికొన్ని రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉండడం, వరద కొనసాగనుండడంతో పంటల సాగుపై ఆశావహ పరిస్థితులు కనిపిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో కృాఎష్ణా నదిపై ఉన్న తొలి ప్రాజెక్టు అయిన జూరాలలో ఆదివారం 27 గేట్లను ఎత్తారు. 1.29 లక్షల క్యూసెక్కుల ఇన్ఫ్లో ఉండగా.. 1.34 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల గేట్లు ఎత్తడంతో కృాఎష్ణమ్మ శ్రీశైలం వైపు పరుగులు పెడుతోంది. 95,786 క్యూసెక్కులు శ్రీశైలానికి చేరుతోంది. ఇది మరింత పెరిగే అవకాశం ఉంది. కాగా, ఆల్మట్టి జలాశయానికి 1,35,000 క్యూసెక్కుల ఇన్ఫ్లో ఉండగా, 1,50,000 క్యూసెక్కులను, నారాయణపూర్కు 1.25 లక్షల క్యూసెక్కుల ఇన్ఫ్లో ఉండగా, 25 గేట్లను ఎత్తి 1.45 లక్షల క్యూసెక్కులను జూరాలకు వదులుతున్నారు. కృాఎష్ణా ఉప నది తుంగభద్రకూ వరద కొనసాగుతోంది. 1.19 లక్షల క్యూసెక్కుల ఇన్ఫ్లో ఉంది. మరోవైపు గోదావరి, ప్రాణహిత, మంజీరా ఉప్పొంగడం, ఎగువ ప్రాంతాల్లో వర్షాలతో భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం వద్ద గోదావరి 9.50 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తోంది. మేడిగడ్డ బ్యారేజీకి ఆదివారం సాయంత్రానికి వరద 5.52 లక్షల క్యూసెక్కులకు పెరిగింది. 85 గేట్లను ఎత్తి, వచ్చిన నీటిని వచ్చినట్లే దిగువకు పంపిస్తున్నారు. అన్నారం బ్యారేజీకి 16,600 క్యూసెక్కుల ఇన్ఫ్లో ఉంది. ఈ రెండింటికీ తోడు ఆదిలాబాద్, మహారాష్ట్ర సరిహద్దులోని ప్రాణహిత, ఇంద్రావతి నదుల నుంచి ఇన్ఫ్లో వస్తుండటంతో సమ్మక్క బ్యారేజీ వద్ద గోదావరి ఉధృాఎతి పెరిగింది. 8.23 లక్షల క్యూసెక్కుల ఇన్ఫ్లో ఉంది. మహారాష్ట్రలో పడుతున్న వర్షాలతో గోదావరి, మంజీరా, హరిదా నదుల ద్వారా ఎస్సారెస్పీలోకి 18,518 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. కామారెడ్డి జిల్లా నిజాంసాగర్లోకి స్వల్పంగా వరద వస్తోంది. కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు కాగా 690 అడుగులు దాటింది. 25,968 క్యూసెక్కుల వరద వస్తోంది. 4 గేట్లను ఎత్తి 18,277 క్యూసెక్కులను గోదావరిలోకి వదులుతున్నారు. మహారాష్ట్రలో భారీ వర్షాలతో ప్రాణహిత ఉప్పొంగి ప్రవహిస్తోంది. భద్రాద్రి జిల్లా చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు ఛత్తీస్గఢ్ నుంచి వరద పోటెత్తుతోంది. భద్రాచలం వద్ద గోదావరి 45.1 అడుగులను చేరింది ఆదివారం మధ్యాహ్నం తొలి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. వరద మరింతగా పెరిగితే సోమవారం రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉంది. ముందుజాగ్రత్తగా ఎన్డీఆర్ఎఫ్ బృాఎందాన్ని రప్పించారు. మంచిర్యాల జిల్లాలోని ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి భారీగా వరద చేరుతోంది. వర్షాల కారణంగా మరో 25,069 క్యూసెక్కుల నీరు ఎల్లంపల్లిలోకి వస్తోంది. ప్రాజెక్టు గరిష్ఠ నీటిమట్టం 148 మీటర్లకు 142 మీటర్లకు చేరుకుంది. నల్లగొండ జిల్లా కేతేపల్లిలోని మూసీ ప్రాజెక్టుకు వరద తాకిడి కొనసాగుతోంది. ప్రస్తుత నీటిమట్టం 639 అడుగులు (3.15టీఎంసీలు)గా ఉంది. రాష్ట్రాన్ని ఆదివారం కూడా ముసురు వీడలేదు. రోజంతా వర్షం పడుతూనే ఉంది. ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. చిరు జల్లులకు తోడు గాలులతో చలి తీవ్రత పెరిగింది. హైదరాబాద్లో 22.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5.5 డిగ్రీలు పడిపోయాయి. హుస్సేన్సాగర్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం (513.41 మీటర్లు) సమీపానికి నీరు చేరడంతో తూమును తెరిచారు. వర్షాలతో జిల్లాల్లోని చెరువులు, కుంటలు, బావుల్లోకి దండిగా నీరు చేరుతోంది. చిన్న చెరువులు మత్తడి వరకు వచ్చాయి. వరంగల్ భద్రకాళి చెరువు అలుగు పారుతోంది. కాగా, నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలం వేంపల్లిలో అత్యధికంగా 18.55 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాలోని అన్ని మండలాల పరిధిలో 5 సెంటీమీటర్లపైనే వర్షం పడింది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో 10.15, ఇంద్రవెల్లిలో 8.80, జైనథ్, బేలలో 7 సెం.మీలుపైగా వాన పడింది. మూడు రోజుల పాటు కుంటాల, పొచ్చెర జలపాతాలకు పర్యాటకులకు అనుమతిని నిలిపివేశారు. కరీంనగర్ జిల్లాలో 24 గంటల్లో 5.25 సెంటీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. 15 మండలాల్లో 4 సెం.మీకు పైగానే వర్షం కురిసింది. అత్యధికంగా గంగాధర, హుజూరాబాద్ మండలాల్లో 7.86 సెం.మీ. వాన పడింది. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కుమరం భీం, వట్టివాగు ప్రాజెక్టుల్లోకి భారీగా వరద చేరుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పత్తి చేలల్లో నీళ్లు నిలిచాయి.

**వచ్చే మూడు రోజులూ వానలే..**

తెలంగాణలో వచ్చే మూడు రోజులూ వర్షాలు కురుస్తాయని, 30 కి.మీ. నుంచి 40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. చిలుకా సరస్సు వద్ద కేంద్రీకృాఎతమైన వాయుగుండం అల్ప పీడనంగా బలహీనపడిందని పేర్కొంది. మంచిర్యాల, ఆదిలాబాద్, కొమురంభీం, భద్రాద్రి, ఖమ్మం, సూర్యాపేట, నల్లగొండ, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ 9 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# 317 జీవోపై క్యాబినెట్ సబ్ కమిటీ భేటీ

## హాజరైన మంత్రులు దామోదర, శ్రీధర్ బాబు, పొన్నం



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: తెలంగాణ సచివాలయంలో 317 జీవో క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు దామోదర రాజనర్సింహా, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. 317 జీవో ప్రభావిత ఉద్యోగుల అభ్యర్థనలపై కమిటీ చర్చించనున్నారు. ఇప్పటికే స్పౌజ్, మెడికల్, మ్యూచువల్, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల భార్య/భర్త చేసుకున్న దరఖాస్తులపై కమిటీ సానుకూలంగా నిర్ణయం తీసుకుంది. మిగతా దరఖాస్తులపై శాఖల వారీగా నివేదికలు సిద్ధం చేసింది. 16వ తేదీ నాటికే జీఏడీకి చేరిన నివేదికలపై చర్చించనున్నారు. 2008 డీఎస్సీ బాధితులకు ఉద్యోగాలు ఇచ్చే అంశంలో విధివిధానాలపైనా సబ్ కమిటీ చర్చించే అవకాశం ఉంది. బాధితులకు ఆంధ్ర ప్రదేశ్ తరహాలో ఉద్యోగాలు ఇవ్వాలని మార్చి 14న జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుంది. విధివిధానాల ఖరారు బాధ్యతను క్యాబినెట్ సబ్ కమిటీకి ప్రభుత్వం అప్పగించింది. ఇప్పటికే ఉమ్మడి జిల్లాల వారీగా నష్టపోయిన అభ్యర్థుల వివరాలు విద్యాశాఖ సేకరించింది. బాధితులకు ఆరు వారాల్లోగా ఉద్యోగాలు ఇస్తామని జూన్ 27న హైకోర్టుకు ప్రభుత్వం తెలిపింది. ఆగస్టు 8 తదుపరి కోర్టు విచారణ జరుపనున్నారు. ఈ నేపథ్యంలో నేటి సమావేశంలో డీఎస్సీ 2008 బాధి తులకు ఉద్యోగాలు కల్పించే అంశంపై విధివిధానాలు ఖరారు చేసే అవకాశం ఉంది.

# పెద్దవాగు నిర్వాసితులందరినీ ఆదుకుంటాం

- ఇళ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ గృహాలు కట్టిస్తాం
- ఇసుక మేట వేసిన 400 ఎకరాల రైతులకు పరిహారమిస్తాం
- నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులకు నోటీసులిచ్చాం
- ప్రాజెక్ట్ మరమ్మతులకు తక్షణ సాయం రూ.8కోట్ల కేటాయింపు
- రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- పెద్దవాగు ప్రాజెక్ట్ గండి పరిశీలన



తెలంగాణ, బ్యూరో ప్రతినిధి : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఈ నెల 18వ తేదీన వరద ఉప్పొంగి గుమ్మడపల్లి గ్రామం వద్ద పెద్దవాగు ప్రాజెక్టు గండి పడి కట్ట తెగిన ప్రాంతాన్ని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం పరిశీలించారు. కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి ధ్వంసమైన ప్రాజెక్ట్ ప్రదేశంలో కలియతిరిగి చూసి ప్రాజెక్ట్ కు ఇంతటి గండి పడటం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక అధికారుల ద్వారా పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కోయరంగాపురం, గుమ్మడవల్లి, కొత్తూరు గ్రామాల్లో 51 మంది వరద ముంపు నిర్వాసితుల ఇళ్లకు మంత్రి పొంగులేటి స్వయంగా వెళ్లి పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. కొత్తూరు గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో మరణించిన శివ కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఆయా ప్రాంతాల్లో నిర్వాసితులను ఓదారుస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. కోయరంగాపురం గ్రామంలో విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నష్టం జరిగిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అదుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. 400 ఎకరాలు ఇసుక మేటతో పూడుకుపోయినట్లు తమ దృాఎష్టికి వచ్చిందని, ఎకరాకు రూ. 10 వేల చొప్పున తొలగింపు కోసం ఇస్తామని ప్రకటించారు. పత్తి, వరి పంటలు నష్టపోయిన రైతులకు విత్తనాలు ఉచితంగా ఇస్తామని తెలిపారు. వరదలో కొట్టుకుపోయిన ఒక్కో గొర్రె యజమానికి రూ.3వేలు, ఆవులు, గేదెలకు సంబంధించి యజమానికి రూ. 20,000వేలను ప్రభుత్వం ఇవ్వనుందని తెలిపారు. వరద వల్ల నీట మునిగి ఇళ్లను కోల్పోయిన వారందరికీ ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తామని మంత్రి అభయమిచ్చారు. ప్రాజెక్టు మూడు గేట్లతో 40 వేల క్యూసెక్యుల వరద విడుదల అవుతుందని, 70 వేల క్యూసెక్యులు వచ్చినప్పుడు అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రాజెక్ట్ గండి పడిందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. సరైన సమయానికి గేట్లు ఎత్తి ఉంటే ఇంతటి ముప్పు జరిగేది కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బాధ్యులైన అధికారులకు ఇప్పటికే షోకాజు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. వెంటనే ముఖ్యమంత్రితో మాట్లాడి తక్షణ మరమ్మతుల కోసం రూ.8 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. భూ కబ్జాలపై సర్వే చేయాలని కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు.పెద్దవాగు ప్రాజెక్ట్ భూములను కొందరు కబ్జా చేశారని స్థానిక రైతులు ఆరోపించగా మంత్రి పొంగులేటి వెంటనే స్పందించారు. వర్షాలు తగ్గాక పూర్తిస్థాయిలో సర్వే చేయించాలని కలెక్టర్ను ఆదేశించారు.41 మంది రైతు కూలీలను రక్షించేందుకు వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో మాట్లాడామని, హెలికాప్టర్ సహాయంతో వారిని కాపాడారని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ సర్కారుకు తెలంగాణ ప్రభుత్వ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సి ఈ ఏ.శ్రీనివాసరెడ్డి రెడ్డి, ఎస్పీ ఎస్ శ్రీనివాస రెడ్డి,కొత్తగూడెం ఆర్డీవో మధు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, ఎన్పీడీసీఎల్ ఎస్సీ బికం సింగ్, అశ్వరావుపేట తాసిల్దార్, డీఎస్పీ పాల్వంచ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# వర్షాలు, వరదలపై సీఎస్ శాంతికుమారి సమీక్ష

- వర్షాలు ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం
- ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని సూచన
- పునరావాస కేంద్రాల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలన్న సీఎస్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: వర్షాలు, వరదల ప్రభావంపై జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సమీక్ష నిర్వహించారు. మరో మూడు రోజులు వర్షాలు ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పునరావాస కేంద్రాల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు, తెగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాలని, భద్రాద్రి, ములుగు జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్ బృాఎందాలను మోహరించాలని అధికారులకు సీఎస్ ఆదేశాలు జారీ చేశారు.

## గ్రామ పంచాయతీల పట్ల కక్షపూరితంగా

# వ్యవహరించడం సరికాదు

## కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు విమర్శ

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని ఆరోపించారు. కేంద్రం నుంచి రూ.500 కోట్లు వచ్చినా విడుదల చేయట్లేదని అన్నారు. గ్రామ పంచాయతీల పట్ల ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. సర్పంచ్ లు ఆగమయ్యాం అని తనకు వినతిపత్రం ఇస్తున్నారని తెలిపారు. ప్రతిపక్షం తట్టిలేపితే కానీ ఈ ప్రభుత్వానికి సోయి లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కనీసం గ్రామ పంచాయతీల ట్రాక్టర్లకు డీజిల్ కూడా పోయట్లేదని అన్నారు. ఉపాధి హామీ నిధులు కేంద్రం రూ. 850 కోట్లు నిధులు విడుదల చేసింది. రూ. 350 కోట్ల గ్రాంట్లు రాష్ట్ర ప్రభుత్వం కలిపి ఇవ్వాలి.. అవి విడుదల చేయడం లేదని హరీష్ రావు పేర్కొన్నారు. చాలా చోట్ల బిల్లులు రాలేదని స్కూళ్లలో బాత్రూంలు ఓపెన్ చేయట్లేదని తెలిపారు. సర్పంచ్ ఎన్నికలు పెట్టకపోవడంతో చాలా నిధులు ఆగిపోతున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యపై అసెంబ్లీలో తనకు మాట్లాడే అవకాశం ఇవ్వట్లేదని.. తాను లేవగానే 8 మంది మంత్రులు లేచి అడ్డుకుంటున్నారని హరీష్ రావు చెప్పారు. రైతు రుణమాఫీపై రేషన్ కార్డు నిబంధనలు లేదు అన్నారు.. కానీ జీవో ఇవ్వలేదని హరీష్ రావు పేర్కొన్నారు. దీనితో రేషన్ కార్డు లేని వారికి రుణమాఫీ జరగలేదని తెలిపారు. , రేషన్ కార్డు నిబంధనల వల్ల నలభై శాతం వారికి రుణమాఫీ అవ్వట్లేదని అన్నారు. అసెంబ్లీ ముందు నాలుగు వరుసల కంచెలు వచ్చాయి..

# ఆర్ఆర్ఆర్ రోడ్డు నిర్మాణ పనులను వేగం చేయాలి



## రహదారుల నిర్మాణాలపై సెక్రటరీతో మంత్రి కోమటిరెడ్డిచర్చలు

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా.. జాతీయ రోడ్డు రవాణా, రహదారుల శాఖ కార్యదర్శి అనురాగ్ జైన్తో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశమయ్యారు. ఆర్ఆర్ఆర్ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అనురాగ్ జైన్కు మంత్రి తెలిపారు. అలాగే.. నల్గొండ బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని త్వరగా చేపట్టేందుకు ఎస్ఎఫ్సీ (స్టాండింగ్ ఫైనాన్స్ కమిటీ) మీటింగ్ ఏర్పాటు చేసి త్వరగా టెండర్లు పిలవాలని మంత్రి వెంకట్ రెడ్డి కోరారు. అంతేకాకుండా.. రాష్ట్రంలో 16 రాష్ట్ర రహదారులను.. జాతీయ రహదారులుగా మార్చే ప్రతిపాదనలపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని మంత్రి అనురాగ్ జైన్కు అభ్యర్థించారు. ఈ సమావేశంలో మంత్రితో పాటు ఆర్బీ స్పెషల్ సెక్రెటరీ దాసరి హరిచందన, ఇతర అధికారులు పాల్గొన్నారు. రహదారుల నిర్మాణాలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సెక్రటరీతో కులంకుషంగా చర్చించారు. నల్గొండ బైపాస్ నిర్మాణంపై వారంలో ఎస్ఎఫ్సీ ఏర్పాటు చేస్తామని అనురాగ్ జైన్ హామీ ఇచ్చారు.

# తెలంగాణలో క్రీడలను అభివృద్ధి చేస్తాం

- దీర్ఘకాలిక వ్యూహం-స్వల్పకాలిక లక్ష్యం
- పదేళ్లుగా కోమాలో తెలంగాణ క్రీడారంగం
- పటిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్తాం
- డివైఎస్ఓల సమావేశంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే. శివసేనారెడ్డి



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తెలంగాణ రాష్ట్రంలో క్రీడల అభివృాఎద్ధికి దీర్ఘకాలిక వ్యూహం–స్వల్పకాలిక లక్ష్యాలు అన్న విధానంతో ముందుకెళ్తామని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేనారెడ్డి అన్నారు. సోమవారం ఎల్ బి స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటీ అధికారులు జిల్లా క్రీడా, యువజన అభివృాఎద్ధి అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో క్రీడల అభివృాఎద్ధికి అవలంబించాల్సిన చర్యలపై స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, డివైఎస్ఓ లు, కోచులు మరియు సిబ్బందితో సుదీర్ఘంగా సమావేశం నిర్వహించామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పది సంవత్సరాలలో అన్న అన్ని రంగాల మాదిరిగానే క్రీడారంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించారని, పదేళ్లలో కెసిఆర్ ప్రభుత్వం అవలంబించిన విధానాల వల్ల క్రీడా రంగం కోమాలోకి వెళ్లిందని, ఏళ్ల తరబడి నూతన క్రీడా విధానం అంటూ మాటలు చెప్పారే తప్ప ఎటువంటి క్రీడాభివృాఎద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంచలంచలుగా అన్ని విషయాలను సమీక్షిస్తూ, క్రీడారంగా భవిష్యత్తుకు అవసరమైన వినూత్న పద్ధతుల ద్వారా ముందుకెళ్లే విధంగా చర్యలు చేపడతామన్నారు. క్రీడారంగా నిష్ణాతులు,వివిధ క్రీడా ప్రముఖులు, అవార్డు గ్రహీతలు కోచులు, యావత్తు క్రీడా సమాజంతో చర్చించి అవసరమైన విధాన ప్రకటనతో ముందుకెళ్దామని అయన అధికారులను కోరారు. క్రీడల అభివృాఎద్ధికి కార్పొరేట్ సహకారం తీసుకోవడానికి, సి ఎస్ ఆర్ నిధులతో వివిధ కార్యక్రమాలు రూపొందించి ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాలని ఆయన అధికారులకు సూచించారు.
క్రీడాకారుల సంక్షేమంలో క్రీడాకారులను ప్రోత్సహించే క్రీడా శిక్షణ కార్యక్రమాలలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని,. స్పోర్ట్స్ అథారిటీ నిర్వహిస్తున్న వివిధ క్రీడ ఆకాడమీల పనితీరు మెరుగుదలపై దృాఎష్టి సారించాలని ఆయన అధికారులను ఆదేశించారు. వివిధ జిల్లాల డివై ఎస్ ఓ లు మాట్లాడుతూ, ఆయా జిల్లాల్లో సిబ్బంది మరియు కోచ్ ల కొరత , తోపాటు వివిధ జిల్లాల్లో కొన్ని పరిపాలన పరమైన ఇబ్బందులను చైర్మన్ దృాఎష్టికి తీసుకురాగా, వాటన్నింటినీ పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. అన్ని అంశాలపై త్వరలోనే ఒక సమావేశం నిర్వహించి అన్ని సమస్యల పరిష్కారానికి దశలవారీగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి కె.సోనీ బాలాదేవి,డిప్యూటీ డైరెక్టర్లు శ్రీమతి అనురాధ,సూర్యలత, చంద్రారెడ్డి, రవీందర్, సుజాత, ఇంజనీర్ అశోక్,స్టేడియం అడ్మినిస్ట్రేటర్లు, డి వై ఎస్ ఓ లు కోచులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ష్టి సారించిన సీఎం రేవంత్ రెడ్డి నేడు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరిని కలిశారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి మంత్రితో భేటీ అయ్యారు. తెలంగాణలో ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా రాయితీపై రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తున్న విషయాన్ని కేంద్ర మంత్రికి వివరించారు. ప్రభుత్వం పక్కా అమలు చేసేందుకు కేంద్రం సహకారం కోరారు. గ్యాస్ సిలిండర్ కోసం ప్రభుత్వం వినియోగదారులకు అందిస్తున్న రాయితీని ముందుగానే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ చేసిన స్పెషల్ రిక్వెస్ట్కు కేంద్రమంత్రి పూరి సానుకూలంగా స్పందించారు. ఈ విషయంపై చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు

# నేడు బీఆర్ఎస్ఎల్పీ సమావేశం



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః ఈ నెల 23న మధ్యాహ్నం ఒంటి గంటకు బీఆర్ఎస్ఎల్పీ సమావేశం జరగనుంది. తెలంగాణ భవన్లో జరిగే ఈ సమావేశానికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ హాజరు కావాలని పార్టీ అధి నాయకత్వం ఆదేశాలు జారీ చేసింది. బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు. ఈ నెల 23 నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. రేపు ఉదయం 11 గంటలకు శాసనసభలో గవర్నర్ సీపీ రాధాకృాఎష్ణన్ ప్రసంగం చేయనున్నారు. అనంతరం సభ వాయిదా పడనుంది. బీఏసీ సమావేశంలో అసెంబ్లీ నిర్వహణ తేదీలను ఖరారు చేయనున్నారు. ఇక 25వ తేదీన అసెంబ్లీలో డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. అదే రోజు ఉదయం 9 గంటలకు శాసనసభలో సీఎం రేవంత్ అధ్యక్షతన కేబినెట్ సమావేశం కానుంది. ఈ సమావేశంలో బడ్జెట్కు ఆమోదం తెలుపనున్నారు. అనంతరం శాసనసభలో భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం చదివి వినిపించనున్నారు.

# బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రధానులు



**జూలై 23, మంగళవారం ఉదయం 11 గంటలకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఫిబ్రవరిలో జరిగిన మధ్యంతర బడ్జెట్‌తో సహా నిర్మలా సీతారామన్ ఇప్పటివరకు వరుసగా ఏడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. మోదీ 3.0 ప్రభుత్వానికి ఇదే తొలి బడ్జెట్ కావడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి పూర్తిస్థాయి బడ్జెట్ ఎలా ఉండబోతోంది.? ఏయే సెక్టార్లకు మోదీ సర్కార్ గుడ్ న్యూస్ అందించనుంది.? అనే ప్రశ్నలకు మరికొద్ది గంటల్లో సమాధానాలు తేలనున్నాయి.**

నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం రెండు మూడు గంటల పాటు సాగే అవకాశం ఉంది. మధ్యంతర బడ్జెట్ సమయంలో ఆమె తన ప్రసంగాన్ని కేవలం 87 నిమిషాలు మాత్రమే చేసింది. ఇక ఆమె 2020 బడ్జెట్ ప్రసంగం 160 నిమిషాలు, అంటే 2 గంటల 40 నిమిషాల నిడివి ఉంది. ఇది లా ఉంటే.. కేంద్ర బడ్జెట్ 2024ను లైవ్లో చాలా చోట్ల వీక్షించవచ్చు. సంసద్ టీవీ, దూరదర్శన్ ఛానెల్లతో పాటు.. ఆయా టీవీల యూట్యూబ్ ఛానెళ్లలో కూడా చూడవచ్చు. ఇదే కాదు.. టీవీ9 ఛానెల్, యూట్యూబ్ ఛానెల్లోనూ బడ్జెట్ ప్రత్యక్ష ప్రసారంతో పాటు బడ్జెట్ ముఖ్యాంశాలను వీక్షించవచ్చు. లైవ్ బ్లాగ్ ద్వారా బడ్జెట్ లైవ్ స్ట్రీమింగ్, బ్రేకింగ్స్, కీలక విషయాలు, పన్ను మార్పులు లాంటివి టీవీ9 తెలుగు వెబ్సైట్లో చూడవచ్చు.

## బడ్జెట్: ఆసక్తికరమైన విషయాలు..

భారతదేశవు మొదటి బడ్జెట్ను 7 ఏప్రిల్ 1860న జేమ్స్ విల్సన్ సమర్పించారు. నవంబర్ 26, 1947న స్వతంత్ర భారతదేశంలో బడ్జెట్ను సమర్పించిన మొదటి వ్యక్తి షణ్ముఖం చెట్టి. ఆర్థిక మంత్రి సిడి దేశ్ముఖ్ 1950 నుండి 1956 వరకు ఏడు బడ్జెట్లను సమర్పించారు. ఇందులో 1952 మధ్యంతర బడ్జెట్ కూడా ఉంది. దేశ్ముఖ్ తర్వాత ఏడు బడ్జెట్లు సమర్పించిన రికార్డు నిర్మలా సీతారామన్ పేరిట ఉంది. కేంద్ర బడ్జెట్ను ప్రవేశపెట్టిన తొలి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. ప్రధాని హోదాలో ఇందిరాగాంధీ, నెహ్రూ, మొరార్జీ దేశాయ్, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్లు బడ్జెట్ను ప్రవేశపెట్టారు. భారతదేశంలో అత్యధిక బడ్జెట్లను సమర్పించిన వ్యక్తిగా మొరార్జీ దేశాయ్ రికార్డు సృాఎష్టించారు.

## బడ్జెట్ సమర్పించడంలో రికార్డులు:


అత్యధికంగా బడ్జెట్లను సమర్పించింది మొరార్జీ దేశాయ్. ఆర్థిక మంత్రిగా ఆయన తన హయాంలో మొత్తం పది బడ్జెట్లు ప్రవేశపెట్టారు. ఇప్పటికీ ఆయనదే రికార్డు. ఆ తర్వాత స్థానాల్లో పి.చిదంబరం(9 బడ్జెట్లు), ప్రణబ్ ముఖర్జీ(8), యశ్వంత్ సిన్హా(8), నిర్మలా సీతారామన్ (7), మన్మోహన్ సింగ్(6) నిలిచారు.


## ఏడున్నర దశాబ్దాల్లో ఎన్నో మార్పులు చెందిన బడ్జెట్

ఏడున్నర దశాబ్దాల కాలంలో దేశ ఆర్థిక ముఖ చిత్రమే మారిపోయింది. బడ్జెట్ సమర్పణకు సంబంధించి కూడా కాలక్రమంలో పలు మార్పులు చోటుచేసుకున్నాయి. వాస్తవానికి బగెట్ అనే ఫ్రెంచి పదం నుంచి బడ్జెట్ వచ్చింది. బగెట్ అంటే చిన్న బ్యాగ్ అని అర్థం. బడ్జెట్ పత్రాలను ఆ బ్యాగ్లో పెట్టుకుని వచ్చేవారు.

## టాబ్లెట్ రంగప్రవేశం..

కాలక్రమంలో బ్యాగ్ స్థానంలో బ్రీఫ్ కేసు చేరింది. 2019లో నిర్మలా సీతారామన్ బ్రీఫ్ కేసుకు బదులుగా సంప్రదాయ బహీఖాతాను జాతీయ చిహ్నం ఉన్న ఎర్రటి వస్త్రంలో తీసుకొచ్చారు. 2021లో దానిని మార్చేశారు. ఆధునికతకు అద్దం పడుతూ టాబ్లెట్తో బడ్జెట్ సమావేశానికి హాజరయ్యారు. అలా డిజిటల్ ఇండియా దిశగా అడుగులేశారు.





## మొరార్జీ దేశాయ్



భారత దేశానికి నాలుగో ప్రధానమంత్రిగా మొరార్జీ రాంచోడ్జీ దేశాయ్ పనిచేశారు. అంతకు ముందు ఆయన ఆర్థిక మంత్రి హోదాలో ఉన్నప్పుడు ఆయన రికార్డులే వేరు. ఎవరూ అధిగమించలేని రీతిలో అత్యధికంగా పది సార్లు బడ్జెట్ను మొరార్జీ దేశాయ్ సమర్పించారు. 1959 నుంచి 1964 వరకు, తిరిగి 1967 నుంచి 1969 వరకు మొరార్జీ మొత్తం 8 వార్షిక బడ్జెట్లు, 2 తాత్కాలిక బడ్జెట్లు ప్రవేశపెట్టారు. ఆర్థిక మంత్రిగా ఆయన మరో విశిష్ఠతను కూడా సొంతం చేసుకున్నారు. పుట్టినరోజు నాడే బడ్జెట్ సమర్పించిన ఏకైక ఆర్థిక మంత్రి ఆయనే. మొరార్జీ ఫిబ్రవరి 29న జన్మించారు. అంటే లీపు సంవత్సరం. 2016 వరకు బడ్జెట్ను ఫిబ్రవరి నెలలో చివరి వర్కింగ్ డే రోజు సమర్పించేవారు. ప్రతి నాలుగేళ్లకు ఒకసారి వచ్చే లీపు సంవత్సరంలో ఫిబ్రవరి 29న బడ్జెట్ లోక్ సభ ముందుకొచ్చేది. అలా ఆయన ఆర్థిక మంత్రిగా ఉన్న కాలంలో రెండు లీపు సంవత్సరాలు వచ్చాయి. 1964, 1968 సంవత్సరాల్లో ఫిబ్రవరి 29న ఆయన పార్లమెంట్ బడ్జెట్ సమర్పించారు. అలా రెండు సార్లు తన పుట్టిన రోజునాడే బడ్జెట్లు ప్రవేశపెట్టిన ఘనత మొరార్జీ దేశాయ్కే దక్కింది. మొరార్జీ పేరున ఉన్న ఎక్కువసార్లు బడ్జెట్ సమర్పించిన రికార్డును బ్రేక్ చేసే నిర్మలా సీతారామన్కు ఉంది. మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక నిర్మలా సీతారామన్ పూర్తి అయిదేళ్లు ఆర్థిక మంత్రిగా ఉంటే ఆమె ఈ రికార్డును బ్రేక్ చేసే అవకాశాలున్నాయి.

భారతదేశంలో ప్రతీ సంవత్సరం పార్లమెంటులో బడ్జెట్ను ప్రవేశపెట్టేది ఆర్థిక మంత్రులు కదా? కానీ దానికి భిన్నంగా మన ప్రధాన మంత్రులు కూడా బడ్జెట్ను పార్లమెంట్కు సమర్పించారు. ఇలా చరిత్రలో మూడు సార్లు జరిగింది. ఆ మూడు సార్లు కూడా నెహ్రూ-గాంధీ కుటుంబానికి చెందిన ప్రధానులే బడ్జెట్ను ప్రవేశ పెట్టడం ఓ రికార్డ్. ఈ పరిస్థితి ఎదుర్కొన్న తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ. నాటి ఆర్థిక మంత్రి టీటీ కృాఎష్ణమాచారి రాజీనామా చేయడంతో ప్రధాని నెహ్రూయే దానిని సమర్పించాల్సి వచ్చింది. 1958-59 బడ్జెట్ను ఫిబ్రవరి 13, 1958న నెహ్రూ ప్రవేశపెట్టారు.

**రెండు భాషలు..**

బడ్జెట్ను తొలుత ఆంగ్లంలో మాత్రమే ప్రచురించేవారు. 1955లో కాంగ్రెస్ ప్రభుత్వం దానిని మార్చేసింది. ఇంగ్లిష్తో పాటు హిందీలోనూ ప్రింట్ చేయడం ఆ ఏడాది నుంచి ఆరంభమైంది.

## బడ్జెట్ సంప్రదాయం.. సమయం, రోజు

బడ్జెట్ను ఫిబ్రవరిలో చివరి వర్కింగ్ డే నాడు సాయంత్రం 5గంటలకు సమర్పిస్తూ వచ్చేవారు. బ్రిటిషర్ల హయాం నుంచి వస్తున్న సంప్రదాయమిది. అయితే 1999 నుంచి ఉదయం 11 గంటలకే బడ్జెట్ను సమర్పించే పద్ధతిని అమల్లోకి తెచ్చారు. యశ్వంత్ సిన్హా ఆర్థికమంత్రిగా ఉన్నప్పుడు ఈ మార్పు జరిగింది. అలాగే బడ్జెట్ను సమర్పించే రోజు కూడా మారిపోయింది. 2016 వరకు ఫిబ్రవరిలో చివరి రోజు బడ్జెట్ను పెట్టేవారు. 2017లో దానిని మార్చేసి.. ఫిబ్రవరి 1వ తేదీనే సమర్పించడం ఆరంభించారు. బ్రిటీషర్ల కాలం నాటి పద్ధతికి స్వస్తి పలికి.. అరుణ్జైట్లీ ఫిబ్రవరి 1, 2017న బడ్జెట్ను పార్లమెంట్ ముందుంచారు.

## ముద్రణకు స్వస్తి

కొవిడ్-19 మహమ్మారి కారణంగా అన్ని రంగాల్లోనూ ఎన్నో అనూహ్య మార్పులు సంభవించాయి. బడ్జెట్ ముద్రణను నిలిపివేశారు. 1950 వరకు రాష్ట్రపతి భవన్లో బడ్జెట్ను ముద్రించేవారు. కానీ అప్పట్లో బడ్జెట్ వివరాలు లీకైన నేపథ్యంలో ముద్రణను ఢిల్లీలోని మింటో రోడ్లోని ప్రెస్కు మార్చారు. 1980లో నార్త్ బ్లాక్ బేస్మెంట్లో శాశ్వత పద్ధతిలో ప్రభుత్వ ప్రెస్ను ఏర్పాటు చేసి ముద్రిస్తూ వచ్చారు. 2021లో కొవిడ్ కారణంగా ముద్రణను నిలిపివేశారు. కాగితాలు, పుస్తకాల రూపంలో కాకుండా ఎలక్ట్రానిక్ పద్ధతిలో పార్లమెంట్ సభ్యులకు బడ్జెట్ ప్రతులను అందజేయడం 2021లో ఆరంభమైంది. కాగిత రహిత బడ్జెట్ ప్రవేశపెట్టడం ఇదే తొలిసారి. ఇప్పుడు మొబైల్ యాప్ లోనూ బడ్జెట్ పత్రాలను అందుబాటులో తీసుకొచ్చారు.

## సుదీర్ఘ ప్రసంగం



బడ్జెట్ సమర్పణ సందర్భంగా ఆర్థిక మంత్రి ప్రసంగిస్తారు. భారత చరిత్రలో సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం చేసింది ఎవరో తెలుసా? నిర్మలా సీతారామన్. 1 ఫిబ్రవరి 2020న ఆమె బడ్జెట్ను(2020-21) సమర్పించి.. 2 గంటల 42 నిమిషాలు మాట్లాడారు. అదే ఇప్పటివరకు రికార్డు. జశ్వంత్ సింగ్ 2003 బడ్జెట్ సమర్పణ సమయంలో 2 గంటల 13 నిమిషాలు ప్రసంగించారు. బడ్జెట్ ప్రసంగానికి అతి తక్కువ సమయం తీసుకున్న ఆర్థికమంత్రి ప్రణబ్ ముఖర్జీ. 1982లో ఆయన 1 గంట 35 నిమిషాల్లోనే ప్రసంగాన్ని ముగించారు. షార్టెస్ట్ ఆర్థిక మంత్రి.. లాంగెస్ట్(సుదీర్ఘ) బడ్జెట్ను సమర్పించారంటూ నాటి ప్రధాని ఇందిరాగాంధీ చమత్కరించారు. సంక్షిప్తం, పొట్టి అనే రెండు అర్థాలతో ఆమె షార్టెస్ట్ అనే పదాన్ని వినియోగించి చతురత ప్రదర్శించారు. ప్రణబ్ ముఖర్జీ పొట్టిగా ఉంటారన్న విషయం తెలిసిందే.



## పదాల లెక్కలో మన్మోహన్ సింగ్ రికార్డు

పదాల లెక్కన తీసుకుంటే మన్మోహన్సింగ్దే సుదీర్ఘ ప్రసంగమని చెప్పాలి. 1991లో ప్రధాని పీవీ నర్సింహారావు హయాంలో మన్మోహన్ బడ్జెట్ను ప్రవేశపెట్టిన సందర్భంగా చేసిన ప్రసంగంలో 18,650 పదాలు ఉన్నాయి. ఈ విషయంలో అరుణ్ జైట్లీకి రెండో స్థానం దక్కుతుంది.

2018లో 18,604 పదాలతో ఆయన బడ్జెట్ ప్రసంగం కొనసాగింది. మొత్తం 1 గంట 49 నిమిషాల పాటు ఆయన ప్రసంగించారు. ఇక క్లుప్తంగా, తక్కువ పదాలతో బడ్జెట్ ప్రసంగం చేసిన ఘనత హీరూభాయ్ ముల్జీభాయ్ పటేల్కు దక్కుతుంది. 1977లో ఆయన 800 పదాలతో తన ప్రసంగాన్ని ముగించడం విశేషం.



## ఇందిరా గాంధీకీ తప్పలేదు


1970లో కూడా ఇదే పరిస్థితి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీకి ఎదురైంది. ఆర్థిక మంత్రిగా ఉన్న మొరార్జీ దేశాయ్ రాజీనామా చేయడంతో.. ఆ శాఖ బాధ్యతలను కూడా ప్రధాని ఇందిరా గాంధీయే నిర్వర్తించారు. దాంతో బడ్జెట్ ప్రవేశపెట్టిన తొలి మహిళగా ఆమె చరిత్రలో నిలిచారు.



## మూడోసారి రాజీవ్ గాంధీ

ఇక కేంద్ర బడ్జెట్ పార్లమెంటులో సమర్పించిన మూడో ప్రధాని రాజీవ్ గాంధీ. రాజీవ్ గాంధీ మంత్రివర్గం నుంచి వీపి సింగ్ రాజీనామా చేసి.. ఆయన ప్రభుత్వంతోనూ తెగదెంపులు చేసుకున్నారు. అప్పుడు రాజీవ్ గాంధీ.. ఆర్థిక మంత్రి అవతారం ఎత్తారు. 1987-88 సంవత్సరానికి గాను ఆయనే బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇలా నెహ్రూ-గాంధీ కుటుంబానికి చెందిన ముగ్గురు కుటుంబసభ్యులు ప్రధాన మంత్రి పదవిలో ఉంటూనే పార్లమెంటులో కేంద్ర బడ్జెట్ సమర్పించారు.

**విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో, 9391618181**



# డ్యాన్సర్లే అథ్లెట్లు పారిస్ ఒలింపిక్స్‌లో బ్రేక్ డ్యాన్స్

పారిస్‌: అందరికీ అర్థమయ్యేలా చెప్పాలంటే బ్రేక్ డ్యాన్స్. ఇప్పటి వరకు బ్రేక్ డ్యాన్సును సినిమాల్లో లేదా ఏదైనా డ్యాన్స్ షోలో చూసుంటాం. కానీ, ఇప్పుడు పారిస్ విశ్వక్రీడల్లో చూడబోతున్నాం. ఓపెనింగ్ సెర్మనీలోనో లేదా క్లోజింగ్ సెర్మనీలోనో కాదు. పతక పోటీల్లో.. అవునండి.. ఇది నిజం. పారిస్ ఒలింపిక్స్లో బ్రేక్ డ్యాన్స్ ఓ క్రీడా ఈవెంట్.

బ్రేకింగ్ను ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ క్రీడగా గుర్తించింది. పారిస్ విశ్వక్రీడల్లో బ్రేక్ డ్యాన్సును ఓ క్రీడా అంశంగా చేర్చింది. సమ్మర్ ఒలింపిక్స్లో బ్రేకింగ్ కనిపించడం ఇదే తొలిసారి. 2018లో జరిగిన యూత్ ఒలింపిక్ గేమ్స్లో బ్రేకింగ్ తొలిసారిగా ప్రదర్శించబడింది. పారిస్ విశ్వక్రీడల్లో పురుషుల(బీ-బాయ్స్), మహిళల(బీ-గర్ల్స్) ఈవెంట్లు జరగనున్నాయి. ప్రతి విభాగంలో 16 మంది పాల్గొంటారు. ఆగస్టు 9, 10 తేదీల్లో ఈ ఈవెంట్ జరగనుంది. ప్రతి విభాగంలో నాలుగు గ్రూపులు ఉంటాయి. ప్రతి గ్రూపు నుంచి ఇద్దరు క్వార్టర్ ఫైనల్సు చేరుకుంటారు. ఆ తర్వాత సెమీస్, పతక పోటీలు నిర్వహిస్తారు. ఐదు గంటల్లో ఈ ఈవెంట్ ముగియనుంది.

విజేతను ఎలా నిర్ణయిస్తారు?

బ్రేకింగ్లో పాల్గొనే అథ్లెట్లను బ్రేకర్లుగా పిలుస్తారు. డ్యాన్స్ షోలో మాదిరిగానే జడ్జీలు బ్రేకర్లకు తమ ప్రదర్శన ఆధారంగా స్కోర్లు ఇస్తారు. అయితే, జడ్జీలు ఐదు కేటగిరీల్లో(సంగీతం, పదజాలం, వాస్తవికత, సాంకేతికత, అమలు) బ్రేకర్ పర్ఫామెన్సును అంచనా వేస్తారు. అలాగే, విస్తారమైన డ్యాన్స్ కదలికలు, గాలి మరల వంటి కదలికలు, ఆరు దశల ఫుట్వర్క్తోసహా ఫ్రీజింగ్, డీజే వంటివి ఆధారంగా జడ్జీలు స్కోర్లు ఇస్తారు. ప్రతి రౌండ్లో అత్యధిక స్కోరు పొందిన వారు తర్వాతి రౌండ్కు చేరుకుంటారు.

# భవిష్యత్‌లో 3 ఫార్మాట్లకు వేర్వేరు జట్లు?

## శ్రీలంక పర్యటనతో హెడ్ కోచ్ గౌతం గంభీర్ ప్రస్థానం



ఢిల్లీ : టీమ్ఇండియా ఇటీవల పొట్టి ప్రపంచకప్ నెగ్గి.. సుదీర్ఘ ఐసీసీ ట్రోఫీల కలను నెరవేర్చుకుంది. ఆ తర్వాత జింబాబ్వే పర్యటనలోనూ అదరగొట్టింది. ప్రస్తుతం శ్రీలంకతో టీ20, వన్డే సిరీస్లకు సిద్ధమైంది. ఈ పర్యటనతోనే హెడ్ కోచ్ గౌతం గంభీర్ ప్రస్థానం ప్రారంభం కానుంది. అతడి మార్గనిర్దేశంలో టీమ్ఇండియాలో గణనీయమైన మార్పులు రానున్నట్లు పలువురు క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు, టీమ్ఇండియా ప్రధాన కోచ్గా బాధ్యతలు చేపట్టిన గౌతమ్ గంభీర్ మొదటిసారి ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి తన విజన్ ఏంటో వెల్లడించాడు.

టీమ్ఇండియా భవిష్యత్తు ప్రణాళికలను గంభీర్ వెల్లడించాడు. భవిష్యత్లో టీ20, వన్డేలు, టెస్టులకు భారత్ మూడు వేర్వేరు జట్లు కలిగి ఉండే అవకాశాలను అతడు తోసిపుచ్చలేదు. ముంబయిలో మీడియాతో మాట్లాడుతూ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, రవీంద్ర జడేజాలు టీ20ల్లో లేరు. ప్రపంచస్థాయిలో గొప్ప ఆటగాళ్లు పొట్టి ఫార్మాట్ నుంచి రిటైర్ అయిన నేపథ్యంలో టీ20ల్లో పెద్ద మార్పులు చోటుచేసుకోనున్నాయి. భవిష్యత్లో మూడు ఫార్మాట్లకు మూడు వేర్వేరు జట్లు ఉంటాయని నేను ఇప్పుడే చెప్పలేను. అయితే ఇది జరిగే అవకాశం ఉంది అని స్పష్టం చేశాడు.

వన్డేలు, టెస్టుల్లో మనం ఎంత నిలకడగా ఉంటే అంత మంచింది. ఈ రెండు ఫార్మాట్లలో ఎక్కువ మంది ఆటగాళ్లు ఆడగలిగితే ఏ జట్టుకైనా మంచింది. ఇది నా అభిప్రాయం అని గంభీర్ వెల్లడించాడు.

గంభీర్తోపాటు ఈ మీడియా సమావేశంలో పాల్గొన్న చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ కూడా ఈ అంశంపై తన అభిప్రాయాలను వెల్లడించాడు. మూడు ఫార్మాట్లలో గొప్పగా ఆడే ఆటగాళ్లు మీ వద్ద ఉన్నప్పుడు.. వారిని చేర్చాలి. ఎందుకంటే వారు నాణ్యమైన ఆటగాళ్లు గనక. మూడు ఫార్మాట్లలో అదే ఆటగాళ్లను ఆడించడం లేదా భిన్నమైన ఆటగాళ్లను ఆడించడం ఏదైనా.. ఇది మీరు ఆడుతున్న ఫార్మాట్లో మంచి సమతుల్యత తీసుకురావడం గురించి మాత్రమే. మూడు ఫార్మాట్లలో ఆడేందుకు తగినంత మంది ఆటగాళ్లు ఉన్నప్పుడు.. ఉత్తమమైన 15 మందిని ఎంచుకోవడానికే ప్రయత్నించాలి అని వెల్లడించాడు.

శ్రీలంక పర్యటనలో భాగంగా టీమ్ఇండియా మూడు మ్యాచ్ల టీ20 సిరీస్ను సూర్యకుమార్ నాయకత్వంలో ఈ నెల 27 నుంచి ఆడనుంది. ఆ తర్వాత ఆగస్టు 2 నుంచి రోహిత్ శర్మ కెప్టెన్సీలో మూడు వన్డేల్లో తలపడనుంది.

ఆసియా కప్.. చరిత్ర సృష్టించిన చమరి ఆటపట్టు

# చిత్తుగా ఓడిన మలేసియా



మహిళల ఆసియాకప్ టీ20 టోర్నమెంట్లో శ్రీలంక కెప్టెన్ చమరి ఆటపట్టు చరిత్ర సృష్టించింది. ఉమెన్స్ ఆసియా కప్లో సెంచరీ బాదిన తొలి క్రికెటర్గా రికార్డుల్లోకెక్కింది. సోమవారం మలేసియాతో జరిగిన మ్యాచ్లో ఆమె ఈ ఘనత సాధించింది. ఈ మ్యాచ్లో చమరి ఆటపట్టు (119; 69 బంతుల్లో 14 ఫోర్లు, 7 సిక్సు) శతకంతో వీరవిహారం చేసింది. ఈ మ్యాచ్లో మలేసియాపై శ్రీలంక 144 పరుగుల తేడాతో భారీ విజయం అందుకుంది. మహిళల టీ20 క్రికెట్లో శ్రీలంకకు పరుగుల పరంగా ఇదే అతిపెద్ద విజయం. తొలుత బ్యాటింగ్ చేసిన లంక.. ఆటపట్టు సెంచరీ చేయడంతో నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసింది. హర్షిత మాధవి (26), అనుష్క సంజీవని (31) ఫర్వాలేదనిపించారు. లక్ష్యఛేదనలో శ్రీలంక బౌలర్ల ధాటికి మలేసియా బ్యాటర్లు విలవిల్లాడారు. ఆ జట్టు 19.5 ఓవర్లలో 40 పరుగులకే కుప్పకూలింది. ఎల్సా హంటర్ (10) మాత్రమే రెండంకెల స్కోరు చేసింది. నలుగురు డకౌట్ కాగా.. ఐనా నజ్వా (9), మహిరా (7), వాన్ జూలియా (3), హమీజా హాషిమ్ (3), ఎలీసా (1), అమలిన్ సోర్ఫినా (1) వరుసగా పెవిలియన్ బాటపట్టారు. శ్రీలంక బౌలర్లలో శశినీ 3, కావ్య కావింది 2, కవిషా దిల్హారి 2, ఇనోషి ప్రియదర్శని, సచిని నిసంసల, అమ కాంచన ఒక్కో వికెట్ పడగొట్టారు.

# కోహ్లీ కాదు.. సచిన్ టెస్టు స్కోరును అధిగమించే బ్యాటర్ అతడే









ముంబైః రికార్డులు ఉన్నదే.. ఎవరో ఒకరు బద్దలు కొట్టేందుకు. కాకపోతే కాస్త ఆలస్యం కావచ్చు. ఇప్పుడీ జాబితాలో సచిన్ తెందూల్కర్ అత్యధిక టెస్టు పరుగుల రికార్డు ఉంది. టెస్టు క్రికెట్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ సచిన్ తెందూల్కర్. 200 టెస్టుల్లో 15,921 పరుగులు చేసిన సచిన్ దరిదాపుల్లో ఎవరూ లేరు. ప్రస్తుత క్రికెటర్లలో ఇంగ్లాండ్ బ్యాటర్ జో రూట్ మాత్రమే ఈ రేసులో నిలిచాడు. ఇప్పటి వరకు 142 టెస్టులు ఆడిన రూట్ 11,940 పరుగులతో ఉన్నాడు. తాజాగా విండీస్పై రెండో టెస్టులోనూ ఈ ఇంగ్లాండ్ బ్యాటర్ సెంచరీ సాధించాడు. దీంతో భవిష్యత్తులో సచిన్ రికార్డును అధిగమించే సత్తా రూట్కు మాత్రమే ఉందని.. విరాట్, కేన్ విలియమ్సన్ వల్ల కష్టమేనని ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైకెల్ వాన్ వ్యాఖ్యానించాడు.

మరికొద్ది రోజుల్లో ఇంగ్లాండ్ తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్గా రూట్ నిలుస్తాడు. అలెస్టర్ కుక్ (12,472) కంటే కాస్త వెనుకనే ఉన్నాడు. భవిష్యత్తులో సచిన్ రికార్డునూ అధిగమిస్తాడు. గతంలో మాదిరిగా ఆచితూచి ఆడటం లేదు. దూకుడుగానే పరుగులు రాబడుతున్నాడు. నాణ్యమైన క్రికెట్ ఆడుతున్నాడు అని మైకెల్ వాన్ తెలిపాడు. ఈ జాబితాలో కోహ్లి (8,848), కేన్ (8,743) చాలా దూరంలో ఉన్నారు.

ఆరో స్థానంలోకి ఇంగ్లాండ్ వెస్టిండీస్పై రెండో టెస్టులో ఇంగ్లాండ్ 241 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది.

384 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన విండీస్ 143 రన్స్కే ఆలౌటైంది. ఇంగ్లాండ్ రెండు ఇన్నింగ్స్లోనూ 400+ పరుగులు సాధించడం గమనార్హం. ఇదే టెస్టు క్రికెట్ చరిత్రలో అరుదైన ఘనత. తాజా విజయంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ పాయింట్ల పట్టికలో ఇంగ్లాండ్ (31.25 శాతం) ఆరో స్థానానికి చేరుకుంది. వచ్చే ఏడాది మార్చిలోగా తొలి రెండు స్థానాల్లో నిలిచే జట్లు ఫైనల్లో తలపడతాయి. ప్రస్తుతం భారత్ (68.52 శాతం), ఆస్ట్రేలియా (62.50 శాతం) ముందు వరుసలో కొనసాగుతున్నాయి. విండీస్తో చివరి టెస్టు మ్యాచ్ (జులై 26-30)లోనూ ఇంగ్లాండ్ గెలిస్తే పాక్ను వెనక్కి నెట్టి ఐదో స్థానంలోకి వచ్చే అవకాశం ఉంటుంది.

తొలిసారి చూసినప్పుడు

# మైండ్‌లో అదే అనుకున్నా

గిల్‌పై మాజీ బ్యాటింగ్ కోచ్ కీలక వ్యాఖ్యలు





కొలంబో: శ్రీలంక పర్యటనలో భారత టీ20 జట్టుకు శుభ్మన్ గిల్ను వైస్ కెప్టెన్గా నియమించిన విషయం తెలిసిందే. తాజాగా గిల్పై మాజీ బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్ ప్రశంసలు కురిపించాడు. జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. గిల్ ఏదో ఒక రోజు మూడు ఫార్మాట్లలో కెప్టెన్ అవుతాడని జోస్యం చెప్పాడు. నెట్స్లో అతన్ని మొదటి సారి చూసినప్పుడు అందరిలానే అనుకున్నా. చాలా మంది అతనిలో ఉన్న స్పెషల్ టాలెంట్ గురించి చెప్పారు. తొలిసారి అతను ఆడేటప్పుడు అతని ప్రతిభను చూశా. అప్పుడు ఈ కుర్రాడు చాలా టాలెంటెండ్ అనిపించింది. అతనికి అతని ఆట గురించి తెలుసు. వేర్వేరు సందర్భాల్లో ఎలా బ్యాటింగ్ చేయాలో తెలుసు. సవాళ్లకు అతను దూరంగా ఉండడు. అని తెలిపాడు. కోహ్లి, రోహిత్ మాదిరిగానే కెప్టెన్సీ గిల్ ప్రదర్శనను మెరుగుపరుస్తుందని చెప్పాడు. ఇంకా అతను కెప్టెన్ కాలేదు. లీడర్షిప్ గ్రూపులో ఉంటే అతని నుంచి ఉత్తమమైనవి పొందవచ్చని నేను కచ్చితంగా చెప్పగలను. గిల్ ఏదో ఒక రోజు మూడు ఫార్మాట్లలో భారత జట్టును నడిపిస్తాడు. అని చెప్పుకొచ్చాడు.



# లారా పుస్తకంలో కామెంట్లు

## క్రికెట్ దిగ్గజాల అసహనం

ఢిల్లీ: వెస్టిండీస్ మాజీ క్రికెటర్ బ్రియాన్ లారా పుసక్తంపై ఆ దేశ క్రికెట్ దిగ్గజాలు సర్ వివ్ రిచర్డ్స్, కార్ల్ హూపర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇటీవల విడుదలైన లారా.. ది ఇంగ్లాండ్ క్రోనికల్స్ పుస్తకంలో తమపై చేసిన కామెంట్లను వారిద్దరూ తప్పుబట్టారు. డ్రెస్సింగ్ రూమ్లో మాట్లాడుకొనే మాటలను బయటకు వెల్లడించడం సరైంది కాదని.. ఇలాంటి తీరు అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఈ మేరకు సంయుక్తంగా ఓ ప్రకటనను విడుదల చేశారు.

లారా పుస్తకంలో తమపై చేసిన వ్యాఖ్యలపై సర్ వివియన్ రిచర్డ్స్ కార్ల్ హూపర్ చాలా బాధపడుతున్నారు. ఈ ఆరోపణలు కేవలం తమ మధ్య ఉన్న సంబంధాలపై ప్రభావం చూపించడమే కాకుండా.. క్యారెక్టర్లను తక్కువ చేయడమే అవుతుంది. డ్రెస్సింగ్రూమ్లో రిచర్డ్స్ దూకుడుగా ప్రవర్తించడం, వారానికి ఒకసారి హూపర్ను ఏడిపించినట్లు అందులో పేర్కొనడమంతా తప్పు. ఇలా రాయడం వల్ల రిచర్డ్సును విభిన్నమైన వ్యక్తిగా అభిమానులు అనుకొనే ప్రమాదం లేకపోలేదు. ఇవన్నీ ఆధారరహిత ఆరోపణలు. ఇరుపక్షాలను తీవ్రంగా బాధకు గురిచేసేవే. తొలిసారి రిచర్డ్స్ కెప్టెన్సీలో ఆడిన హూపర్ను ఎప్పుడూ మానసికంగా క్షోభకు గురి చేయలేదు. ఎల్లవేళలా ప్రోత్సహించేలా మెంటార్గా వ్యవహరించాడు. అతడికి ఎప్పుడూ మద్దతుగా నిలిచాడు. వారిద్దరి మధ్య 40 ఏళ్లపాటు అనుబంధం కొనసాగుతోంది. వారి మధ్య సంభాషణను తప్పుగా లారా పుస్తకంలో ప్రచురించడం ఆమోదయోగ్యం కాదు అని సదరు ప్రకటన పేర్కొంది.

ఇంతకీ లారా పుస్తకంలో ఏముందంటే?

వివ్ రిచర్డ్స్ ప్రతి మూడు వారాలకోసారి నన్ను ఏడిపించేవాడు. మరో క్రికెటర్ కార్ల్ హూపర్ను వారానికే ఇబ్బంది పెట్టేవాడు. రిచర్డ్స్ స్వరం భయపెట్టేలా ఉంటుంది. మానసికంగా బలంగా లేకపోతే మాత్రం చాలా బాధకు గురికావాల్సి ఉంటుంది. వ్యక్తిగతంగానూ ప్రభావం చూపేది. కానీ, నేనెప్పుడూ అలాంటి పరిస్థితికి గురికాలేదు. ఆ మాటలను నేను స్వాగతించేవాడిని. అతడి నాయకత్వంలో చాలా విషయాలను నేర్చుకొన్నా అని లారా అందులో పేర్కొన్నట్లు కథనాలు వచ్చాయి.

# మహిళల హాకీ జట్టుకు తొలిసారిగా ఇండియన్ నేవల్ అకాడమీలో శిక్షణ



ఢిల్లీ: ఇటీవల పారిస్ ఒలింపిక్సు అర్హత సాధించడంలో విఫలమైన జాతీయ మహిళల హాకీ టీమ్ ప్రస్తుతం పునర్నిర్మాణ దశలో ఉంది. ఇందులోభాగంగా జట్టు తొలిసారిగా ఇండియన్ నేవల్ అకాడమీ()లో ట్రైనింగ్ పొందింది. జట్టును మానసికంగా దృఢంగా మార్చి.. మరింత క్రమశిక్షణ తీసుకురావడమే లక్ష్యంగా ఈ క్యాంప్ నిర్వహించారు. కేరళలోని కన్నూరులో ఈ ప్రత్యేకమైన క్యాంప్ ఈనెల 15 నుంచి 21 వరకు జరిగింది. ఇలా ఇండియన్ నేవీలో శిక్షణ పొందడం హాకీ చరిత్రలో ఇదే తొలిసారి. ఇండియన్ నేవల్ అకాడమీలో క్రమశిక్షణ వాతావరణంలో ఈ పరివర్తన శిక్షణ శిబిరం నిర్వహించారు. జట్టులో ఐక్యత, నైపుణ్యాలు పెంపొందించుకోవడమే లక్ష్యంగా ఇది జరిగింది అని హాకీ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. జట్టు నిర్మాణం, మానసిక బలం, నాయకత్వ లక్షణాలు, ఆత్మరక్షణ, సర్వైవల్ టెక్నిక్సును పెంపొందించుకోవడం కోసం దీనిని రూపొందించినట్లు చీఫ్ కోచ్ హరేంద్ర సింగ్ వెల్లడించారు. నేవీ అధికారుల ఆధ్వర్యంలో మా ఆటగాళ్లు కఠినమైన శిక్షణ పొందారు. అది వారికి హాకీలోనే కాకుండా.. వ్యక్తిగత జీవితంలోనూ ప్రయోజనం చేకూర్చుతుంది అని ఆయన వెల్లడించారు.

ఈ శిక్షణలో భాగంగా హాకీ టీమ్కు, భారత టీమ్కు మధ్య స్నేహపూర్వక మ్యాచ్ నిర్వహించారు. శక్తి సామర్థ్యాలు పరీక్షించే వివిధ పోరాట కసరత్తుల్లో అథ్లెట్లు పాల్గొన్నారని.. వారి అంకితభావం స్ఫూర్తిదాయకంగా ఉందని ఐఎన్ఏ డిప్యూటీ కమాండెంట్ అడ్మిరల్ ప్రకాశ్ గోపాలన్ తెలిపారు.

# సియోన్ రివర్‌పై ఒలింపిక్స్ వేడుకలు ప్రారంభం



పారిస్: ఒలింపిక్స్ 2024 ప్రారంభ వేడుకలను నిర్వాహకులు విభిన్నంగా ప్లాన్ చేసినట్లు ఉంది. ఓపెనింగ్ పరేడ్ను అథ్లెటిక్స్ స్టేడియాల్లో కాకుండా.. పారిస్లోని సియోన్ రివర్పై నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. దీనికి సంబంధించిన వీడియోను నిర్వాహకులు షేర్ చేశారు. తొలిసారి స్టేడియం ఆవల ఓపెనింగ్ (జులై 26న) కార్యక్రమాలు జరగనుండటం గమనార్హం. జులై 27న ఒలింపిక్స్ ప్రారంభమవుతాయి. అంతకుముందే 25న కొన్ని గేమ్సు నిర్వహిస్తారు.

ఈఫిల్ టవర్ వైపుగా..దాదాపు 6వేలకుపైగా అథ్లెట్లు రివర్ సియోన్పై ఉండే ఆస్టరిలిట్జ్ బ్రిడ్జ్ నుంచి ఈఫిల్ టవర్ వైపుగా బార్జెస్, బోట్లపై దూసుకుపోతారు. దాదాపు 5 లక్షలకుపైగా ప్రజలు ప్రత్యక్షంగా సంబరాలు చూసేలా ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే టికెట్లు కూడా సేల్ చేసినట్లు సమాచారం. ఒక్కో టికెట్ ధర 2,700 యూరోలు (రూ.2.50 లక్షలు). స్టేడియంలో నిర్వహించడంతో పోలిస్తే సియోన్ మీద వేడుకల నిర్వహణ అత్యంత కష్టం. అయితే, ఇది మరింత ఉత్సాహం ఇస్తుంది అని చీఫ్ ఆర్గనైజర్ టోనీ వెల్లడించారు. దీనిపై పూర్తిస్థాయిలో రిహార్సల్ చేయలేదు. దాదాపు 3 వేల మంది డ్యాన్సర్లు, సింగర్లు 12 విభాగాలుగా విడిపోయి ఎంటర్టైన్ చేయనున్నారు. సాయంత్రం 7 గంటల నుంచి ఈ వేడుకలు ప్రారంభం కానున్నాయి.

# పారిస్ ఒలింపిక్స్‌తో అంతర్జాతీయ కెరీర్‌కు గుడ్ బై

పారిస్ ఒలింపిక్స్ తర్వాత అంతర్జాతీయ కెరీర్కు వీడ్కోలు పలకనున్నట్లు భారత పురుషుల హాకీ జట్టు గోల్కీపర్, మాజీ కెప్టెన్ పీఆర్ శ్రీజేశ్ ప్రకటించాడు. భారత పురుషుల హాకీ జట్టు గోల్కీపర్, మాజీ కెప్టెన్ పీఆర్ శ్రీజేశ్ కీలక ప్రకటన చేశాడు. పారిస్ ఒలింపిక్స్ తర్వాత అంతర్జాతీయ కెరీర్కు వీడ్కోలు పలకనున్నట్లు పేర్కొన్నాడు. ఇప్పటికే మూడుసార్లు ఒలింపిక్స్లో పాల్గొన్న శ్రీజేశ్.. పారిస్ ఒలింపిక్స్లో సత్తాచాటేందుకు సిద్ధమయ్యాడు. పారిస్ ఒలింపిక్స్లో నా కెరీర్కు ముగింపు పలికేందుకు సన్నద్ధమయ్యా. విశ్వక్రీడల్లో మ్యాచ్ల కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. ఈ ప్రయాణంలో నాకు మద్దతుగా నిలిచిన నా కుటుంబ సభ్యులు, సహచరులు, కోచ్లు, భారత హాకీ జట్టు అభిమానులకు ఎప్పటికీ కృతజ్ఞుడిని. నాపై విశ్వాసం ఉంచిన మీ అందరికీ ధన్యవాదాలు. నా సహచరులు బాధ, సంతోష సమయాల్లో పక్కనే ఉన్నారు. మేమందరం పారిస్ ఒలింపిక్స్లో మా అత్యుత్తమ ప్రదర్శనను అందించాలనుకుంటున్నాం. కచ్చితంగా మా పతకం రంగును మార్చాలనే కోరికతో ఉన్నాం అని పీఆర్ శ్రీజేశ్ వివరించాడు. 36 ఏళ్ల శ్రీజేశ్ 2010 ప్రపంచ కప్లో అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకు 328 అంతర్జాతీయ మ్యాచ్లు ఆడి భారత్ సాధించిన ఎన్నో చిరస్మరణీయ విజయాల్లో భాగమయ్యాడు. టోక్యో ఒలింపిక్స్లో భారత పురుషుల జట్టు కాంస్యం సాధించిన సంగతి తెలిసిందే. ఈ విజయంలో శ్రీజేశ్ కీలక పాత్ర పోషించాడు. గోల్ పోస్టుకు హీరోలా అడ్డు నిలిచి ఔరా అనిపించుకున్నాడు. జులై 26 నుంచి ప్రారంభం కానున్న పారిస్ ఒలింపిక్స్లో భారత్ మొదటి మ్యాచ్లో న్యూజిలాండ్ (జులై 27న)తో తలపడనుంది. అనంతరం అర్జెంటీనా (జులై 29), ఐర్లాండ్ (జులై 30), బెల్జియం (ఆగస్టు 1), ఆస్ట్రేలియా (ఆగస్టు 2) ఢీకొట్టనుంది.





# విక్రమార్క గ్రాండ్ రిలీజ్

బ్లాక్‌బస్టర్ 'మగధీర'తో సహా పలు దక్షిణ భారత చిత్రాలలో విభిన్న పాత్రలు, ఆకర్షణీయమైన నటనతో దేవ్ కథానాయకుడిగా దేవ్ గిల్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న చిత్రం 'అహో! విక్రమార్క'. పేట త్రికోటి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను ఆగస్ట్ 30న భారీ ఎత్తున తెలుగు, తమిళ, హిందీ, కన్నడ భాషల్లో విడుదల చేస్తున్నారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన ఇస్తూ మేకర్స్ పోస్టర్‌ను విడుదల చేశారు. రిలీజ్ డేట్ పోస్టర్‌ను గమనిస్తే హీరో పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తోన్న దేవ్ విలన్‌కు గట్టి పంచ్ ఇస్తున్నారు. ఈ సందర్భంగా... హీరో దేవ్ మాట్లాడుతూ "'అహో! విక్రమార్క'తో, పోలీసుల ధైర్యం, అంకిత భావాన్ని గొప్పగా చూపించబోతున్నాం. సినిమా చాలా బాగా వచ్చింది. ఆగస్ట్ 30 పాన్ ఇండియా లెవల్లో భారీ లెవల్లో విడుదల చేస్తున్నాం. ఇప్పటి వరకు నాలోని నటుడిని ఓ కోణంలో చూసిన ప్రేక్షకులు మరో కోణాన్ని వెండి తెరపై చూస్తారు" పేర్కొన్నారు. దర్శకుడు పేట త్రికోటి మాట్లాడుతూ "అహో! విక్రమార్క' సినిమా పోలీసుల పవర్‌ను తెలియజేసేది. సినిమాను అనుకున్న ప్లానింగ్ ప్రకారం రూపొందించాం. ఫస్ట్ లుక్, టీజర్‌లకు చాలా మంచి స్పందన వచ్చింది. దేవ్ ను సరికొత్తగా చూస్తారు. ఆగస్ట్ 30న ఈ చిత్రం పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది" అన్నారు.

# 'డార్లింగ్'లో తన నటనతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటున్న నభా

హీరోయిన్ నభా నటేష్ మంచి పర్ ఫార్మర్ అనే పేరు అటు ప్రేక్షకుల్లో ఇటు చిత్ర పరిశ్రమలో ఉంది. తన రీసెంట్ మూవీ "డార్లింగ్"తో ఈ గుర్తింపును మరింతగా పెంచుకుంది నభా నటేష్. ఈ సినిమాలో స్ప్లిట్ పర్సనాలటీ క్యారెక్టర్‌లో నభా నటేష్ నటన అందరినీ ఆకట్టుకుంటోంది. ఐదారు వేరియేషన్స్ లో నటించి ప్రేక్షకుల్ని ఇంప్రెస్ చేస్తోంది నభా. ఆమె పాత్రకు ప్రేక్షకులు థియేటర్స్ లో బాగా కనెక్ట్ అవుతున్నారు. కెరీర్ స్టార్టింగ్ లోనే నభాకు ఇలాంటి మంచి క్యారెక్టర్ దొరకడం ఆ క్యారెక్టర్ లో ఆమె మెప్పించేలా పర్ ఫార్మ్ చేయడం విశేషమనే చెప్పుకోవాలి. "డార్లింగ్" సినిమా ట్రైలర్ రిలీజ్ నుంచే నభా నటేష్ యాక్టింగ్ కు అప్రిషియేషన్స్ వచ్చాయి. ఇలాంటి పాత్రలో నటించాలనేది తన డ్రీమ్‌గా చెప్పుకుంది హీరోయిన్. "డార్లింగ్" సినిమాలో ప్రియదర్శితో కలిసి నభా నటేష్ నటించింది. ఈ చిత్రానికి అశ్విన్ రామ్ దర్శకత్వం వహించారు. రొమాంటిక్ కామెడీగా ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించారు. గతవారం "డార్లింగ్" సినిమా థియేటర్స్ లోకి వచ్చింది.



# "ఆపరేషన్ రావణ్" ఆకట్టుకుంటుంది

రక్షిత్ అట్లూరి హీరోగా రాధికా శరత్ కుమార్ ముఖ్య పాత్రలో నటిస్తున్న కొత్త సినిమా "ఆపరేషన్ రావణ్". ఈ చిత్రాన్ని ధ్యాన్ అట్లూరి నిర్మాణంలో న్యూ ఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్ గా దర్శకుడు వెంకట సత్య తెలుగు మరియు తమిళ బాషల్లో



రూపొందిస్తున్నారు. సంగీర్తన విపిన్ హీరోయిన్‌గా నటిస్తోంది. "ఆపరేషన్ రావణ్" సినిమా ఈ నెల 26వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ నేపథ్యంలో చిత్ర విశేషాలను తన లేటెస్ట్ ఇంటర్వ్యూలో తెలిపారు దర్శకుడు వెంకట సత్య మన ఆలోచనలే మన శత్రువులు అనేది పురాణాల్లోనే ఉంది. మన ఆలోచన మనం తెలుసుకోవడమే మోక్షమని చెబుతుంటారు. యోగా, ధ్యానం చేసేది మన ఆలోచనలని నియంత్రించుకోవడానికే. మనం సాధారణంగా సినిమాల్లో మన విలన్స్ భూ ఆక్రమణలు, డ్రగ్స్ అమ్మకం వంటి తప్పుడు పనులు, దౌర్జన్యం చేస్తుంటారు. ఇవన్నీ ఆ విలన్స్ యొక్క యాక్టివిటీస్. కానీ మేము ఆ పనులకు కారణమైన ఆలోచనలను విజువల్‌గా చూపిస్తున్నాం. ఒక మనిషి తప్పు చేసినా ఒప్పు చేసినా దానికి ఆ ఆలోచనే కారణం.

# ఘనంగా స్కూల్ లైఫ్ ప్రారంభోత్సవం



పులివెందుల మహేష్ హీరో మరియు దర్శకుడుగా సావిత్రి కృష్ణ హీరోయిన్‌గా నైనీషా క్రియేషన్స్ మరియు క్రౌడ్ ఫండింగ్ సంయుక్తంగా నైనీషా, రాహుల్ త్రిశూల్ నిర్మాతలుగా నిర్మిస్తున్న సినిమా స్కూల్ లైఫ్. క్రౌడ్ ఫండింగ్ ద్వారా పులివెందుల మహేష్ ఎంతో కష్టపడి తానే హీరో మరియు దర్శకుడుగా చేస్తున్న సినిమా. నేడు ఈ సినిమాకి సంబంధించిన పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హీరో కిరణ్ అబ్బవరం గారు మరియు దర్శకుడు వి సముద్రగారు విచ్చేసి టీంని సపోర్ట్ చేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా హీరో, దర్శకుడు పులివెందుల మహేష్ మాట్లాడుతూ : ఈరోజు కృష్ణానగర్ నుంచి వచ్చి నేను ఈ స్థాయిలో ఉన్నాను అంటే కారణం మీడియా మరియు ప్రేక్షకులు. ఈ సినిమా నా ఒక్కడిదే కాదు. సినిమా మీద ఉన్న ఇష్టంతో సినిమా కథ నచ్చి క్రౌడ్ ఫండింగ్ ద్వారా వచ్చిన ప్రజల డబ్బుతో అలాగే నా ఇల్లు అమ్మి ఈ సినిమా తీస్తున్నాను. ప్రేక్షకులు సినిమాలో కంటెంట్ ఉంటే కచ్చితంగా సక్సెస్ చేస్తారు అని నమ్ముతాను. సినిమా ద్వారా చాలా మందికి ఎంప్లాయిమెంట్ కూడా దొరుకుతుంది. అంతేకాకుండా వచ్చిన బడ్జెట్ సరిపోనప్పుడు కథ నచ్చి నన్ను నమ్మి సపోర్ట్ చేసి ఇన్వెస్ట్ చేసి రామానాయుడు స్టూడియోలో మూవీ ఓపెనింగ్ ప్రెస్ మీట్ పెట్టే స్థాయికి తీసుకువచ్చిన నిర్మాత రాహుల్ త్రిశూల్ గారికి కృతజ్ఞతలు.

# డబుల్ ఇస్మార్ట్ రైట్స్ నిరంజన్ రెడ్డి , చైతన్య రెడ్డి సొంతం

ఉస్తాద్ రామ్ పోతినేనిన్, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాధ్ డెడ్లీ కాంబినేషన్‌లో మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'డబుల్ ఇస్మార్ట్' చుట్టూ బజ్ చాలా స్ట్రాంగ్ గా వుంది. పోస్టర్‌లు, టీజర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇది మ్యాసీవ్ బ్లాక్‌బస్టర్ ఇస్మార్ట్ శంకర్‌కి సీక్వెల్, ప్రోమోలు ప్రామిస్ చేసినట్లు ఈ మూవీలో మాస్, యాక్షన్, డ్రామా, ఎంటర్‌టైన్మెంట్ డబుల్ డోస్ ఉంటుంది. డబుల్ ఇస్మార్ట్ ఆగష్టు 15న థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ మూవీ స్వాతంత్ర్య దినోత్సవం, రక్షా బంధన్ హాలీడేస్ తో 5 రోజుల వీకెండ్ అడ్వాంటేజ్ వుంటుంది. మేకర్స్ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌తో కొలాబరేట్ అయ్యారు. డబుల్ ఇస్మార్ట్ తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ ఐదు భాషలు వరల్డ్ వైడ్ థియేట్రికల్ రైట్స్ ని ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ నిరంజన్‌రెడ్డి, చైతన్యరెడ్డి సొంతం చేసుకు న్నారు. పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ హను-మాన్‌ని అందించిన డిస్ట్రిబ్యూషన్ హౌస్ చాలా గ్రాండ్‌గా ఐదు భాషల్లో డబుల్ ఇస్మార్ట్ ని విడుదల చేయడానికి ప్లాన్ చేస్తోంది.



# 'రాయన్' తెలుగు ఆడియన్స్ అందరికీ నచ్చుతుంది

నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్ స్టార్ ధనుష్ యాక్టర్ గా తన 50 మైల్ స్టోన్ మూవీ 'రాయన్'కి దర్శకత్వం వహిస్తున్నారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో సందీప్ కిషన్, కాళిదాస్ జయరామ్ ఇతర లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. జూలై 26న రాయన్ ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్‌ఎల్‌పి తెలుగు వెర్షన్‌ను గ్రాండ్ గా విడుదల చేయనుంది. ఈ నేపధ్యంలో మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని, స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు పాల్గొన్న ఈ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో హీరో ధనుష్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఐ యామ్ వెరీ లక్కీ. నా కెరీర్‌లో చాలా మంచి ఫిలిం మేకర్స్ తో కలసి పని చేసే అవకాశం దొరికింది. సెల్వ రాఘవన్, సుబ్రహ్మణ్యం శివ, భూపతి పాండియన్, వెట్రిమారన్.. ఇలా నాతో సినిమాలు చేసిన దర్శకులందరికీ ధన్యవాదాలు. వాళ్ళందరి దగ్గర నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. నా కెరీర్‌లో నేను నా తప్పుల నుంచే ఎక్కువ నేర్చుకున్నా. అందుకే మనం చేసే మిస్టేక్స్ కి థాంక్ ఫుల్ గా వుండాలి. డైరెక్షన్ చాలా భాద్యతతో కూడుకున్నది. నాకు నటనపైన ఎంత ఇష్టం ఉందో దర్శకత్వంపైనా అంతే ఇష్టముంది. నేను డైరెక్టర్ చేసిన రాయన్ 26న వస్తోంది. ఇదొక బ్లెసింగ్ గా భావిస్తున్నాను. నిర్మాత కళానిధి మారన్ గారికి, ఎఆర్ రెహ్మాన్ గారికి, ప్రకాష్ రాజ్ గారికి, ఎస్జే సూర్య, సందీప్, అపర్ణ, నా టెక్నికల్ టీం అందరికీ పేరుపేరునా థాంక్ యూ. నన్ను ఎంతగానో అభిమానించే తెలుగు ఆడియన్స్ కి ధన్యవాదాలు. నా నుంచి కోరుకునే మంచి డైలాగ్స్, యాక్షన్, సాంగ్స్ అన్నీ రాయన్‌లో ఉన్నాయి. ఈ సినిమా తెలుగు ఆడియన్స్ ఖచ్చితంగా నచ్చుతుందని నమ్ముతున్నాను. రాయన్ నా యాభైవ సినిమా. చాలా మంచి సినిమా. జూలై 26న రిలీజ్ అవుతుంది. థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేయండి' అన్నారు.

# 'రామ్ ఎన్ఆర్ఐ' ప్రీ రిలీజ్

బిగ్‌బాస్ ఫేమ్ అలీ రజా కథానాయకుడిగా, సీతా నారాయణన్ కథానాయికగా నటించిన చిత్రం 'రామ్ ఎన్ఆర్ఐ'. 'పవర్ ఆఫ్ రిలేషన్ షిప్' అనేది ఈ చిత్రం ఉపశీర్షిక. ఈ చిత్రానికి ఎస్.లక్ష్మీ నందా దర్శకుడు. మువ్వా క్రియేషన్స్ పతాకంపై ఎస్ఎంకే ఫిల్మ్స్ సింగులూరి మోహన్‌కృష్ణ సమర్పణలో ముప్వా సత్యనారాయణ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీని జూలై 26న విడుదల చేయబోతున్నారు. ఈ క్రమంలో మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రైలర్‌ను కూడా రిలీజ్ చేశారు. ఈ



ఈవెంట్‌కు ప్రసన్న కుమార్, లయన్ సాయి వెంకట్, రామకృష్ణ గౌడ్, రామసత్య నారాయణ వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం.. నటుడు రవి వర్మ మాట్లాడుతూ..లి 'డైరెక్టర్ ఈ కథ చెప్పినప్పుడు ఎంతో రిలేట్ అయ్యాను. పుట్టిన ఊరుకి ఏం చేశామని ఎంతో మంది అనుకుంటారు. అలాంటి పాయింట్‌ను తీసుకుని కథ చేయడం గొప్ప విషయం. ఈ కథ ఏ ఒక్కరికీ నచ్చినా ఎంతో కొంత మార్పు వస్తుంది కదా అని అనిపించింది. ఇలాంటి మంచి చిత్రంలో కచ్చితంగా నటించాలని కోరుకున్నాను. నిర్మాత మొవ్వా సత్యనారాయణ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. ఇలాంటి చిత్రాలు అరుదుగా వస్తుంటాయి. అందరూ చూసి మా సినిమాను ఆధరించండి' అని అన్నారు. సినిమా ట్రైలర్ బాగుందని, కొత్త టీం కలిసి చేసిన ప్రయత్నం పెద్ద సక్సెస్ కావాలని, ఇలాంటి కొత్త వాళ్లు ఇండస్ట్రీలోకి ఇంకా రావాలని ఈవెంట్‌కు వచ్చిన ఇతర ముఖ్య అతిథులు, తదితరులు మాట్లాడుతూ సినిమా టీంకు విషెస్ తెలిపారు.

# తెలుగు డైలాగ్స్‌తో డెడ్ పుల్ అండ్ వాల్వరిన్ ట్రైలర్

మార్వెల్ మూవీ యూనీవర్స్‌లో మరో కొత్త సినిమా ఫ్యాన్స్‌ను ఉర్రూతలు గించేందుకు రెడీ అయింది. డెడ్ పుల్ మూవీ ఫ్రాంఛైజ్ నుంచి మూడో సినిమాగా డెడ్ పుల్ అండ్ వాల్వరిన్ సినిమా ఈ జూలై 26న విడుదలవ్వనుంది. ఈ సినిమాలో సూపర్ హీరో డెడ్ పుల్ తో పాటు మిలీనియమ్ సూపర్ హీరో ఎక్స్ మెన్



లో మోస్ట్ ఫేవరేట్ వాల్వరిన్ కూడా సిల్వర్ స్క్రీన్ పై ఫైట్లు చేయబోతున్నాడు. దీంతో ఒకేసారి ఇద్దరు హీరోలు చేయబోయే అద్భుతమైన విన్యాసాలను మూవీ లవర్స్ డెడ్ పుల్ అండ్ వాల్వరిన్ ద్వారా వీక్షించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ అండ్ ట్రైలర్స్ కు వరల్డ్ వైడ్ విపరీతంగా క్రేజ్ ఏర్పడింది, ఈ నేపథ్యంలో మార్వెల్ టీమ్ ఈ సినిమాను అన్ని భాషల్లో ఉన్న సినీ అభిమానులను మరింత అలరించే విధంగా తీర్చిదిద్దేందుకు డబ్బింగ్ వెర్షన్స్ ను సిద్ధం చేస్తున్నారు. తెలుగులో ఈ సినిమా డబ్బింగ్ ఫ్యాన్స్ ను అత్యంత ఆకట్టుకుందనే విషయం తెలుగు ట్రైలర్ చూస్తే అర్థం అవుతుంది. తెలుగులో ఉన్న ట్రెండింగ్ పదాలను, యూత్ మధ్య విపరీతంగా వినిపించే పదాలతో ఉన్న డైలాగ్స్ ఈ సినిమాకు హైలెట్ అవ్వనున్నాను. తెలుగు సినీ అభిమానులు ఇటీవల ఇష్టపడిన కుర్చీమడతపెట్టి, కెవ్వుకేక, రింగ రింగ ఇలా అనేక అన్ లైన్ ట్రెండింగ్ కీ వర్డ్స్ తో డెడ్ పుల్ అండ్ వాల్వరిన్ తెలుగు వెర్షన్ సిద్ధం అయింది.



# 'బృంద' ట్రైలర్ విడుదల

అమ్మాయిలు పురుషాధిక్య ప్రపంచంలో రాణించటం కష్టం. అయితే కొందరు మాత్రం అలాంటి కష్ట నష్టాలకోర్చి తమదైన ముద్రను వేస్తుంటారు. అలాంటి అరుదైన అమ్మాయే బృంద. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఎస్సైగా చేరిన బృంద సమస్యలను చేదించటానికి ప్రయత్నిస్తుంది. అయితే అవి గిట్టని పైఅధికారులు ఆమెను సూటి పోటీ మాటలతో బాధ పెడుతుంటారు. అనుకోకుండా ఓ కేసు విషయంలో ఆమెను సస్పెండ్ కూడా చేస్తారు. అసలు బృందను డ్యూటీ నుంచి ఎందుకు సస్పెండ్ చేశారు.. ఆమెకు



ఎదరైన సవాలేంటి? అనే విషయం తెలియాలంటే 'బృంద' అనే తెలుగు వెబ్ సిరీస్ చూడాల్సిందే. సౌత్ క్వీన్‌గా అందరూ అభిమానంతో పిలుచుకునే స్టార్ హీరోయిన్ త్రిష మొట్ట మొదటిసారి ఓటీటీ రంగంలోకి అడుగు పెట్టారు. అది కూడా తెలుగు వెబ్ సిరీస్ కావటం విశేషం. సోనీ లివ్‌లో ఆగస్టు 2న బృంద వెబ్‌సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. తెలుగులో రూపొందిన ఈ సిరీస్ తమిళ్, కన్నడ, మలయాళం, మరాఠీ, బెంగాలీ, హిందీ భాషల్లోనూ ఆకట్టుకోనుంది. ఈ సందర్భంగా ఆదివారం 'బృంద' సిరీస్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు.

# 'విడాముయర్చి' షూటింగ్ పూర్తి

అగ్ర కథానాయకుడు అజిత్‌కుమార్, లైకా ప్రొడక్షన్స్ కలయికలో మగిళ్ తిరుమేని దర్శకత్వంలో రూపొందుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'విడాముయర్చి'. ఈ క్రేజీ కాంబోలో సినిమా అనగానే అభిమానులు సహా అందరిలోనూ భారీ అంచ



నాలు ఏర్పడ్డాయి. ఈ మూవీలోని అజిత్ లుక్ బయటకు రావడంతో ఒక్కసారిగా అంచనాలన్నీ రెట్టింపు అయ్యాయి. విడాముయర్చి' ప్రారంభం నుంచీ కోలీవుడ్, టాలీవుడ్‌లో ఈ మూవీపై అందరి దృష్టి పడింది. టాప్ స్టార్స్, టెక్నీషియన్స్ అందరూ ఈ చిత్రంలో భాగమయ్యారు. ఇండియన్ సినీ ఇండస్ట్రీలో స్టార్స్‌తో భారీ బడ్జెట్ చిత్రాలు, డిఫరెంట్ కంటెంట్ బేస్డ్ సినిమాలను నిర్మిస్తోన్న టాప్ ప్రొడక్షన్ హౌస్ లైకా ప్రొడక్షన్స్. ఈ సంస్థ అధినేత సుభాస్కరన్..'విడాముయర్చి' సినిమాను నిర్మిస్తున్నారు. ఆద్యంతం ఆకట్టుకునే ఎంటర్‌టైన్మెంట్ చిత్రాలతో పాటు విలక్షణమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడిగా పేరున్న మగిళ్ తిరుమేని అజిత్‌తో భారీ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.



ఎల్లి అవిరామ్స్

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.